RNI : APTEL 2013/54721

https://prajapratibha.com

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి: 13 | సంచిక: 283 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 24

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | ఆదివారం, జూన్ 21, 2026



## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

- ఉరుములు, పిడుగులతో ముంచెత్తనున్న వానలు..
- తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి చల్లబడనున్న వాతావరణం
- రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

02 లో..



## బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

- శ్రీరాముడి చిత్రంపై చెప్పులు
- నిరసనగా ఢాకాలో హిందువుల భారీ ర్యాలీ

**ఢాకా,జూన్20(ప్రజా ప్రతిభ):** బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల

మిగతా 2లో..



## మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

- 22,23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సీఎం
- వెంటనే కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం
- కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సీఎం రేవంత్

**హైదరాబాద్,జూన్20(ప్రజా ప్రతిభ):** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం

మిగతా 2లో..



## రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం..

### మాపై దుష్ప్రచారం ఆపండి: హైడ్రా కమిషనర్ రంగనాథ్

- హైడ్రాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ రంగనాథ్ ఆగ్రహం
- హైడ్రాను బద్నాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- సిటీలో ఇప్పటి వరకు 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని వెల్లడి
- తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్న రంగనాథ్
- హైడ్రా ఎప్పుడూ మౌనంగా ఉండదని స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 20 (ప్రజా ప్రతిభ):** హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'హైడ్రా'పై గత కొన్ని రోజులుగా వ్యతిరేక ప్రచారం జరుగుతోందంటూ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థను బద్నాం చేయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు హైదరాబాద్‌లో

మిగతా 2లో..



## పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

- 27 లక్షల మంది విద్యార్థులకు విజయ పాలు
- పాడి రైతులకు బకాయిల్లేని చెల్లింపులు
- లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ
- డిప్యూటీ సీం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్20(ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశుసంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు.

మిగతా 2లో..

### పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

- ఆరోగ్యమే అభివృద్ధికి అసలైన సూచిక
- పేదలకు అండగా నిలవడమే నిజమైన వైద్యం
- వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి
- వ్యాధి చికిత్స కంటే నివారణే మిన్న
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూన్20(ప్రజా ప్రతిభ):** ప్రజల ఆరోగ్యమే అత్యున్నతమైన అభివృద్ధికి అసలైన నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా హెల్త్ సమిట్‌లో ఆయన ముఖ్య

మిగతా 2లో..

### కోటిన్నర నగదు స్వాధీనం

## నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

- రెండున్నర కిలోల బంగారు ఆభరణాలు

**హైదరాబాద్,జూన్20(ప్రజా ప్రతిభ):** ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి లాకర్లలో భారీగా నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దాదాపు కోటిన్నర నగదుతో పాటు,



రెండున్నర కిలోల బంగారు అభరణాలను లాకర్లలో అధికారులు గుర్తించారు.

నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు నిరాకరించడంతో న్యాయ స్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు.

మిగతా 2లో..

## ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన



**భువనేశ్వర్,జూన్20(ప్రజా ప్రతిభ):** ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ

మిగతా 2లో..

## కొత్త ఓటరు నమోదుపై అబద్ధాలు నమ్మకండి

### తెలంగాణ 'సర్' ప్రక్రియపై ఎస్ఈవో సుదర్శన్‌రెడ్డి



- కొత్త ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం లేదంటూ తప్పుడు ప్రచారం
- బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రతి ఇంటికి వస్తారన్న ఎస్ఈవో సుదర్శన్ రెడ్డి
- కొత్త ఓటర్లు వారి వివరాలను నమోదు చేసుకోవచ్చని క్లారిటీ

**హైదరాబాద్, జూన్ 20 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ ఓటర్లకు, యువతకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక అధికారిక అప్‌డేట్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం

మిగతా 2లో..

- పోక్సో కేసులో నెల రోజులుగా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్
- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన మల్కాజ్‌గిరి కోర్టు
- రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన భగీరథ్ వ్యవహారం



## పోక్సో కేసు.. బండి సంజయ్ కొడుకు భగీరథ్‌కు బెయిల్

2 లో..

## యోగాకు మతం అంటగట్టడం మూర్ఖత్వం

- ప్రపంచానికి భారత్ అందించిన అమూల్య కానుక యోగా : వెంకయ్య నాయుడు
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, జూన్ 20 (ప్రజా ప్రతిభ):** యోగాను మతం కోణంలో చూడటం సరైంది కాదని,దానికి మతాన్ని ఆపాదించడం మూర్ఖత్వమేనని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ యోగా ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన యోగా విశిష్టతను వివరించారు.

ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత విలువైన కానుక యోగా అని పేర్కొన్న వెంకయ్య నాయుడు, ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనిషిని సంపూర్ణ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దే జీవన విధానమని అన్నారు. మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆధ్యాత్మిక స్థైర్యం కలిగించే అద్భుత సాధనం యోగా అని కొనియాడారు. మానవ చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సర్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే యోగా నేటి కాలంలో మరింత అవసరమైందన్నారు.

ప్రకృతికి దగ్గరగా జీవిస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని, 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా ద్వారా ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను అధిగమించవచ్చని, యువత యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని

మిగతా 2లో..



## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

- రూ.2,000 చొప్పున 18,880 కోట్లు జమ
- హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**కోల్‌కతా,జూన్20(ప్రజా ప్రతిభ):** పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి.

మిగతా 2లో..

- అక్రమ వెంచర్‌పై అధికారుల మౌనం ఎందుకు..?
- ఆపాలని చెప్పిన అధికారులు.. అమ్మేస్తున్న నిర్వాహకులు..!
- అనుమతులు లేకున్నా 8 ఎకరాల వెంచర్‌లో కొనసాగుతున్న విక్రయాలు
- నోటీసులు జారీ చేసినా చర్యలు శూన్యం?
- 8 ఎకరాల భూదందాపై కలెక్టర్ జోక్యం ఎప్పుడూ..?




## చింతపల్లిలో అక్రమ వెంచర్ రాజ్యం..!

**చింతపల్లి, జూన్ 20 (ప్రజా ప్రతిభ):** నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలంలోని గడియాగౌరారం గ్రామ శివారులో సర్వే నంబర్లు 25, 26లో వెలుగులోకి వచ్చిన 8 ఎకరాల అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్ వ్యవహారం మరోసారి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత వెంచర్‌కు అవసరమైన అనుమతులు లేవని గతంలో అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, పూర్తి అనుమతులు సమర్పించే వరకు వెంచర్ పనులు నిలిపివేయాలని ఆదేశించినట్లు సమాచారం. అయితే ఆ తర్వాత కూడా ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో "అక్రమ వెంచర్‌పై అధికారులకు ఇంతటి ప్రేమ ఎందుకు?" అనే ప్రశ్న స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

మిగతా 2లో..

# చింతపల్లిలో అక్రమ వెంచర్ రాజ్యం..!

మొదటిపేజీ తరువాయి..

### ప్రజల కష్టార్జిత ధనం ప్రమాదంలో..?

అనుమతులు లేని వెంచర్లలో పెట్టుబడులు పెట్టే అమాయక ప్రజలు భవిష్యత్తులో తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ ధరలు, ఆకర్షణీయ ఆఫర్లు, భారీ ప్రచారాలతో కొనుగోలుదారులను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో ప్రజల కష్టార్జిత ధనం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### నోటీసులు పేరుకేనా..?

వెంచర్‌కు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగుతున్నాయంటే వాటిని అడ్డుకునే విషయంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నోటీసులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? తదుపరి చర్యలు ఏ దశలో ఉన్నాయో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### కలెక్టర్ జోక్యం కోరుతున్న ప్రజలు

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో పాటు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. వెంచర్‌కు సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించి, అనుమతుల పరిస్థితిని బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### వాస్తవాలు వెలుగులోకి రావాల్సిందే..

ప్రస్తుతం చింతపల్లి వెంచర్ వ్యవహారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఒకవైపు అక్రమాల ఆరోపణలు, మరోవైపు అధికారుల నోటీసులు, ఇంకా కొనసాగుతున్నాయన్న ప్రచారం నేపథ్యంలో అసలు వాస్తవాలు ఏమిటన్న దానిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పారదర్శక దర్యాప్తు ద్వారానే ప్రజల సందేహాలకు తెరపడుతుందని వారు పేర్కొంటున్నారు.

# యోగాకు మతం అంటగట్టడం మూర్ఖత్వం

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ, యోగాకు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఆదరణ భారతీయ సంస్కృతికి దక్కిన గౌరవమన్నారు. మన ప్రాచీన ఋషులు అందించిన ఈ అమూల్య సంపద నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య రక్షకంగా నిలుస్తోందని పేర్కొన్నారు.



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు యోగాను స్వీకరిస్తుండటం భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమన్నారు. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను దూరం చేయడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ యోగాను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో యోగా సాధకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొని యోగా ఆసనాలు ప్రదర్శించారు. పరేడ్ గ్రౌండ్స్ యోగా సాధకులతో కళకళలాడగా, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించే సందేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది. అయితే, అతివాదుల నుంచి బెదిరింపులు రావడంతో కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా కొందరు అవమానకర చర్యలకు దిగడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఢాకాలో వేల మంది హిందువులు నిరసనకు దిగారు. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తరలి రావాలన్న హిందూ మహాజ్యోత్ సంస్థ పిలుపు మేరకు శుక్రవారం సామాన్య ప్రజలు, ఇతర హిందూ సంఘాలు షహబాగ్ కూడలికి పెద్ద సంఖ్యలో వచ్చారు. అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ప్రెస్‌క్లబ్ ముందు భారీ మానవహారంతో నిరసన తెలిపారు. మరికొంత మంది ఢాకా రిపోర్టర్స్ యూనిటీ భవనం ముందు నిరసన చేపట్టారు. రంగపూర్‌లో నిరసన తెలిపిన వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. మైనారిటీలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉంటోందని నిరసనకారులు ఆరోపించారు. తమ మతవిశ్వాసాలను అవమానించిన వారిని 72 గంటల్లోగా అరెస్టు చేయాలని అల్టిమేటమ్ జారీ చేశారు. లేని పక్షంలో నిరసనలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.

# పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. రైతుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

# టిక్కెట్ లేని ప్రయాణపై 50 జరిమానా

### ట్రైన్‌లు, స్టేషన్లలో భిక్షాటన నిషేధం

న్యూఢిల్లీ,జూన్20(ప్రజా ప్రతిభ): భారతీయ రైల్వే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. టికెట్ లేకుండా ప్రయాణించే వారిపై జరిమానాను రూ.250 నుంచి రూ.500కు పెంచింది. సవరించిన నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. చెల్లుబాటు కానీ లేదంటే ఇప్పటికే వినియోగించిన టికెట్‌తో తిరిగి రైలు ప్రయాణం చేస్తే.. ఆ టికెట్ ఛార్జీలతో పాటు అదనంగా రూ.500 ఫైన్ కట్టాల్సి ఉంటుంది. ఇంతకుముందు రూ.250గా ఉండగా.. ఇప్పుడు రెట్టింపు చేసింది. ఇతరుల పేరుపై బుక్ చేసుకొని ప్రయాణించినట్లయితే.. టికెట్ చెల్లదు. ఆ ప్రయాణికుడు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ జరిమానా చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. అనుమతి లేకుండా ప్రయాణికులు లేదా విక్రేతలు రైళ్లలో లేదంటే రైల్వే స్టేషన్‌లో తినుబండారాలు, ఇతర వస్తువులు విక్రయించకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2 వేల జరిమానా విధిస్తారు. రైల్వే కోచ్‌లలో, స్టేషన్‌లో భిక్షాటన నిషేధం విధించారు.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

### ఉరుములు, పిడుగులతో ముంచెత్తనున్న వానలు..
### తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి చల్లబడనున్న వాతావరణం
### రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
### హైదరాబాద్‌లో రాత్రి పూట మారనున్న వాతావరణం

హైదరాబాద్, జూన్ 20 (ప్రజా ప్రతిభ): తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చినా, అక్కడక్కడ మాత్రమే వర్షాలు కురిశాయి.. అయితే, నేటి నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడనుందని, ఇరు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని





వాతావరణ శాఖ తెలిపింది.

ఏపీలోని ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు కురుస్తాయి.

తెలంగాణలో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణ్ పేట్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగాం, కామారెడ్డి జిల్లాల్లో సాయంత్రం నుండి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో కూడా పగటిపూట ఎండ ఉన్నప్పటికీ.. రాత్రి సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే ముప్పు ఉందని వెదర్ రిపోర్ట్స్ చెబుతున్నాయి.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరు కండి

### ఎలాంటి ఒత్తిడికి గురికావదన్న సీఎం రేవంత్
### నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు

హైదరాబాద్,జూన్20(ప్రజా ప్రతిభ): నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురి కాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షిం చారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.



విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్దా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపద రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగ నిపుణులు, ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, డిజిటల్ హెల్త్ రంగానికి చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదన్నారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని, వారి జీవితాంతం దాచుకున్న పొదుపు మొత్తం ఒక్క క్షణంలో కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు ఎటువంటి భయం లేకుండా ఆసుపత్రిలో అడుగు పెట్టేలా తక్కువ ధరకు వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. దేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలోనే తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎయిమ్స్ వంటి ఉన్నతమైన వైద్య విద్యాసంస్థలను స్థాపించి దేశానికి ఒక దిశను చూపించారన్నారు. పేద దేశంలో వైద్యం అనేది విలాసంగా మారకూడదనే ఉద్దేశంతో ఆనాడు పునాది వేశారన్నారు. అదేవిధంగా 1975లో ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ పక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో వచ్చిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆశా వర్కర్ల వ్యవస్థ గ్రామీణ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చిందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చావుకు దగ్గర కాకూడదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని అన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తూ, గుండె, కిడ్నీ వంటి ఖరీదైన జబ్బులకు సైతం పేదవాడు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ఈ పథకం అండగా నిలిచిందన్నారు. వైద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ, టెలిమెడిసిన్, సరికొత్త పరికరాలు కేవలం కార్పొరేట్ వర్గాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు సైతం అందాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నాయకత్వం అనేది ఒక సర్టిఫికేట్ కాదు, అదొక బాధ్యత అని వ్యాఖ్యానిస్తూ, సైన్స్ అనేది సామాన్యుడికి, టెక్నాలజీ అనేది పేదవాడికి సేవ చేయాలన్నారు. ప్రస్తుత వైద్య విధానం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే 'ఇల్‌నెస్ కేర్'గా మాత్రమే ఉండిపోకూడదన్నారు. వ్యాధి రాకుండా ముందే నివారించే 'వెల్‌నెస్ కేర్' గా మారాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఐసీయూల కంటే వ్యాధి నివారణే అత్యంత చౌకైన మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నేడు దేశంలోనే పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా అవతరించిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రుల బలోపేతం, వైద్య విద్యాసంస్థల విస్తరణ, నర్సింగ్ మరియు పారామెడికల్ రంగాలను ప్రోత్సహించడం ద్వారా వైద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. వైద్య రంగంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం అనేది కేవలం వ్యాపార లాభాల కోసం కాకుండా, ప్రభుత్వ ఆశయాలకు ప్రైవేట్ రంగానికి ఉన్న నైపుణ్యాలను జోడించి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికే ఉపయోగపడాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో వైద్య రంగానికి అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాలను అందించడానికి తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఉన్న బలమైన ఫార్మాస్యూటికల్ బేస్, మెడికల్ డివైజెస్ పార్క్, ఐటీ టాలెంట్ మరియు ప్రభుత్వ అండదండల వల్ల తెలంగాణ ప్రపంచంలోనే మెడికల్ ఎక్సలెన్స్ ఇకోసిస్టమ్‌కు కేంద్రంగా మారిందన్నారు. ఇక్కడి నుంచే భారతదేశానికి, ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త హెల్త్ కేర్ ప్రొటోకాల్స్, డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి.

దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. కేంద్రప్రభుత్వం 2019లో పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు.

ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ-కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ-కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

### పోక్సో కేసు.. బండి సంజయ్ కొడుకు

# భగీరథ్‌కు బెయిల్

హైదరాబాద్, జూన్ 20 (ప్రజా ప్రతిభ): తెలంగాణలో గత నెల రోజులుగా హాట్ టాపిక్‌గా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భగీరథ్‌కు ఎట్టకేలకు మల్కాజ్‌గిరి కోర్టులో ఊరట లభించింది. దాదాపు నెల రోజులుగా చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అతనికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ఒక మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో భగీరథ్‌పై కఠినమైన పోక్సో కేసు నమోదైన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి కొడుకు కావడం, పైగా సున్నితమైన కేసు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశం పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిన భగీరథ్.. మే 17న పోలీసుల ముందుకు వచ్చి సరెండర్ అయ్యాడు. ఆ తర్వాత మేడ్చల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు. బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవడంతో నెల రోజులకు పైగా జైల్లోనే గడపాల్సి వచ్చింది. తాజాగా ఇంజినీరింగ్ పరీక్షల నేపథ్యంలో, భగీరథ్ కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో, భగీరథ్ జైలు నుంచి బయటకు రానున్నారు.

# రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం..

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు సాధించిన విజయాలపై పక్కా లెక్కలతో క్లారిటీ ఇచ్చారు

హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం కాలేదని, ఇప్పటివరకు సిటీలో దాదాపు 600 ఆపరేషన్స్ పూర్తి చేసి, ఆక్రమణదారుల గుప్పిట్లో ఉన్న సుమారు లక్షా పదివేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను, చెరువులను, పార్కులను కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. దోపిడీకి గురికాకుండా ఉండాలనే ఆకాంక్షతోనే ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని, ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామని చెప్పారు.

"రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. మాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ఎంఐఎం అయినా, అధికార కాంగ్రెస్ అయినా మాకు ఒకటే. ఫాతిమా కాలేజీ లాంటి విద్యాసంస్థలు భాగ్యనగరంలో చాలా ఉన్నాయి. చట్టం అందరికీ సమానమే. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదు. అలాగని రాత్రికి రాత్రి వచ్చి ఇళ్లను కూల్చేస్తుందనేది అవాస్తవం" అని స్పష్టం చేశారు.

గుడిసెలు వేసుకున్న వారిలో నిజమైన పేదలు ఎవరు అనేది పరిశీలిస్తామని, వారికి ప్రభుత్వం తరఫున డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని మానవీయ కోణంలో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలం అయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆక్రమణల వల్లే నాలాలు పూడిపోయి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. "లక్ష మంది ప్రజలకు మంచి చేయాలన్నప్పుడు.. కొంతమంది ఆక్రమణదారులకు చెడు జరగక తప్పదు. ఒకవేళ హైడ్రా వైపు ఏమైనా తప్పు ఉంటే క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధమే. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటూ ముందుకెళతాం. హైడ్రా పొలిటికల్ సెటిల్‌మెంట్లకు అడ్డాగా మాత్రం మారదు" అని తేల్చిచెప్పారు.

# కొత్త ఓటరు నమోదుపై అబద్ధాలు నమ్మకండి

మొదటిపేజీ తరువాయి..

లేదంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (ఎస్ఈవో) సుదర్శన్ రెడ్డి చెక్ పెట్టారు. ఓటరు జాబితా ప్రక్షాళన కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై ఈరోజు హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించారు.

సుదర్శన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల జూన్ 25 నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ స్వయంగా రానున్నారు. వారు ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారు. ఈ వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేసి జూలై 25 లోపు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఎవరైనా కొత్తగా ఓటు హక్కు పొందాలనుకుంటే అదే ఫారంలో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు.

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేందుకు ఇప్పటికే మ్యాపింగ్ వేగంగా సాగుతోంది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే 80 శాతం మ్యాపింగ్ పనులు పూర్తయ్యాయి. 2002 నాటి ఓటరు డేటాతో అనుసంధానమైన వారికి కొత్తగా ఎలాంటి ఇతర డాక్యుమెంట్లు అవసరం లేదు. వలస వచ్చిన వారు లేదా కొత్త ఓటర్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన ప్రామాణిక పత్రాలను అనుమతిస్తామని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మొత్తం డ్రైవ్ పారదర్శకంగా సాగేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా నియమించినట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి గందరగోళం లేకుండా ఉండేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. అన్ని ప్రక్రియలు ముగించుకుని అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని తెలిపారు.

### మెట్రో కోసం రైల్వే మంత్రి

# అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

మొదటిపేజీ తరువాయి..

కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండ్ టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22,23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకీ సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

మొదటిపేజీ తరువాయి..

ఈ పక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# గుండెల్లో మంట.. అజీర్తి..
# నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే

## - ఉదర ఆరోగ్యం
## గురించి శరీరం ఇచ్చే హెచ్చరికలను గుర్తించండి

(ప్రజా ప్రతిభ -- ఆరోగ్య విభాగం)

తిన్నది సరిగా అరగకపోవడం, ఛాతీలో మంట, తరచూ పుల్లటి త్రేన్పులు రావడం వంటి సమస్యలను చాలామంది సాధారణంగా తీసుకుంటారు. అయితే ఇవి జీర్ణవ్యవస్థలో సమస్యలు మొదలయ్యాయనే సంకేతాలు కావచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని సూచిస్తున్నారు.

కడుపులో ఆమ్లం (యాసిడ్) అధికంగా ఉత్పత్తి కావడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఏర్పడుతుంది. ఈ పరిస్థితిలో ఛాతీలో మంట, నోటిలోకి పుల్లటి రుచి రావడం, తరచూ త్రేన్పులు, కడుపు ఉబ్బరంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కడుపులోని ఆమ్లం అన్నవాహికలోకి వెనక్కి రావడం వల్ల ఈ ఇబ్బందులు తలెత్తుతాయి.కొంతమందిలో తిన్న వెంటనే కడుపు నొప్పి, వికారం, పొడి దగ్గు, గొంతులో మంట లేదా చికాకు కూడా కనిపించవచ్చు. అంతేకాకుండా కొద్దిగా ఆహారం తీసుకున్నా కడుపు నిండినట్లు అనిపించడం, రాత్రిళ్లు నిద్రకు ఆటంకం కలగడం వంటి సమస్యలు కూడా జీర్ణాశయ ఆరోగ్యం బాగోలేదనే సంకేతాలుగా పరిగణించాలి.

### ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలి

- ఎలాంటి కారణం లేకుండా అకస్మాత్తుగా బరువు తగ్గడం
- మలం నల్లగా లేదా జిగటగా రావడం
- తరచూ తీవ్రమైన కడుపు నొప్పి
- ఆహారం మింగడంలో ఇబ్బంది
- నిరంతర వికారం లేదా వాంతులు

ఇలాంటి లక్షణాలు కడుపులో అంతర్గత రక్తస్రావం లేదా ఇతర తీవ్రమైన జీర్ణవ్యవస్థ వ్యాధులకు సూచన కావచ్చని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల సొంతంగా మందులు వాడకుండా వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరం.

### ఆరోగ్యమే మహాభాగ్యం

గుండెల్లో మంట, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను చిన్నవిగా భావించి నిర్లక్ష్యం చేయకండి. శరీరం ఇచ్చే హెచ్చరికలను సకాలంలో గుర్తిస్తే పెద్ద అనారోగ్యాలను నివారించవచ్చు. సరైన ఆహారపు అలవాట్లు, క్రమబద్ధమైన జీవనశైలి, అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవడం ద్వారా ఉదర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.




# చర్ల ఆసుపత్రిలో గిరిజన ఉపాధ్యాయుడిపై దాడి కలకలం

- డాక్టర్ కృష్ణ ప్రసాద్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని జేఏసీ డిమాండ్
- వైద్యం కోసం వచ్చిన ఉపాధ్యాయుడిపై అసభ్య ప్రవర్తన, దాడి చేశారంటూ ఆరోపణలు
- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి
- వైద్య వృత్తి ధర్మాన్ని విస్మరించిన వారిపై ఉపేక్ష ఉండకూడదని ఆగ్రహం
- చర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్

భద్రాచలం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):

చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్లిన గిరిజన ఉపాధ్యాయుడు పలక నాగేశ్వరరావుపై అసభ్యకరంగా ప్రవర్తించి, శారీరకంగా దాడి చేసిన ఎనస్తీషియా వైద్యుడు డాక్టర్ కృష్ణ ప్రసాద్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.జేఏసీ నాయకుల కథనం ప్రకారం, ఆసుపత్రికి వెళ్లిన ఉపాధ్యాయుడు నాగేశ్వరరావును డాక్టర్ కృష్ణ ప్రసాద్ అనుచిత పదజాలంతో దూషించడమే కాకుండా, సెక్యూరిటీ గార్డు సందీప్ సహకారంతో అమానవీయంగా వ్యవహరించి శారీరకంగా దాడి చేసినట్లు ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాల్సిన వైద్యుడు వృత్తి ధర్మాన్ని విస్మరించి ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్యులు రోగులతో సౌమ్యంగా వ్యవహరించి సేవలందించాల్సి ఉండగా, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే చెడ్డపేరు తీసుకొస్తున్న డాక్టర్ కృష్ణ ప్రసాద్‌ను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రోగులను ప్రేమగా చూసుకోలేని వైద్యుడు కూడా ఒక రోగితో సమానమేనని జేఏసీ నాయకులు వ్యాఖ్యానించారు.



ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఊయికే బాలకృష్ణ, శ్యామల రామారావు, ఎస్.ఎస్.ఎస్. రవికుమార్, నీలం వెంకటరమణ, కుర్ల రాము, చిడం హిమగిరిబాబు, పున్నం వెంకటరమణ, తోటపల్లి రమేష్, కుర్ల మోహన్‌రావు, కాపుల కృష్ణార్జునరావు, సూరిబాబు, సోయం దేశవీర్రాజు, ఇరుప రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ కళాకారుడు
# భూక్య వెంకన్న మృతి తీరని లోటు

తిరుమలాయపాలెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం: అరుణోదయ కళాకారుడు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) తిరుమలాయపాలెం మండలం బిసరాజుపల్లి గ్రామ నాయకుడు భూక్య వెంకన్న మరణం తీరని లోటని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు అన్నారు. సారా వ్యతిరేక ఉద్యమాలు, రైతాంగ పోరాటాలు, కూలీల హక్కుల సాధన, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన ప్రజాకళాకారుడిగా వెంకన్న గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే మాస్ లైన్ ప్రతినిధి బృందం నివాళులర్పించి ఎర్రజెండా కప్పి రెండు నిమిషాల మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. వెంకన్న చివరి వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల పక్షాన పోరాడిన నాయకుడని, ఆయన మరణం అరుణోదయ సంస్థకు, మాస్ లైన్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వెంకన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఆరంపల్లి వెంకన్న, బానోతు శంకర్, పీవైఎల్ మండల కార్యదర్శి పరికపల్లి మధు, కత్తుల మల్లయ్య, బోడ రమ్య, నోనావత్ తావూరియా, బానోతు సురేష్, సర్పంచ్ మాలోత్ బద్రు, బండారు నాగయ్య, తాళ్లపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట చిరు వ్యాపారాస్తుల
# సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు తంబళ్ల రవి

## చిరు వ్యాపారాస్తులను ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదు

దమ్మపేట జూన్ 20, (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో గత కొంత కాలం నుంచి డ్రైనేజీ పక్కన ఉన్న చిరు వ్యాపారాస్తులను కాలి చేయాలని దమ్మపేట పంచాయతీ అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగినది,అట్టి విషయం పై ఇ రోజు దమ్మపేట వాసవి భవనంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది, తంబళ్ల రవి మాట్లాడుతూ చిరు వ్యాపారాస్తులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరూకునేది లేదు,పొట్ట కూటి కోసం రోజుకి 400,500 సంపాదించుకునే వారిపై పంచాయతీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని,వ్యాపారం పెరిగే టైములో వారి పొట్ట మీద కొట్టడం కరెక్ట్ కాదని,చిరూ యాపరస్తులకి కొంత ఏసులబాటు కల్పించాలని,అవసరమైతే మరొకసారి కొంత టైమ్ ఇవ్వాలని,పంచాయతీ అధికారులు డోజర్లు పెట్టి పీకేస్తాం.. ఉండనివ్వం అంటే గనుక బాధితుల తరఫున ఉద్యమం చేయాల్సి



వస్తది అని,చిరు వ్యాపారాస్తులకు బీజేపీ పార్టీ తరుపున పూర్తి మద్దతు తెలియజేస్తున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పసుమర్తి పుల్లారావు ,దొడ్డ సతీష్,చిరు వ్యాపారస్తులు మిగతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## 'మహాభారతం'
## నిత్యజీవిత సమరంలో 'ధర్మపథం'



వేల ఏళ్ల క్రితం కురుక్షేత్ర రణరంగంలో మోగిన పాంచజన్యం నేటికీ మన మనస్సాక్షుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. వ్యాస భగవానుడు అందించిన 'మహాభారతం' కేవలం ఒక రాజవంశపు కథో, అస్త్రశస్త్రాల పోరాటమో కాదు; అది మానవ నైజాల సముద్రం, నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘర్షణల సమాహారం. "ఇందులో ఉన్నది ఎక్కడైనా ఉండవచ్చు, కానీ ఇందులో లేనిది మరెక్కడా లేదు" అన్న మాట అక్షరసత్యం.

మహాభారత సారాంశం అంతా 'ధర్మం' చుట్టూనే తిరుగుతుంది. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం ఉంటుందనే పరమసత్యాన్ని ఈ కావ్యం నిరూపించింది. అయితే, మహాభారతం చూపిన ధర్మం సరళమైనది కాదు; అది ఎంతో సూక్ష్మమైనది.

### నేటి సమాజానికి మహాభారత సందేశం:

- అతి సర్వత్ర వర్జయేత్: ధృతరాష్ట్రుడి మితిమీరిన పుత్రవ్యామోహం సామ్రాజ్య వినాశనానికి దారితీసింది. దుర్యోధనుడి అహంకారం, శకుని కుతంత్రం, కర్ణుడి తప్పుడు స్నేహం... ఇలా ప్రతి పాత్ర కూడా ఒక హెచ్చరిక. జీవితంలో విచక్షణ కోల్పోతే ఎలాంటి పతనం తప్పదో ఇవి నిరూపిస్తాయి.
- బాధ్యత - నిబద్ధత: భీష్ముడి ప్రతిజ్ఞ, ద్రోణాచార్యుడి పక్షపాతం వంటివి కొన్నిసార్లు ధర్మానికి గ్లాని కలిగించాయి. కేవలం నియమాలకు కట్టుబడటం కంటే, న్యాయం వైపు నిలబడటమే పరమధర్మమని ఈ పాత్రల ద్వారా మనకు అర్థమవుతుంది.
- సంక్షోభంలో మార్గదర్శనం: అన్నింటికీ మించి, కౌరవ సభలో ద్రౌపదికి జరిగిన పరాభవం, ఆనాడు ధర్మరక్షణలో విఫలమైన పెద్దల మౌనం... సమాజంలో న్యాయం కరువైనప్పుడు ఎలాంటి వినాశనం వస్తుందో చెప్తుంది.

### అధికార తృష్ణ - సమకాలీన సత్యం:

మహాభారతం మనకు నేర్పే మరో గొప్ప సామాజిక పాఠం -- వ్యక్తుల స్వార్థం వల్ల సమాజం చెల్లించే మూల్యం. హస్తినాపురం సింహాసనం కోసం పాలకులు పెంచుకున్న అధికార దాహం, చివరికి అక్షౌహిణుల కొద్దీ సైనికుల ప్రాణాలను బలితీసుకుంది. పాలకుల అనాలోచిత నిర్ణయాలు, అహంకారపూరిత వైఖరి వల్ల ఏ పాపమూ ఎరుగని సామాన్య ప్రజలే ఎప్పుడూ నష్టపోతారనే చేదు నిజాన్ని కురుక్షేత్ర మహాసంగ్రామం మన కళ్లకు కడుతుంది. నేటి అంతర్జాతీయ యుద్ధాలు అయినా, అంతర్గత రాజకీయాలు అయినా... నాటి కురుక్షేత్ర ఆలోచనల ప్రతిరూపాలే. అధికారం అనేది ప్రజా రక్షణ కోసం కావాలి కానీ, అణచివేతకు కాదనే సత్యాన్ని ఈ కావ్యం పదే పదే గుర్తుచేస్తుంది.

### సమకాలీన సవాలు.. గీతామృతం:

నేటి ఆధునిక మానవుడు కూడా ప్రతిరోజూ ఒక 'కురుక్షేత్రం' ఎదుర్కొంటున్నాడు. ఆశ నిరాశల మధ్య, నైతికత-అవినీతి మధ్య, స్వార్థం-పరమార్థం మధ్య నిరంతరం యుద్ధం జరుగుతూనే ఉంది. ఈ గందరగోళంలో చిక్కుకున్న అర్జునుడి లాంటి ఆధునిక మానవాళికి దిశానిర్దేశం చేసేదే భగవద్గీత.

"కర్మ చేయడం నీ బాధ్యత, ఫలితం నీ చేతుల్లో లేదు" అనే కర్మసిద్ధాంతం నిరాశలో ఉన్న నైరాశ్యాన్ని పారద్రోలి, కార్యోన్ముఖులను చేస్తుంది. హక్కుల కంటే ముందు బాధ్యతలను గుర్తుచేస్తుంది.

### ముగింపు:

మహాభారతం ఒక గతం కాదు, అది నిరంతరం నడిచే వర్తమానం. ఈ కావ్యంలోని పాత్రలు మన చుట్టూ ఉన్న సమాజంలోనూ, మన అంతరంగంలోనూ కనిపిస్తూనే ఉంటాయి. లోపలి దుర్యోధన ప్రవృత్తిని అణచి, అంతఃకరణలోని కృష్ణుడిని మేల్కొల్పి, ధర్మ మార్గంలో పయనించడమే ఈ మహాకావ్యం మనకు అందించే పరమార్థం. ఆ విలువలను పునఃసమీక్షించుకుని, సమాజ హితం కోసం నడుం బిగించడమే నేటి అవసరం.

సంపాదకులు :
'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు

## వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### సింగరేణి డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు



టేకులపల్లి , జూన్ 20( ప్రజా ప్రతిభ):

సింగరేణి డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు శుక్రవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనిలో పర్యటించి పనులను పరిశీలించారు.కేటీసీ వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించిన ఆయన, బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనుల పురోగతిని జీఎం వి. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలపై అధికారులకు డైరెక్టర్ పలు సూచనలు చేశారు. “రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలి. రవాణాకు ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. కార్మికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి” అని స్పష్టం చేశారు.”రక్షణతో కూడిన ఉత్పత్తిని కొనసాగిస్తూ సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను చేరుకోవాలి” అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఓ కేటీసీ బి. మాధవరావు, జేకే ఓసీ పి.ఓ జాకీర్ హుస్సేన్, కేటీసీ మేనేజర్ శ్రీనివాసరావు, క్వాలిటీ మేనేజర్ రామదాసు, యు. బ్రహ్మం, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన: జడ్పీ సీఈఓ



టేకులపల్లి, జూన్ 20( ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి. నాగలక్ష్మి శుక్రవారం టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు.ఇందిరమ్మ హౌసింగ్ పేమెంట్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కొత్త నియమ నిబంధనలపై సీఈఓ చర్చించారు.పథకాల అమలులో వేగం పెంచాలని, లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా ప్రయోజనాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి విక్రమ్, ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎల్ఓ విధుల నుంచి అంగన్‌వాడీ టీచర్లను తప్పించాలి: ఏఐటీయూసీ





టేకులపల్లి, జూన్ 20( ప్రజా ప్రతిభ):

అంగన్‌వాడీ టీచర్లను ఎన్నికల విధుల్లో బీఎల్ఓలుగా నియమించడం వల్ల కేంద్రాలు మూతపడి తల్లులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోనే మణి ఆవేదన వ్యక్తం చేశారు.”అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందాల్సిన సేవలు నిలిచిపోయాయి. అదనపు పనులతో టీచర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు” అని ఆయన తెలిపారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, “ఎన్నికల అధికారులు వెంటనే అంగన్‌వాడీ టీచర్లను బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలి. పెండింగ్ బిల్లులు చెల్లించాలి. సీఎం హామీ ఇచ్చిన రూ.18 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలి” అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి. రాంచందర్, ఇందిర, సంధ్య, విజయలక్ష్మి, నాగమణి, మమత, విమల, శివకుమారి, పి. సుజాత, నీరజ, కౌసల్య, వై. రాజేశ్వరి, పూర్ణ, సుగుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం

### సర్పంచ్ పూనెం కృష్ణ

### పుస్తకాల పంపిణీతో పాటు యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

### త్వరలో పాఠశాల అంతర్గత రహదారి నిర్మాణం: సర్పంచ్ హామీ

భద్రాచలం, జూన్ 20( ప్రజా ప్రతిభ):

భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ, మూడో వార్డు సభ్యుడు బొంతు రమణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి విద్యాభ్యాసం, లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉపాధ్యాయుల సూచనలు, తల్లిదండ్రుల ఆశయాలను గౌరవించి చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.పాఠశాల అభివృద్ధి గ్రామపంచాయతీ బాధ్యతగా భావిస్తున్నామని, విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో అంతర్గత రహదారి నిర్మాణాన్ని త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.అదే సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డు సభ్యుడు బొంతు రమణ విద్యార్థులతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జిప్రధానోపాధ్యాయులు జి. జాన్సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు పాఠశాల అభివృద్ధికి హామీ ఇవ్వడంతో పాటు విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాలు అందించడంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.





# ఆకస్మిక తనిఖీలో ఆశ్రమ పాఠశాల నిర్వహణపై ఐటిడిఏ పీవో సంతృప్తి

### విద్యతో పాటు కళలు, క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

### వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

### మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశం

### ఉద్దీపకం వర్క్‌బుక్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాల పెంపు

భద్రాచలం నియోజకవర్గం, జూన్ 20( ప్రజా ప్రతిభ):

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళలు క్రీడల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను ఇప్పటి నుండే వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము, డైనింగ్ హాల్ ,విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని మరియు పిల్లలకు సరఫరా చేసే నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్ అలాగే మండలంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఎలా జరుగుతుందో ఫోన్లో వీడియో ద్వారా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు తమ గ్రామాలకు వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు గమనించి వారికి సకాలంలో వైద్యం చేయించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం చిన్న ఆర్లగూడెం మరియు కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి పిల్లల చేత ఉద్దీపకం వరకు బుక్ లోని అంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మార్పులు చేర్పులు చేయడం జరిగిందని, సంబంధిత ఉపాధ్యాయులు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను వారి చేత చెప్పించాలని అలాగే ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు వారికి ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటికలు, ఏకపాత్రాభినయానికి సంబంధించిన కలల పట్ల అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ వీటితోపాటు క్రీడలపై కూడా మక్కువ కలిగించాలని అన్నారు. సరదాగా పిల్లలతో క్రికెట్ ఆడి దానికి సంబంధించిన మెలకువలు చిన్నారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమశేఖర్, వార్డెన్ లక్ష్మణరావు, ఎస్సీ ఆర్ పి విటల్, జిపిఎస్ పాఠశాల హెచ్ఎంలు పాపారావు, కన్నారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రాచలంలో అక్రమ మద్యం-గంజాయి రవాణాకు చెక్

### ఎక్సైజ్ తనిఖీల్లో భారీ పట్టివేత

### ద్విచక్ర వాహనాల్లో అక్రమ రవాణా భగ్నం - ఇద్దరు అరెస్ట్

భద్రాచలం, జూన్ 20( ప్రజా ప్రతిభ):

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భారీ మొత్తంలో ఎండు గంజాయి, నాటు సారాయి పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈఎస్ కే. తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరిరావు ఆధ్వర్యంలో సిబ్బంది కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై గల ఇసుక రీచ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని పల్సర్-150 ద్విచక్ర వాహనాన్ని అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేయగా, అందులో 21.100 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. విచారణలో మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన అజార్ షకీల్ షేక్, అంకుష్ వినాయక్ పవార్‌లు చింతూరు ప్రాంతం నుంచి తుల్జానగర్ (మహారాష్ట్ర)కు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో హీరో గ్లామర్ (ఏపీ 04 ఏవీ 4074) ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్న మూడు ప్లాస్టిక్ క్యాన్లలో 30 లీటర్ల నాటు సారాయి లభ్యమైంది. సారాయిని స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు.మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం రవాణాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.





# చర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన - ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ప్రజల మధ్యే ప్రజాప్రతినిధి**

**చర్ల మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే**







భద్రాచలనియోజకవర్గం , జూన్ 20( ప్రజా ప్రతిభ ):

భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం చర్ల మండలంలో పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా చర్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ షాప్‌ను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం లింగాపురం గ్రామంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, దివంగత వ్యక్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదుపరి దేవరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం, గోగుబాక, రాళ్లగూడెం గ్రామాలలో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదలతో ప్రజలకు రవాణా సౌలభ్యం కలుగుతుందని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. నాణ్యమైన పనులు చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో సేవా కార్యక్రమం

**లోక్ అదాలత్‌లో 350 మందికి పులిహోర ప్యాకెట్ల పంపిణీ**

**గాదె మాధవరెడ్డి సేవలను అభినందించిన న్యాయమూర్తులు**

భద్రాచలం, జూన్ 20( ప్రజా ప్రతిభ):

భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సభ్యుడు పేరాల నాగరాజు విజ్ఞప్తి మేరకు ప్రముఖ సామాజికవేత్త గాదె మాధవరెడ్డి కక్షిదారులకు సుమారు 350 పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించిన జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్రీ శివనాయక్, మెజిస్ట్రేట్ దుర్గాభవాని, అడిషనల్ మెజిస్ట్రేట్ రాందాస్ మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల గాదె మాధవరెడ్డి చూపుతున్న అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ, కోర్టు ఆవరణలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలకు గాదె మాధవరెడ్డి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు. అనంతరం గాదె మాధవరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, బార్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కక్షిదారులు పెద్ద




సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల కేసులు పరస్పర అవగాహనతో పరిష్కారం కావడంతో కార్యక్రమం విజయవంతమైంది. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి మాట్లాడే భాష మార్చుకోవాలి

**గురుకులాల్లో జివో నెంబర్ 17 మాటున అయా శాఖలలో 2000 కోట్ల కుంభకోణం జరగలేదని నిరూపించాలి గాని ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ పై సీఎం స్థాయిలో బాడీ షేమింగ్ వ్యాఖ్యలు దిగజారుడు తరానికి నిదర్శనం.**

**తెలంగాణ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ అసోసియేషన్ జెఎసి నాయకులు.**

తల్లాడ, జూన్ 20 (ప్రజాప్రతిభ )

మొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజి అడిషనల్ డిజిపి,బీఆర్ఎస్ నేత ఆర్.యస్. ప్రవీణ్ కుమార్ పై సీఎం రేవంత్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడిన మాటలను వాపస్ తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని స్వేరోస్ నెట్వర్క్ మాజి జిల్లా అధ్యక్షులు,బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ అసోసియేషన్ జాక్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో డిమాండ్ చేశారు. మిడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని సంక్షేమ శాఖల అయా శాఖల మంత్రులకే తెలియకుండా ప్రాజెక్టు మానిటరింగ్ యునిట్ పేరుతో జీవో నెంబర్ 17 ని అక్రమంగా తిసుకొనివచ్చి గురుకులాలలో దాదాపుగా 2 వేల కోట్ల టెండర్లలో నిధులు గోల్ మాల్ జరుగుతున్నాయని ప్రవీణ్ కుమార్ మాట్లాడిన దాంట్లో ఎలాంటి అనుమానం లేదని అన్నారు.
తెలంగాణకి చెందిన కాంట్రాక్టర్లను కాదని ఈ రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు పొట్టకొట్టి, పక్క రాష్ట్రంలోని మఫత్ లాల్ , చింతామణి రమేష్ జైన్ లాంటి కాంట్రాక్టర్లతో కుమ్మక్కు అయ్యా గురుకుల పాఠశాల టెండర్లను అప్పుజెప్పడాన్ని బీసీ, ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ జాక్ నుండి తీవ్రంగా ఖండిస్తుందన్నాము. గురుకులాల్లో టెండర్ లో పాల్గొనాలంటే దాదాపుగా 200 కోట్లు నుండి 250 కోట్ల వరకు టర్నోవర్ చూపించాలని తెలంగాణకి చెందిన చిన్న, మద్యతరహ కాంట్రాక్టర్లు కుట్రలు



చేయ్యడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని పేద వర్గాలకు చెందిన చిన్న కాంట్రాక్టర్ల దగ్గర 250 కోట్ల టర్నోవర్ చూపించే స్థాయి ఉన్నదా? అని ఆయన ప్రశ్నించారు. నిజంగా గురుకుల టెండర్ల అక్రమాలు జరగలేదని అంటే అధికారం తమ దగ్గర ఉంది గనుక మీరే నిరూపించే ప్రయత్నం చేసి ప్రజలు తెలియచేయ్యాలీ గాని మరి ప్రశ్నించిన వారిపై బాడీ షేవింగ్ వ్యాఖ్యలు ఎంతవరకు సమంజసం అనేది మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. తమ పాలనలో దాదాపుగా 130 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే ఏ ఒక్కరిని కూడా ఇప్పటివరకు పరామర్శించే సమయంలో లేని ముఖ్యమంత్రి అదే గురుకులాల స్థాయిలో విద్యార్థులని ప్రపంచ స్థాయిలో తీసుకుని వెళ్లిన ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ది అని తెలుసుకొని ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఎసి ,ఆర్ యస్పి సైన్యం నాయకులు శ్రీనాథ్,బి.వెంకటేశ్వర్లు, వైరా నియోజకవర్గ నాయకులు శ్రీధర్,కె.ప్రసాద్ చిరంజీవి,శ్రీనువాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం - పిండిప్రోలు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవం

తిరుమలాయపాలెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిండిప్రోలు గ్రామంలో యోగ మనిషికి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని అందించే భారతీయ సంస్కృతి సంపద అని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాభ్యాసం చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.నారాయణరావు మాట్లాడుతూ యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్, పరశురాం, మురళీకృష్ణ, రామ్మూర్తి, విజయలక్ష్మి, జయశ్రీ, శ్రీలత, ఉపేంద్రచారి, ఉపేందర్, వీరభద్రం, రామదాసు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్

**అభయాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రతిష్ట కి లక్ష రూపాయలు విరాళం అందజేసిన గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ.**



తల్లాడ,జూన్ 20 (ప్రజా ప్రతిభ )::

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కి తన వంతు సహాయార్థకంగా లక్ష రూపాయల నగదును అభయాంజనేయ కమిటీ సభ్యులకు అందించిన గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆ ఆంజనేయుని ఆశీస్సులతో వర్షాలు సంవృద్ధి గా కురవాలని,పంటలు బాగా పండి,గ్రామ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి బిసి సెల్ నాయకులు కోడూరి వీర కృష్ణ,విలసాగరం శ్రీనివాసరావు, విలసాగరం వెంకటేశ్వర్లు ( జూనియర్ కెసిఆర్),వార్డు మెంబెర్స్ కోడూరి దుర్గరావు, విలసాగరం వెంకటరావు, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు ,బీరెడ్డి మల్లారెడ్డి,బొడ్డు శ్రీను, గుండ్ల బాలకృష్ణ,బీరెడ్డి ముత్త రెడ్డి, ఇసనేపల్లి లక్ష్మణరావు, బొడ్డు కృష్ణ,గుండ్ల జోగారావు, బొడ్డు తిరుపతి రావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం సీహెచ్‌సీ ఆసుపత్రిలో తొలి జనరల్ సర్జరీ విజయవంతం



తిరుమలాయపాలెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ సీహెచ్‌సీ ఆసుపత్రిలో తొలి జనరల్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని వెదుళ్లచెరువు గ్రామానికి చెందిన సీతారాములు అనే వృద్ధుడు కొన్నేళ్లుగా హైడ్రోసిల్ సమస్యతో బాధపడుతుండగా, ఇన్‌ఫెక్షన్ తీవ్రతరమవడంతో కుటుంబ సభ్యులు శనివారం ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృపా ఉషశ్రీ పర్యవేక్షణలో సివిల్ సర్జన్ డాక్టర్ విసంపల్లి వెంకటేశ్వర్లు, మత్తు వైద్య నిపుణుడు డాక్టర్ లవన్ కుమార్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స నిర్వహించి హైడ్రోసిల్‌ను పూర్తిగా తొలగించారు. తిరుమలాయపాలెం సీహెచ్‌సీ ఆసుపత్రిలో తొలిసారిగా జనరల్ సర్జరీ సేవలు అందుబాటులోకి రావడం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. శస్త్రచికిత్స అనంతరం డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న సీతారాములు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. సర్జరీని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఈ సేవలు కీలకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రైమరీ స్కూల్ను ప్రారంభించిన సర్పంచ్ బోడ మౌనిక బాలకృష్ణ..

తల్లాడ,జూన్ 20( ప్రజా ప్రతిభ):



తల్లాడ మండలం వెంగన్నపేట ప్రీ ప్రైమరీ స్కూల్ ను శనివారం సర్పంచ్ మౌనిక బాలకృష్ణ ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపించే విధంగా చొరవతీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు దీవెల రామకృష్ణ తెనాలి రాము భూక్యా బాలకృష్ణ స్కూల్ హెడ్ మాస్టర్ నరసింహారావు అంగన్వాడీ టీచర్ కుమారి సావిత్రి పాల్గొన్నారు.

# వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో పీఎం కిసాన్ సమ్మన్ నిధి విడుదల....

**పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి వర్చువల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ...**

**రైతులు భూమి పరీక్షలు చేయించుకుని భూమికి తగ్గ పంటలు మాత్రమే వేసుకోవాలి...**

**మనిషికి రక్త పరీక్షలు ఎలాగో భూమికి సారవంత పరీక్షలు అలాగే.. వైరా సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇంచార్జ్ పావని...**

**రైతులందరికీ వైరా మండలంలో దాదాపుగా ఉన్న రైతులకు 80% పీఎం కిసాన్ యోజన పథకం అమలవుతుంది.. ఏవో మంజు ఖాన్...**

వైరా జూన్ 20 ( ప్రజా ప్రతిభ)



వైరా మండల పరిధిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం పిఎం కిసాన్ సామాన్ నిధి విడుదల చేశారు దాదాపుగా దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మందికి వారి బ్యాంక్ ఖాతాలో పీఎం కిసాన్ సమ్మన్ నిధిని విడుదల చేశారు ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇంచార్జ్ పావని మాట్లాడుతూ రైతులు భూమికి తగ్గ పంటలు వేసుకొని ఉంటేనే మంచి ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు ఏ విధంగా యువత శాస్త్రి అధికారులు మాట్లాడుతూ రైతులు తమ పంటను పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూమి సారవంతం పెరిగి పంట ఎక్కువ శాతం వస్తుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైరా మండల వ్యవసాయ అధికారి మంజూరు ఖాన్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్స్ సైంటిస్ట్ ఇన్చార్జ్ పావని ఎక్స్టెన్షన్ సైంటిస్ట్ పని శ్రీ రైతులు కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నీటి సమస్యను పట్టించుకోని గ్రామ అధికారులు

### నిద్ర వ్యవస్థలో ఉన్న అధికారులు

ఎర్రుపాలెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):



ఎర్రుపాలెం మండలంలోని ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా నీటి సమస్య ఏర్పడినది. కారణం అధికార పార్టీ ఇరువర్గాలు పోటాపోటీన ఎలక్ట్రికల్ స్తంభం నీటి పైపులైన్లు వెయ్యొద్దని పోటాపోటీన ప్రజలను ఇబ్బంది పెడుతూ 15 రోజులుగా వాటర్ పైపులైను డిఈ అదే విధంగా గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఈ, ఏఈ, ఇరువర్గాలు పోటాపోటీ వలన అధికారులు ఏమి చేయలేకపోవడం జరుగుతుంది. అధికారులు నిద్రవస్తులో ఉండి గ్రామంలోని ప్రజలు పడుతున్న బాధలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారు 15 రోజుల నుండి నీరు రాక ఇబ్బంది పడుతున్న పట్టించుకోకుండా నిద్ర వస్తలో ఉండి గ్రామస్తులను ఇబ్బంది పెడుతూ వింత విడ్డూరాలను చూస్తూ ఉన్నారు. దీన్ని గమనించి ఎలక్ట్రికల్ డిఈ, సిఈ మరి వాటర్ డిఈ తక్షణమే ఈ సమస్యని పరిష్కరించాల్సిందిగా కోరుతూ భారతీయ జనతా పార్టీ తరఫునుంచి దేవరకొండ కోటేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ వాటర్ ట్యాంక్ ను తెల్లవాడు గ్రామం నుంచి మంచినీటిని అందించడం జరుగుతుంది.

## ఢిల్లీలో అవార్డు అందుకున్న ఐటీడీఏ పీఓకు అభినందనల వెల్లువ

### జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఐటీడీఏ పీఓకు సత్కారం

### భద్రాద్రి జిల్లాకు గర్వకారణం



భద్రాచలం, జూన్ 20( ప్రజా ప్రతిభ:

ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో “ఉత్తమ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి” అవార్డును అందుకున్న ఐటీడీఏ పీఓకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెన్నిస్ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. శనివారం భద్రాచలంలోని తన కార్యాలయ చాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పీఓ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఢిల్లీలో జాతీయ స్థాయిలో ఉత్తమ ఐటీడీఏ పీఓగా అవార్డు అందుకోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. వెంకటేశ్వర్లు, కార్యదర్శి భాస్కర్, అన్నం వెంకటేశ్వర్లు, వాసు, కబీర్, డాక్టర్ వీర నాయక్, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా పీఓకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సర్ ప్రోగ్రాంపై బిఎల్ఓలకు అవగాహన సదస్సు

### హాజరైన మున్సిపల్ చైర్మన్... కాపా చంద్రకళ

### సదస్సులో పాల్గొన్న ఇన్చార్జి ఎమ్మార్ వో సురేష్ ఎంఇఓ శ్రీనివాస్ ఎండిఓ సక్రియ...



వైరా జూన్ 20( ప్రజా ప్రతిభ )

వైరా మున్సిపాలిటీ పరిధిలో శనివారం సర్ ప్రోగ్రాం పై బిఎల్ఓ లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ యొక్క సదస్సుకు మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ హాజరై సదస్సును ప్రారంభించారు అనంతరం బి ఎల్ వో లు మాట్లాడుతూ తమకున్న సమస్యలు తెలియజేశారు వారి యొక్క సమస్యలను అక్కడున్న అధికారులు పరిష్కారం తెలియజేస్తూ పక్కాగా సర్ ను అమలు చేయాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు ప్రతిపక్ష పార్టీలు బిఎల్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యోగతో ఆరోగ్యం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం

మధిర, జూన్ 20 (ప్రజా ప్రతిభ):

మధిర మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల నందు యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ మనిషికి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని అందించే భారతీయ సంస్కృతి సంపద అని పాఠశాల హెచ్ఎం భారతి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం భారతి మాట్లాడుతూ యోగా శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాభ్యాసం చేయాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు, సహజ సిద్ధ యోగ టీచర్ పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్లు, కంకర,మట్టితోలే లారీలు పైన కప్పు లేకుంటే అడ్డుకుంటాం

### బెజవాడ రవి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

మధిర, జూన్ 20 (ప్రజా ప్రతిభ):

మధిరలో రహదారుల వెంట వెళ్లే ఇసుక, కంకర, మట్టి తొలకం దార్ల నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయని ప్రమాదాలలో అనేకమంది, అంగవైకల్యం పొందినరాని, కొంతమంది తమ విలువైన ప్రాణాలు ప్రాణాలు కోల్పోయినారని, ఇటువంటి ప్రమాదాలకు ప్రధానంగా నిర్లక్ష్యంగా ఇసుక, కంకర, మట్టి తోలే వాహనాలు, వీరిని కట్టడి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంవలన అనేకమంది ప్రమాదాలబారిన పడుతున్నారు ప్రాణాలు కోల్పోతున్నారు. మీ నిర్లక్ష్యం ఒక కుటుంబం తీవ్ర క్షోభకు గురివుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక, కంకర, మట్టి తోలే వాహనాలమీద పట్టాలు కప్పించే విధంగా, అలాగే వాహనాలకు నెంబరు ప్లేట్లు లేకుండా తిరగడాన్ని కట్టడిచేయకపోతే బాధిత ప్రజలను సమీకరించి సిపిఐ నాయకత్వంలో ఇటువంటి వాటిని అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి అధికారులను హెచ్చరించారు.



# భద్రాద్రి జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకుడు జల్లిపల్లి దేవరాజు

అశ్వారావుపేట, జూన్ 20 (ప్రజా ప్రతిభ) :

అశ్వారావుపేట కు చెందిన కాంగ్రెస్ నాయకుడు జల్లిపల్లి దేవరాజు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపర్డెంట్ (ఎస్పీ) ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు సమస్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. జిల్లా ప్రజల బాధ్యతకు సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా జల్లిపల్లి దేవరాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలపై పోలీసులు తగిన చర్యలు తీసుకొని ప్రజలకు భరోసా కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఎస్పీ కూడా వినతిని సానుకూలంగా స్వీకరించి, చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



# హైదరాబాద్ రోడ్డుకి ట్రంప్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ నల్ల జెండాలతో ప్రదర్శన

దమ్మపేట జూన్ 20, (ప్రజా ప్రతిభ):

హైదరాబాద్ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ ప్రాంతంలోని అమెరికన్ కాన్సులేట్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు అమెరికా అధ్యక్షులు డ్రోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్అన్నారు . ముఖ్యమంత్రి ఈనిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్ల జెండాలతో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ నేడు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి ప్రజల, కార్మికుల మీద యుద్ధాలను, యుద్ధ భారాలను రుద్దుతున్నది. ప్రపంచ ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నది. మనదేశం మీద ట్రంప్ ఆంక్షలు ప్రపంచ,భారత దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. ట్రంప్ చర్యలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సహకారం తోడవటంతో, ఆ చర్యలను ఖండించకుండ, మౌనంగా ఉండటం వల్ల మన దేశం కూడా నష్టపోతున్నది. మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్య వాదంతో అంటకాగుతూ దేశ స్వాతంత్ర్యాన్ని,సార్వభౌమత్వానికి భంగం కల్గిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ రోడ్ కి ట్రంప్ పేరు పెట్టి తన గురు భక్తి చాటుకుంది. బిజెపి బాటలోనే ఈ నిర్ణయం వుండటం అత్యంత ఆక్షేపణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు,అనిల్, నాగరాజు మదు, పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.




# యూరప్‌లో రియల్ మాస్టర్ డిగ్రీ పూర్తిచేసిన ఎమ్మెల్యే తనయుడు

### ఈఎస్ సిపి బిజినెస్ స్కూల్ లో తూడిన నవనీత్ రెడ్డి ప్రతిభ

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 20 (ప్రజా ప్రతిభ)

యూరప్ లోని ప్రఖ్యాత ఈఎస్ సిపి బిజినెస్ స్కూల్‌లో డ్యుయల్ మాస్టర్ డిగ్రీ విజయవంతంగా పూర్తి చేసిన తూడి నవనీత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి తనయుడు నవనీత్ రెడ్డి యూరప్ లోని అత్యంత ప్రతిష్టాత్మక ఉన్నత విద్యా సంస్థలో ఏకకాలంలో డ్యూయల్ మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. ఈ ఎస్ సీపీ బిజినెస్ స్కూల్లో విధ్యనభ్యసించిన ఆయన మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఎంబీఏ ) పట్టాను ఫ్రాన్స్ లో , మాస్టర్ ఆఫ్ సైన్(ఎమ్మెస్సీ ) పట్టాను జర్మనీలో పూర్తి చేశారు. రెండు దేశాల్లోని విద్యా ప్రమాణాలను సమర్థవంతంగా అధిగమిస్తూ ఆయన ఈ ఘనత సాధించారు. ఈనెల 19న ఫ్రాన్స్ లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో నవనీత్ రెడ్డి తల్లిదండ్రులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి –శారద దంపతులు, సోదరుడు మనోజ్ రెడ్డి పాల్గొన్నారు 1819లో స్థాపించబడిన ఈఎస్ సిపి బిజినెస్ స్కూల్ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ బిజినెస్ స్కూళ్లలో ఒకటిగా గుర్తింపు ఉంది. ఇట్లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో డ్యూయల్ మాస్టర్ డిగ్రీ పూర్తి చేయడం ద్వారా నవనీత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో తన విద్యా ప్రతిభను చాటుకున్నారు.ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఆకాంక్ష కలిగిన విద్యార్థులకు నవనీత్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నరు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.




# ఆర్థిక సాయం అందజేత

అడ్డాకుల. జూన్ 20 (ప్రజా ప్రతిభ )

మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన కటిక శంకర్ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు రమేష్ శనివారం కటిక శంకర్ పార్థివ దేహానికి నివాళులర్పించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కందూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కదిరె శ్రీనివాస్ యాదవ్, తిరుపతయ్య, కందూర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు వీరమళ్ళ రమేష్, శంకర్, కోంటి గోపాల్, అంజి పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

## - టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి జూన్ 20, ( ప్రజా ప్రతిభ) ;**

కల్వకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. శని వారం రోజు తుక్కుగూడ లోని ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ కంపెనీలో గత రెండు వారాల క్రితం ఇంటర్వ్యూ కు హాజరైన వారిలో ఉద్యోగాలు సాధించిన నియోజకవర్గంలోని వివిధ మండలాల 9 మంది నిరుద్యోగ యువత జాయినింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత కష్టపడి చదివి, నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రతిష్టాత్మక సంస్థల్లో, కంపెనీలల్లో ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఉద్యోగం సాధించిన యువత ఇతర నిరుద్యోగులకు ఆదర్శంగా నిలవాలని, తమ వృత్తిలో రాణిస్తూ , ఆర్థికంగా బలోపేతం అవుతూ ఉజ్వలమైన భవిష్యత్ నిర్మాణం కోసం అడుగులు వేయాలని ఆకాంక్షించారు. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్‌లు, ఉచిత శిక్షణా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు , అవగాహన కార్యక్రమాలు మరింత మంది యువతకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నిరుద్యోగ యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ , సహకారాల కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని అర్హత ఉన్న నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత మాట్లాడుతూ మా భవిష్యత్ గురించి ఆలోచిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మాకు తోడ్పాటునందిస్తున్నందుకు ,ఇంత మంచి అవకాశం కల్పించినందుకు ఎల్లవేళలా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు , ఐక్యత పౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఆర్.సి.సి తూరల ఏర్పాటును పర్యవేక్షించిన సర్పంచ్ పగడాల



**దమ్మపేట, జూన్ 20, (ప్రజా ప్రతిభ):**

దమ్మపేట గ్రామపంచాయతీ 9 వ వార్డు కొత్తపేటలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు భవాని కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు జంక్షన్ల వద్ద మురుగునీరు, వర్షాకాలం దృష్ట్యా వరద నీరు వెళ్లడానికి ఆర్.సి.సి పైపులను జెసిబి సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటి చేసుకుంటూ, పంచాయతీ పరిధిలో ముఖ్యంగా మౌలిక వసతులు రోడ్డు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యల పై పాలకవర్గ సభ్యులు అయిన మేము అందరమూ నిరంతరం కృషి చేస్తున్నాము అని తెలియజేశారు. కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, దారా రాము పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగరావుపల్లి గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం

## వేసవికాల సెలవుల అనంతరం ప్రైమరీ స్కూల్ ని పునః ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి జూన్ 20 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరుతూ లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతంకై ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం వహించాలని వారు కొనియాడారు. అనంతరం వేసవికాల సెలవులు ముగించుకొని 1వ తరగతి లో చేరిన విద్యార్థినీ విద్యార్థులకు అక్షర బ్యాసాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి డూప్యూటీ సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డీ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ప్రసన్న శ్రీ మేడం ఆనంద్ రావు సార్ వార్డ్ సభ్యులు రాజమౌని భాగ్య మల్లేమోగ్గాలా శ్రీజ చింతలపల్లి సురేందర్ రెడ్డీ బొచ్చుపల్లి శేఖర్ అంగన్వాడీ టీచర్స్ భారతి రత్నమ్మ సాత్విక మరియు మహిళ సంఘం జరిగింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంఫాదర్స్ డే వేడుకలు



**మధిర, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

మధిర మండలంలోని శ్రీ చైతన్య పాటశాలలో నేడు ఘనంగా ఫాదర్స్ డే వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల నాన్నలు పాఠశాల కి విచ్చేసి విద్యార్థుల కళ్ళలో ఆనందాన్ని నింపి కేక్ ను కోసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం భారతి మాట్లాడుతూ పాటశాల ప్రారంబంలో ఇలాంటి వేడుకలను నిర్వహించుకోవటం చాలా ఆనందంగా ఉంది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇన్చార్జిలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉన్నతి శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

## సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి జూన్ 20 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఉన్నతి ఒ శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురాష్కారలు అందజేసి సత్కరించారు అలాగే విద్యార్థుల విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అపారమైన ప్రతిభ ఉందని సరైన ప్రోత్సాహం మరియు అవకాశాలు కల్పిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్య సాధన కోసం చదువుతో పాటు క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారుఈ కార్యక్రమనికి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఎం ఈ ఓ చంప్ల నాయక్, ఫౌండేషన్ సెక్రెటరీ బండి రఘుపతి, ఏ ఎం ఈ డైరెక్టర్ అంజయ్య స్కూల్ హెచ్ఎం ఝాన్సీ మేడం కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణ కాంత్, ఫౌండేషన్ సభ్యులు శ్రీరామ్, రమేష్, యాదగిరి, నితిన్, శివ, మల్లేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





**అడ్డాకుల జూన్ 20 ( ప్రజా ప్రతిభ )**

మండల పరిధిలోని పొన్నకల్లు గ్రామంలో శనివారం నాడు 18 అడుగుల ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాటమే టిఆర్ఎస్ లక్ష్యం!

## తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)జెండా ఆవిష్కరణ.

## అద్భుతంగా జెండాపార్టీ ఆవిష్కరణ మహోత్సవం పండుగలా మారిన పరిసరాలు.

## ప్రజల గుండె చప్పుడుగా టిఆర్ఎస్ పార్టీ

## టిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర ఇంచార్జ్ జి.దామోదర్ గౌడ్

**మదనపురం ప్రతినిధి పాశం దామోదర్ జూన్ 20 ప్రజా ప్రతిభ**

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తూ ప్రతి గ్రామం,ప్రతి వాడలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)పార్టీ దేవరకద్ర ఇంచార్జ్ జి.దామోదర్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం నాడు వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం కేంద్రంలో మార్కెట్ యార్డ్ పక్కన,పార్టీ సరికొత్త చరిత్రకు నాంది పలుకుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవం దేవరకద్ర ఇంచార్జ్ జి.దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు వేలాదిగా తరలిరావడంతో జెండా ఆవిష్కరణ వేదిక జనసంద్రంగా మారింది. పార్టీ అధినేతలు ముఖ్య నేత విప్లవాత్మక నినాదాలు,కార్యకర్తల కోలాహలం మధ్య పార్టీ అధికారిక జెండాను ఆవిష్కరించి,జెండా ఎగురవేసిన అనంతరం కార్యకర్తల హర్షధ్వానాలు, నినాదాల మధ్య ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యకర్తల జయజయధ్వానాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా పార్టీ ఇన్చార్జి దామోదర్ మాట్లాడుతూ…తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా,రాష్ట్ర ప్రజల హక్కుల రక్షణ కోసం,వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం,మరియు రైతుల సంక్షేమం,యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసమే"తెలంగాణ రక్షణ సేన"పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కేవలం అధికారమే ధ్యేయంగా కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడటమే
ప్రతి పేదవాడి హక్కుల కోసం అహర్నిశలూ పోరాడేందుకే ఈ సేన పుట్టిందని అన్నారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని,ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని కార్యకర్తలందరూ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ అద్భుతమైన జెండా ఆవిష్కరణ మహోత్సవంలో పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి వెంకట రామమూర్తి,మహబూబ్నగర్ ఇన్చార్జ్
ప్రభాకర్,వనపర్తి జిల్లా ఇన్చార్జ్ కరాటే శీను మరియు నాయకులు మహేందర్ రెడ్డి,కొత్తకోట మండల అధ్యక్షులు విజయ్,స్వామి మరియు మహిళాలు, నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామ పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ



**కోయిలకొండ జూన్ 20 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలోని ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో వింజమూరు గ్రామ సర్పంచ్, వ్యాపారవేత్త కుమ్మరి మణెమ్మ రాములు దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా దేవాలయంలో ఆలయ అర్చకులు డి ఎం రాఘవేంద్రరావు నవదీప్ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్, తహసిల్దార్ రాజా గణేష్ , మండల అభివృద్ధి అధికారి ధనుంజయ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమ్మరి మన్నెమ్మ రాములు మాట్లాడుతూ తన కుమారుడైన నవదీప్ జన్మ వేడుకల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కుమ్మరి మన్నెమ్మ రాములు కోయిలకొండ మండలంలో సామాజిక సేవ చేస్తూ ప్రజల మన్ననలను పొందడం జరిగింది. ఆపద సమయాలలో ప్రజలను ఆదుకుంటూ ముందుకు సాగుతున్న వింజమూరు గ్రామ సర్పంచ్, వ్యాపారవేత్త కుమ్మరి మణెమ్మ రాములు ఇక ముందు ప్రజాసేవలో మరింతగా పాల్గొనాలని మండలంలోని పలువురు ఆయనను అభినందిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం

**సన్మాన సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకు కృతజ్ఞతలు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్ల శేఖర్**



కోయిలకొండ జూన్ 20 ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు పిట్ల శేఖర్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన కోయిలకొండలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నా సన్మాన సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకు, అభిమానులకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ వారి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తను కలుపుకొని వెళ్లి పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పేట నియోజకవర్గం కుంభం శివకుమార్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. కోయిలకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ ని అభివృద్ధి చేయడమే నా ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 5264 కేసులు పరిష్కారం




మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 20 (ప్రజా ప్రతిభ)

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో మరియు ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి జి కళార్చన గారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ కేసులు 11, క్రిమినల్ కేసులు 1527, ప్రీ లిటిగేషన్ కేసులు 3726 మొత్తం 5264 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ టి కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. అశ్విని, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, డి.ఎస్.పి గిరిబాబు, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది మరియు లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**ఎమ్మార్వో కార్తీక్ కుమార్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 20 (ప్రజా ప్రతిభ) :-

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ. ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని వెల్దండ తహసిల్దార్ బీశ్వ కార్తీక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బూతు లెవెల్ ఆఫీసర్లకు, బి.ఎల్.ఏ లకు సర్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బిఎల్ఓ లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అహ్మద్ అలీ, ఆర్ఐ శంకర్ నాయక్, శిక్షకులు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల బిఎల్వోలు, బిఎల్ఎలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పచ్చదనం పెంచాలి

## "వనమహోత్సవం" లక్ష్యాలను చేరాలి జిల్లా అదనపు కలెక్టర్



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 20(ప్రజా ప్రతిభ)

రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన "వన మహోత్సవం" కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం కొత్తకోట మండలం ఖానాయపల్లి, అమడబాకుల గ్రామపంచాయతీలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలు నర్సరీలను సందర్శించిన అదనపు కలెక్టర్, పాఠశాలల్లో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. పాఠశాలల నిర్వహణ తీరును సమీక్షించి విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదనంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణపై వివరాలు తెలుసుకుని, మొక్కలను నాణ్యతతో పెంచాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దరేవల్లిలో నాగళ్ల చెన్నమ్మ దశదిన కర్మ

## అధిక సంఖ్యలో పాల్గొన్న పలువురు నేతలు, కళాకారులు



జడ్చర్ల ప్రతినిధి జూన్ 20, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పెద్దరేవల్లిలో నాగళ్ళ చెన్నమ్మ దశదిన కర్మ. అధిక సంఖ్యలో పాల్గొన్న పలువురు నేతలు, కళాకారులు. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్ద రేవల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు నాగళ్ళ చెన్నమ్మ దశదిన కర్మ (దినాలు) కార్యక్రమం శనివారం ఆమె స్వగృహం నందు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. రాజాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరిగె యాదయ్య అత్తమ్మ అయిన నాగళ్ళ చెన్నమ్మ ఇటీవలే స్వర్గస్థులైన సంగతి తెలిసిందే. ఈరోజు నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, కళాకారులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరేళ్ళ యాదయ్య, రాజాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరిగె యాదయ్య, అలాగే రాజాపూర్ మండలం జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు కళా శేఖర్ తదితరులు పాల్గొని, చెన్నమ్మ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు.

# సహకార సంఘంలో అందుబాటులో ఎరువులు

**రైతులు ఎరువుల కోసం యాప్ లో నమోదు చేసుకోవాలి**

**సింగిల్ విండోస్ చైర్మన్ గట్లకేశవరెడ్డి**

**కాంగ్రెస్ బ్లాక్ మహిళ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి**



తలకొండపల్లి జూన్ 20 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం పడకల్, వెల్జాల్ గ్రామాల్లోని సహకార సంఘం గోదాంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో అధ్యక్షులు గట్ల కేశవ రెడ్డి తెలిపారు. పడకల్, వెల్జాల్ ను ఎరువుల యాప్ లో నమోదు చేసే ప్రక్రియను కేశవ రెడ్డి ప్రారంభించారు. ఎరువుల యాప్ లో బుక్ చేసుకున్న రైతులకు సహకార సంఘం ఎరువులు, 20:20:20, యూరియా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎరువులు కావలిసిన రైతులు యాప్ లో నమోదు చేసుకోవాలని గట్ల కేశవ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, ఏఈఓ త్రైలోక్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచి కుమ్మరి శంకర్, సీఈఓ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ సర్పంచి శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, రైతులు జగ్గారెడ్డి, చెన్నయ్య, దాసు, అమృత లింగం, శేఖర్, రాములు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చే కష్టాలు తెచ్చే మార్పు అంటే ఇదేనా???

**గ్రామాన్ని కాపాడుతాడని సర్పంచిగా ఎన్నుకుంటే**

**మాకు కాలయముడిగా మారిన మిడ్జిల్ గ్రామ సర్పంచ్.ఎడ్ల శంకర్**

**బతుకు దెరువు కొరకు ఉన్న డబ్బాలు తొలగిస్తున్నారు**

**పాలకులకు బానిసగా మారిన పంచాయతీ సెక్రెటరీ సాయన్న**

**సెక్రెటరీ ట్రాన్స్ఫర్స్ కాకుండా రాజకీయంగా మిడ్జిలోనే ఉన్నారు**

**ప్రముఖుల విగ్రహాలు కోసం డబ్బాలను తొలగిస్తాం.గ్రామ సర్పంచ్**





జడ్చర్ల ప్రతినిధి జూన్ 20, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలో బతుకు దెరువు కొరకు డబ్బాలను పెట్టుకొని ఆ జీవనోపాధి చేసుకుంటున్న ప్రజలకు గ్రామ సర్పంచి ఎడ్ల శంకర్, పంచాయతీ సెక్రటరీ సాయన్న కలిసి డబ్బులను తొలగిస్తామని తెలపడం జరిగింది. గతంలో కూడా మిడ్జిల్ నుంచి కొత్తూరు వెళ్లే రహదారిలో డబ్బాలు ఉన్నాయి. అప్పుడున్న అధికారులు సర్పంచి తొలగించి పోస్ట్ ఆఫీస్ ఆవరణలో, కరెంట్ ఆఫీస్ పాల్గొనున్న జాతీయ రహదారిపై మండల ప్రజలు జీవనోపాధి కొరకు డబ్బాలను నిర్మించుకోవడం జరిగింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలని పట్టించుకోని వారికి ఏ కష్టం రాకుండా చూడాల్సిన గ్రామ సర్పంచ్ మా పాలిట శాపంగా మారారని డబ్బాలు పెట్టుకొని బ్రతుకుతున్న వారంతా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రెటరీ ఇద్దరు గ్రామ అభివృద్ధికి పాటు పడాలి కానీ మా పాలిట కాలయముడు గా మారారని బ్రతుకుతెరువుకు డబ్బాలు పెట్టుకున్న వారంతా తెలపడం జరిగింది. అయితే ఇక్కడ వెంచర్లో అంటే 10 శాతం గ్రామ పంచాయతీకి కేటాయించని వెంచర్లో గ్రామపంచాయతీకి కేటాయిస్తా అన్న స్థలాల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వ్యక్తులపైన ఎలాంటి చర్యలు లేవు. గ్రామ సెక్రెటరీకి ఇలాంటివి ఏవి కంటికి ఎందుకు కనపడట్లేదుగ్రామ సర్పంచ్కి ఇలాంటివి అస్సలు తెలియకుండానే జరుగుతున్నాయాదపంచాయతీ సెక్రెటరీ అందర్నీ ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు స్థాన చలనం చేస్తున్న సమయంలో రాజకీయంగా మిడ్జిల్ పంచాయతీ సెక్రెటరీ సాయన్న మిడ్జిల్ మండల కేంద్రంలో మర్రిచెట్టు లాగా నాటకపోయి అవినీతి కుంభకోణం లో తేలుతున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాయన్న,ఇక్కడ అధికారులు వివిధ శాఖల్లో ఉన్న వారంతా స్థాన చలనం చేసుకోకుండా ఉండడానికి ముఖ్య కారణం మిడ్జిల్ మండల కేంద్రంలో అధిక అక్రమ సంపాదన కారణం అంటూ మండల ప్రజలు తెలుపుతున్నారు. కాంగ్రెస్ వచ్చే కష్టాలు తెచ్చే మార్పు అంటే ఇదేనా గ్రామాన్ని కాపాడాల్సిన సర్పంచ్ ఏడ్ల శంకర్ మాకు కాల యముడిగా మారారు. బ్రతుకుతెరువు కొరకు డబ్బాలను పెట్టుకొని జీవన ఉపాధి చేసుకుంటున్నా మమ్మల్ని అకస్మాత్తుగా వెళ్ళమంటే ఎక్కడికి వెళ్లాలని బోరున విలపించారు. పాలకులతో కలిసి వారికి అండదండలుగా ఉంటూ పాలకులకు బానిసగా మారిన పంచాయతీ సెక్రెటరీ సాయన్న,ఇలాంటి అధికారుల పైన గ్రామ సర్పంచ్ పైన తక్షణమే జిల్లా అధికారులు స్పందించి వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని డబ్బాలు పెట్టుకున్న వారంతా పత్రిక రూపకంగా తెలిపారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 20 లక్షల

# ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 20 (ప్రజా ప్రతిభ) :-




సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతుల కలలను సాకారం చేస్తాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రాజెక్టు పనులు వేగవంతంనాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశంభూసేకరణ పెండింగ్ అంశాలపై సమగ్ర చర్చభూ యజమానులకు న్యాయం చేస్తూ పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశంపాలమూరు జిల్లాను కరువు, వలసల ప్రాంతం నుంచి సస్యశ్యామల ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంఈ నెల 3, 4 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టుల పరిశీలన పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టుల పూర్తి ద్వారా కొత్త చరిత్రప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశంభూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తగ్గనున్నాయికల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 4.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యం ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారానే నీటి ఎత్తిపోతలు జరుగుతున్నాయని మంత్రి వ్యాఖ్యఎల్లూరు నుంచి నీటి తరలింపు, మోటార్ల ఆధునీకరణకు ప్రణాళిక సిద్ధంరైతులకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాంసాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలుపాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని ఎంపీ డాక్టర్ మల్లు రవి ధీమాపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణకు రూ.650 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వంభూసేకరణ ప్రక్రియ వేగవంతమవుతోందని ఎంపీ వెల్లడిరైతులకు న్యాయం, ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందిసాగునీటి ప్రాజెక్టులు రైతుల భవిష్యత్తును మార్చే మహత్తర కార్యక్రమాలుప్రాజెక్టుల పూర్తి ద్వారా వ్యవసాయోత్పత్తి పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంవలసలు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని ప్రజాప్రతినిధుల అభిప్రాయంపాలమూరును సస్యశ్యామల జిల్లాగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం త్వరలోనే ఫలితాలు ఇస్తుంది.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలి..

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి బి.ఆర్.ఎస్.వి డిమాండ్

తొర్రూర్, రూరల్, జూన్ 20, (ప్రజా ప్రతిభ ):



తొర్రూర్ పాలకుర్తి నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చుతున్నాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బిఆర్ఎస్ వి) నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలకు మంచి విద్య అందించాలని ఆశపడుతుంటే, ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచి వారిని ఆర్థికంగా నిలువునా ముంచుతున్నాయని పేర్కొన్నారు.భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు గెలు శ్రీనివాస్ సూచనల మేరకు, పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పోశాల పవన్ గౌడ్ ఆదేశానుసారం.. బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగ నాయకులు శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కి వినతిపత్రం సమర్పించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు కిన్నెర ముఖేష్ ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి నాయకులు కిన్నెర ముఖేష్ మాట్లాడుతూ... విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, కానీ ప్రస్తుతం కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, క్రీడా మైదానాలు వంటి కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు నరకం చూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్య అందేలా అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే కల్పించాలి."కిన్నెర ముఖేష్, బిఆర్ఎస్ వి నాయకులుఅధికారులకుహెచ్చరికప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణతో పాటు, ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే.. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి నాయకులు అంజయ్య, కుమార్, అసేన్, సంపత్, రాజీవ్, కౌశిక్, వినయ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలు వీడకుంటే మరో ఉద్యమం తప్పదు

## బీఆర్ఎస్ హెచ్చరిక

తొర్రూర్, రూరల్, జూన్ 20, ( ప్రజా ప్రతిభ):

రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం తొర్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, టౌన్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రైతుల పాలిట మరణశాసనం..కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కోటా వరకు మాత్రమే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతులకు మరణశాసనం వంటిదని నాయకులు మండిపడ్డారు. ఇప్పటికే వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకులను ఛిద్రము చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇప్పుడు రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని విమర్శించారు. పదేళ్ల పాటు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించిన తెలంగాణ రైతులను మళ్లీ సమైక్య రాష్ట్రం నాటి దుస్థితిలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు."2021లో రైతు దీక్ష సందర్భంగా అన్ని పంటలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారు? కేంద్రం లక్ష్యంగా పెట్టిన మేరకే పంటలు కొనుగోలు చేస్తే ఇక రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు?" అని వారు నిలదీశారు.కేసీఆర్ హయాంలో వ్యవసాయ విప్లవం..తెలంగాణ ఉద్యమానికి రైతుల కష్టాలు, కన్నీళ్లే ప్రధాన కారణమని గుర్తు చేస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులు వివరించారుమిషన్ కాకతీయ 45 వేల చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలను పెంచారు.కాళేశ్వరం ప్రాజెక్టు 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు.ఆర్థిక భరోసారైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం, రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు ధీమా కల్పించారు.రాష్ట్రవ్యాప్త పోరాటానికి సైరన్..రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులను మోసం చేసే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయకపోతే, రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా మరో భారీ ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. 70 లక్షల మంది రైతులు, 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాట సైరన్ మోగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల మరియు టౌన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సబ్ జైలు, ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి

మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).



మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి శనివారం స్థానిక సబ్ జైల్ బాలల సదనము (బాలుర ) లను తనిఖీ చేశారు.మొదటగా సబ్ జైలును సందర్శించి, అక్కడి బ్యారెక్స్ వంటగది పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. జైలు అధికారులతో మాట్లాడి ఖైదీల ఆరోగ్యం, వారికి అందుతున్న ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.వంటగది పరిసరాలను చూసి, అక్కడ ఎల్లప్పుడూ పూర్తి పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి ,అక్కడ ఆశ్రయం పొందుతున్న పిల్లల స్థితిగతులను, సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.పిల్లల వంటశాలను కూడా పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు.సదనములోని పిల్లలోని హస్తకళ నైపుణ్యాన్ని తిలకించారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను,వారి ప్రతిభను చూసి శిక్షకులను అభినందించారు.వసతి గృహంలో పిల్లలు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ వారి నడవడికను సెక్రటరీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే క్రమశిక్షణతో చదువుకుని,భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని పిల్లలకు పిలుపునిచ్చారు.

# పట్టణంలో హోటల్ రెస్టారెంట్లను తనిఖీ చేసిన

## ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి.

## మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్.




మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనర్ వినోద్ కుమార్ అన్నారు.మహబూబాబాద్ పట్టణంలో శనివారం కమీషనర్ పలు హోటళ్లను, రెస్టారెంట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటల్స్, రెస్టారెంట్లు మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని,కుళ్లిపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉంచకూడదని,ప్లాస్టిక్ నిషేధాన్నిపాటించాలని అలాగే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని ఈ నిబంధనలు అతిక్రమిస్తే భారీగా జరిమానాలు విధించి హోటళ్లను సీజ్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఆర్ఐ కలరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు ఉన్నారు.

# మెడికల్ అండ్ సర్జికల్ షాప్ యజమాలతో సమావేశం

## మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్




మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోమెడికల్ అండ్ సర్జికల్ షాపు యజమానులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ వినోద్ కుమార్ .ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ మెడికల్ షాపులలో పరిశుభ్రత పాటించాలని,మెడిసిన్ అయిపోయిన ఖాళీ డబ్బాలు,అయిపోయిన గ్లూకోజ్ డబ్బాలు బయట వేయకుండా మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని, డస్ట్ బిన్లు మెయింటెయిన్ చేయాలని,ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని, ప్రతి షాపుతప్పనిసరిగా వ్యాపార లైసెన్సులు కలిగి ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో సమావేశం

## మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్





మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్స్ యజమానులతో సమావేశం నిర్వహించి మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్,కమీషనర్ వినోద్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్లలో గల వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, క్లోరిన్ మెయింటెన్ చెయ్యాలని ఆక్సిజన్ లెవల్స్ మెయింటెన్ చేయాలని అలాగే వాటర్ టర్బిడిటీ మెయింటెన్ చేయాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ శాంపిల్స్ పరీక్ష చేయించాలని ఐఎస్ఓ నిబంధలను అన్నింటినీ పాటించాలని అలాగే ప్రతీ ఒక్కరూ ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి

**పెండింగ్ రైతు భరోసా నిధులు విడుదల చేయాలి.**

**నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి.**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా.**



మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి అని, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు విడుదల చేయాలి అని, నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలి అని, కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు అందకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు అవకాశం ఉంటుందిఅని ,కల్తీ,నాసిరకం విత్తనాలు పంపిణీ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంట కాలువలు మరమ్మతులు లేక చివరి భూములకు సాగునీరు ప్రవహించే అవకాశం లేకుండా పోయింది అని పంట కాలువలు మరమ్మతులు చేయాలి అని అన్నారు. రబి సీజన్లో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న రైతులకు పెండింగ్ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కరువు పరిస్థితులు రాబోతున్నట్టు తెలుస్తుందని అందుకోసం ప్రభుత్వం తక్షణ స్పందించి యాక్షన్ ప్లాన్ రూపొందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, ఆకుల రాజు, భానోత్ వెంకన్న, మాలోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల అసమర్ధ విధానాల వలనే ధరల పెరుగుదల

**కార్పొరేట్ శక్తులకు దాసోహమై సామాన్యులపై భారం.**

**బి విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి.**



మహబూబాబాద్/మరిపెడ జూన్ 20 (ప్రజా ప్రతిభ)

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దాసోహమై సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నారని జిల్లా కార్యదర్శి విజయ సారధి ఆగ్రహం వ్యక్తం చేశారు .సిపిఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన విజయసారధి మాట్లాడుతూదళారీగా మారిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేలకోట్లు దోచిపెడుతూ,అన్ని రకాల వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడిపై మోయలేని భారం వేస్తూ మాటల గారిడితో పాలన సాగించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలకు అలవాటుగా మారిందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన ఆసరా పెన్షన్ లను, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలిని డిమాండ్ చేశారు .గత ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు వందలాది పడావు పడ్డాయాని వాటిని వెంటనే అర్హులైన పేదలకు పంచాలని కోరారు ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, మల్లేపాక యాకన్న, నారాయణ,పి వెంకన్న, వీరన్న, యం వెంకన్న, పి రమేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బాధితులకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు, ఆర్థిక సహాయం అందించాలి

**సిపిఐ డిమాండ్.**

**సందర్శిస్తున్న సిపిఐ నాయకులు**

**బాధితులతో కలిసి తహసిల్దార్ కు వినతిపత్రం.**

**సమర్పించిన సిపిఐ మండల సమితి.**

మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).



మహబూబాబాద్ లో నిన్న రాత్రి గార్ల మండల కేంద్రంలో కురిసిన భారీ గాలి వానకు ఇండ్ల పైకప్పులు కూలిపోయి,నిరాశ్రయులైన పేద కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ప్రభుత్వం వారిని తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ పేద ప్రజల పట్ల ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. బాధితులకు కనీస నీడ కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా సర్వస్వం కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేసి శాశ్వత నివాసం కల్పించాలని అన్నారు. ప్రస్తుతం వారికి కొద్దిగా ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న సహాయ కార్యదర్శి రాగం రమేష్,భూక్యా హరి నాయక్, సింగు రమేష్, బాదం రాజేష్, పొన్నం వెంకటేశ్వర్లు, బాధితులు బాదం రమ భర్త రాము, భయ్యి సంధ్య భర్త శంకర్ తదితలు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల మార్కెట్ ఏర్పాటు

**రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల విస్తీర్ణం.**

**ప్రతి ఖాలీస్థలంలో పురుగుల మందులు లేని ప్రకృతి వ్యవసాయ కూరగాయలను పండించుకుందాం.**

**కలెక్టర్ స్నేహ శబరిష్.**







మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ స్వయం సహాయక సంఘాల ద్వారా పంట మార్పిడి చేసి 50 ఎకరాల్లో కూరగాయలు ఆయిల్ పామ్ పండ్లు పూలు మునగ మల్బరీ తేనె టీగల పెంపకం పుట్టగొడుగుల పెంపకం కూరగాయల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం, గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు,జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల మార్కెట్లు ఏర్పాటు జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న కూరగాయలవిస్తీర్ణం. మనము రోజు వారీగా తినే కూరగాయలను ఆయిల్ పామ్ పండ్ల తోటలలో అంతర పంటలుగా డాబాల మీద పెరటిలో ఇంటిముందు పొలం గట్ల మీద, ప్రతి ఖాళీ స్థలంలో నాణ్యమైన ఎలాంటి పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయం ద్వారా మనకూరగాయలను మనమే పండించుకుందాం శనివారం కలెక్టర్ ం జిల్లా మెజిస్ట్రేట్,మహబూబాబాద్ స్నేహ శబరీష్ ఆదేశాల ప్రకారం కురవిమండలంలోని నేరడ, మచ్యతండా, బాల్యతండా లకు సంబందించిన రైతు ఉత్పత్తి కంపనీ లకు ప్రతీ ఒక్క స్వయం సహాయక సంఘం ద్వారా 50 ఎకరాలలో పంట మార్పిడి చేపట్టాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయం,మహబూబాబాద్ నందు ం కేససముద్రం మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సాధారణ సర్వసభ్య సమావేశములలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. మారుతున్న వాతావరణ పరిస్తితులలో టమోటా, వంగ, పచ్చి మిరప,దోస, బీర,సొర, గోరు చిక్కుడు, బెండ, ఆకు కూరలు, మునగ మరియు షేడ్ నెట్స్ క్రింద టమాట, కీర మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని రైతులకు తెలిపినారు. రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న తేనెటీగల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం మొదలైనవి చేపట్టాలని తెలిపినారు. కూరగాయల సాగులో నూతన, ఆధునిక పద్ధతులు పాటించుట, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి. సాగు-షేడ్ నెట్ లలో, ట్రెల్లిస్, ఎగబాకించే పద్ధతి, పందిరి సాగు మొదలైన నూతన ఆధునిక పద్ధతులు. రైతులు నిత్యం ఆదాయం ఇచ్చే కూరగాయల పంటల సాగు వైపు మరలాలి.

జిల్లాలో 5 వేల ఎకరాల పై చిలుకులో కూరగాయల సాగు చేస్తున్నారు. రైతులు కూరగాయల సాగుకు పలు రాయితీలు ఎకరానికి రూ. 2100/- అంతర పంటల సాగుకు,కూరగాయల శాశ్వత పందిరి నిర్మాణానికి ఎకరానికి లక్ష రూపాయల రాయితీ,ఎకరానికి రూ. 10,000/- కూరగాయల నారు మొక్కల సరఫరా మరియు కూరగాయల చిరు సంచుల పంపిణీ వంటి పలు రాయితీ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి క కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, ఉద్యాన శాఖ అధికారి ఆర్. శాంతి ప్రియ, కురవి డి ఆర్ డి ఏ సహాయ ప్రాజెక్టు మేనేజర్ దుర్గా, సీఈవో ప్రసాద్ లు తదితరు లు పాల్గొన్నారు.

# అన్నదాతలను అనాధలుగా మార్చే నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు

**బోనస్ ఇస్తానని బోగస్ విధానాలు.**

**రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన.**

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.**



మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి నిర్వహించిన మీడియాసమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో రాజరిక పాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలను అనాధలుగా మార్చే నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయమని రైతులకు చెప్పడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రైతు సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి సమర్థవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు. పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు బోగస్‌గా మారాయని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువులను పునరుద్ధరించామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించామని తెలిపారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా దక్షిణ తెలంగాణకు సాగునీటి ప్రయోజనం చేకూరిందన్నారు. అదేవిధంగా రైతు బంధు పథకం ద్వారా 11 విడతల్లో రూ. 72 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, రైతు రుణమాఫీ కోసం రూ. 29 వేల కోట్లు, రైతు బీమా కోసం రూ. 6,800 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల రైతు బీమా అమలు చేశామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, సీనియర్ నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, అశోక్ నాయక్,ఆవుల వెంకన్న,షరీఫ్, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 2771 కేసుల పరిష్కారం

మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ ఇన్చార్జ్ జిల్లా జడ్జి ఎం.ఆర్. సునీత ఆదేశాల మేరకు శనివారం మహబూబాబాద్ కోర్టులలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 2771 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి లోక్ అదాలత్ ను ప్రారంభించారు. మొదటగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకి సంబంధించి 2017లో దాఖలైన ఒక సివిల్ వివాదాన్ని రాజీ మార్గంలో న్యాయమూర్తి పరిష్కరించి లోక్ అదాలత్ అవార్డును జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని డబ్బుని ఆదా చేసుకోవడంతో పాటు సమాజంలో శాంతి సామరస్యాలు నిలదొక్కుకుంటాయన్నారు. సివిల్ కేసులో లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే అందులో ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని ఇందుకు న్యాయవాదులు తగిన సహకారం అందిస్తారన్నారు. అనంతరం వివిధ కోర్టులలో అదాలత్ లు నిర్వహించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి 94 కేసులు,అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ కృష్ణ తేజ 206 కేసులు, రెండవ శ్రేణి మేజిస్ట్రేట్ రవికుమార్ 2078 పెట్టి కేసులు లోక్ అదాలత్ లో రాజీమార్గంలో పరిష్కరించారు. ఇతర సివిల్ కేసులు 10 పరిస్కారమయ్యాయి. ప్రభుత్వ న్యాయవాదు లు టి. నగేష్ కుమార్, ఏ. శ్రీనివాస్, జి. సునీత లు పాల్గొన్నారు. న్యాయవాదులు జి. కమల్ కుమార్, ఎన్. శృతి, కే. మౌనిక, వి. సుభాష్, టి. సైదులు లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు. తొర్రురు లో జరిగిన జాతీయ లోక్ అదాలకు లో 383 కేసులు పరిష్కారమయ్యాయి.



# బయ్యారం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత స్థాయి పర్యటన





బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 20.

బయ్యారం మండలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ విస్తృతంగా పర్యటించారు.మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పిల్లలతో స్వయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, స్నాక్స్ అందించాలని,పిల్లలకు అర్థమయ్యే రీతిలో డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధనలు అందించాలని,బడిబాట కార్యక్రమానికి మరింత అవగాహన కల్పించి తద్వారా నమోదు శాతం పెంచేందుకు అన్ని విద్యాసంస్థల సిబ్బంది కృషి చేయాలని సూచించారు, మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది, కిందిస్థాయి ఉద్యోగులకు కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు, ప్రతి ఒక్కరికి టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్ అందించాలని,ఇంగ్లీషులో ప్రావిణ్యం పొందడం కోసం ఉపాధ్యాయులు ఇంగ్లీషులోనే పిల్లలకు విద్యబోధన చెయ్యాలన్నారు.ఉపాధ్యాయులు విద్య బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించాలని,కోడిగుడ్లు, బాలామృతం కలిగిన నాణ్యమైన పదార్థాలను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, బయ్యారం తహసిల్దార్ నాగరాజు,ఎంపిడిఓ దీపిక,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,యస్ఐ ప్రశాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని మంత్రిని కలిసిన కొత్తపేట సర్పంచ్

-ఎమ్మెల్యే కోరం కనకయ్య సిఫారసు లేఖ అందజేత.

-ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన మంత్రి.

-గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలు నెరవేరే దిశగా కీలక అడుగు.

బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 20.

బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి గంధంపల్లి గ్రామంలోని పురాతన శ్రీ కోదండరామాలయ పునర్నిర్మాణనికి రూ.50 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సిఫారసు లేఖను మంత్రికీ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంత్రితో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు కేంద్ర బిందువుగా నిలుస్తోందని,ప్రస్తుతం ఆలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణం అత్యవసరంగా మారిందని,భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కోసం నిధులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందిస్తూ గంధంపల్లి శ్రీ కోదండరామాలయం అభివృద్ధి కోసం నిధుల మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.ఆలయ పునర్నిర్మాణానికి సిఫారసు లేఖ అందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకీ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తమ వినతిని సానుకూలంగా స్వీకరించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన మంత్రి కొండా సురేఖకి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండా యువసేన రాష్ట్ర అధ్యక్షులు అనిల్,వార్డు సభ్యులు భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ మహా శక్తి సభను విజయవంతం చేయండి

## మాదిగ మహా శక్తి డిమాండ్స్.

## మోత్కుపల్లి నరసింహులు, మాజీ మంత్రి.



మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

78 సంవత్సరాలుగా రాజకీయంగా ఆర్థికంగా కోల్పోతున్న హక్కుల కోసమే మాదిగ మహాశక్తి ఆవిర్భవించింది. మోత్కుపల్లి నర్సింహులు మాజీ మంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్రామ్ జయంతి తేది. 05-04-2026 రోజున బషీర్బాగ్ లో జెండా ఆవిష్కరించి లక్షలాది మంది కార్యకర్తలతో ఊరేగింపు నిర్వహించగా,ప్రస్తుత పరిస్థితులలో మాదిగలకు ఏవిధంగా అన్యాయం జరుగుతుందో కార్యకర్తలకు పార్టీల స్వీయకుల సమక్షంలో ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3 యం.పి. లు మరియు



రాజ్యసభ సీటుని 70 లక్షలు ఉన్న మాదిగలలో ఎవ్వరికి ఇవ్వక పోవడం అనేది యాదృచ్ఛికంగా జరిగిందా.... కుట్ర జేసింద్రా... ఈ అంశాలను రాష్ట్ర మాదిగ ప్రజానికానికి తెలియజేసే ప్రయత్నంలో భాగంగా వరంగల్లో, పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాలో వేలాది మాదిగ యువ కార్యకర్తలతో ప్రదర్శన సభలు నిర్వహించడమైనది.రాజకీయ వివక్షతకు గురికాబడుతున్న మాదిగ యువతలో ఉప్పెనలా కదిలి వస్తుంది.అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పట్టణంలో తేది: 29.06,2026 నాడు మాదిగ మహాశక్తి ప్రదర్శన జరగబోతుంది. ఇందులో ఇతర సామాజిక బి.సి. వర్గాలు ఈ మాదిగ మహాశక్తి కార్యకర్తలకు మద్దతుగా వేల సంఖ్యలో పాల్గొనబోతున్నారు. మాదిగలకు పార్టీలతో సంబంధం కాకుండా మాదిగ జాతినే ఏకీకరణ చేసే ప్రయత్నంలో మోత్కుపల్లి నర్సింహులు వివిధ పార్టీలలో ఉన్న మాదిగలను మాదిగ కుల సంఘాల అన్నింటిని కూడా ఈ మాదిగ మహాశక్తి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.రండీ కదిలి రండి మాదిగ యువతీ,యువకుల్లారా విద్యార్థి, మేధావులారా, కార్మిక, కర్షకుల్లారా !!అందరం ఒక్కటవుదాం... హక్కులను సాధించుకుందాం.మోత్కుపల్లి నర్సింహులు నాయకత్వంలో,

మాదిగ మహాశక్తి డిమాండ్స్!

1) జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ, శాసన మండలి సభలలో మాదిగలకు తగిన సీట్లను కెటాయించాలి.

2) మాదిగ స్త్రీలకు కూడా రాజకీయ చట్ట సభలలో తగిన ప్రాధాన్యతను ఇవ్వాలి. జనాభా దామాషా ప్రకారం చేయూతను ఇచ్చి మహిళలకు ప్రాధాన్యతను కల్పించాలి.

3) వర్గీకరణ సాధన కొరకు అమరులైన కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

4) మాదిగ అమర వీరుల స్థూపం ఏర్పాటు చేయాలి.

5) ఎం ఆర్ పి ఎస్ ఉద్యమ కారులపై పెట్టిన పోలీసు కేసులు అన్నింటినీ ఎత్తి వేయాలి.

6) హైదరాబాద్లో మాదిగ భవనము 10 ఎకరాలలో నిర్మించాలి.

7) మాదిగ ఉద్యోగస్థులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.38 మాదిగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ భృతి ఉపాధిని కల్పించాలి.

(59) అన్ని కోర్టుల్లో

ఏ. జె. పి., జి పి పి పి నియామకాల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. దళిత యువన్యాయవాదులకు స్టైపెండ్ 3 వేల నుండి 5 నేలకు పెంచాలి. బుక్ ఫండ్ ఇవ్వాలి.మాదిగ మహా శక్తి రాష్ట్ర నాయకులు పల్లెల వీరాస్వామివశపాక నరసింహ పార్నంది రామయ్య సోమరాపువీరాస్వామి జెల్లే శ్రీనివాస్ గణిపాక స్వామి రఘనపు కుమార్ సంఘాల స్వామి చిలుముల్ల స్వామి బోరగాళ్ల దుర్గారావు ఎలుకపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.29. 06.2026నజరిగే మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయాలనీ పల్లెల వీరాస్వామి విజ్ఞప్తి చేశారు.

## యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

-తహసీల్దార్ నాగరాజు



బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 20.

ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల తహసీల్దార్ నాగరాజు అన్నారు.యోగా ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. శారీరక,మానసిక,రోగ నిరోధకశక్తిని పెంచుకోవడానికి యోగా బాగా ఉపయోగపడుతున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తహసీల్దార్ ఆకాంక్షించారు.

## గంజాయి కేసు నిందితుడు రిమాండ్



మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

జనవరి నెలలో లో రిపోర్ట్ అయిన క్రైమ్ నెంబర్ 8/2026 గంజాయి కేసులో నిందితుడుగా ఉండి పరారీలో ఉన్నటువంటి బోడ వంశీమహబబూబాద్ టౌన్ లోని హనుమాన్ టెంపుల్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా రూరల్ సీఐ ఉత్తరువు మేరకు ఎస్సై రవికిరణ్ మరియు తన సిబ్బంది పిఎస్,ఎస్ బాలరాజు సొమ్మళు ్యరాజు ,తో వెళ్లి అతని అదుపులోకి తీసుకొని శనివారం పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి రిమాండ్ కు తరలించినది బోడో వంశీ గంజాయిని అరకు నుండి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని వచ్చి తన తమ్ముడు బోడ కార్తీక మహబూబాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయి తాగే వాళ్లకు గంజి గంజాయి తాగే వారికి గంజాయి అమ్మడం ట్రాన్స్పోర్ట్ చేయడం చేసేవారని తెలిపినాడు బోడ కార్తీక్ పరారీలో ఉండగా బోడ వంశీని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన రూరల్ సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 2771 కేసుల పరిష్కారం




మహబూబాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ ఇన్చార్జ్ జిల్లా జడ్జి ఎం.ఆర్. సునీత ఆదేశాల మేరకు శనివారం మహబూబాబాద్ కోర్టులలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 2771 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి లోక్ అదాలత్ ను ప్రారంభించారు.మొదటగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకి సంబంధించి 2017లో దాఖలైన ఒక సివిల్ వివాదాన్ని రాజీ మార్గంలో న్యాయమూర్తి పరిష్కరించి లోక్ అదాలత్ అవార్డును జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని డబ్బుని ఆదా చేసుకోవడంతో పాటు సమాజంలో శాంతి సామరస్యాలు నిలదొక్కుకుంటాయన్నారు. సివిల్ కేసులో లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే అందులో ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని ఇందుకు న్యాయవాదులు తగిన సహకారం అందిస్తారన్నారు.అనంతరం వివిధ కోర్టులలో అదాలత్ లు నిర్వహించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి 94 కేసులు,అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ కృష్ణ తేజ 206 కేసులు, రెండవ శ్రేణి మేజిస్ట్రేట్ రవికుమార్ 2078 పెట్టి కేసులు లోక్ అదాలత్ లో రాజీమార్గంలో పరిష్కరించారు. ఇతర సివిల్ కేసులు 10 పరిస్కారమయ్యాయి. ప్రభుత్వ న్యాయవాదు లు టి. నగేష్ కుమార్, ఏ. శ్రీనివాస్, జి. సునీత లు పాల్గొన్నారు. న్యాయవాదులు జి. కమల్ కుమార్, ఎన్. శృతి, కే. మౌనిక, వి. సుభాష్, టి. సైదులు లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు. తొర్రురు లో జరిగిన జాతీయ లోక్ అదాలకు లో 383 కేసులు పరిష్కారమయ్యాయి.

## రాజీవ్ రహదారి విస్తరణ పనులు వేగవంతం

మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి జూన్ 20 ( ప్రజా ప్రతిభ)

సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జయగుతున్నాయి. అందులో భాగంగా తూంకుంటలోని భూ నిర్వాసితులకు గతంలోనే నష్ట పరహారం అందించగా, వారు కోరిన విధంగా మూడు నెలల గడువు అనంతరం ఎస్డిసిఎల్ వారు తూంకుంటలో సేకరించిన స్థలాన్ని పంచనామ చేసి జూన్ 6వ తేదిన హెచ్ఎండిఎ అధికారులకు అప్పగించారు. శనివారం ఎస్డిసిఎల్ మాలతి ఆధ్వర్యంలో హెచ్ఎండిఎ అధికారులు అక్కడ ఉన్న నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ సర్వేయర్ వినయ్ కుమార్, ఆర్ఐ రాఘవ, హెచ్ఎండిఎ ఎఈ సంపత్ అధికారులు పాల్గొన్నారు.



## పిల్లల బంగారు భవిష్యత్తుకు

# అక్షరాభ్యాసం తొలిమెట్టు

**ముఖ్య అతిథి మేడ్చల్ మల్కాజ్గిరి**

**జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి జూన్ 20 (ప్రజా ప్రతిభ)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ డివిజన్‌లోని సింగాయిపల్లి గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల కోసం అక్షరాభ్యాసం కార్యక్రమం టీచర్ జమున ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,మహమ్మద్ జాఫర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు.విద్య జీవితానికి పునాది అని చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడం ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు పిల్లల మానసిక,శారీరక వికాసానికి తోడ్పడటంతో పాటు ప్రాథమిక విద్యకు బలమైన పునాదిని వేస్తున్నాయని కొనియాడారు.ప్రతి చిన్నారి విద్యావంతుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన నాయకులకు విద్యార్థులకు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపినారు.

## నేర సంఘటన స్థల నిర్వహణలో క్లూస్ టీమ్ ప్రత్యేక శిక్షణా





రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 20,(ప్రజా ప్రతిభ)

నూతన క్రిమినల్ చట్టాల అమలు నేపథ్యంలో శాస్త్రీయ దర్యాప్తు నైపుణ్యాలను పెంపొందించేందుకు పోలీస్ కానిస్టేబుల్ నుండి సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు ఉన్న పోలీసు సిబ్బందికి "నేర సంఘటన స్థల నిర్వహణలో క్లూస్ టీమ్" అంశంపై ఆరు రోజుల ప్రత్యేక సేవా శిక్షణా కోర్సు ప్రారంభమయ్యింది.ఈ శిక్షణలో నేర సంఘటన స్థలాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం, సాక్ష్యాధారాల గుర్తింపు, సేకరణ, సంరక్షణ, ప్యాకింగ్, సీలింగ్, లేబులింగ్ మరియు ఫార్వార్డింగ్ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. భౌతిక, జీవసంబంధ మరియు డిజిటల్ సాక్ష్యాధారాలను సక్రమంగా నిర్వహించడం, వాటి సమగ్రతను కాపాడడం, అలాగే చైన్ ఆఫ్ కస్టడీ నిర్వహణపై శిక్షణ అందించారు.నేర సంఘటన స్థల డాక్యుమెంటేషన్‌కు సంబంధించిన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, శోధన పద్ధతులు మరియు రికార్డుల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. నూతన క్రిమినల్ చట్టాల ప్రకారం తప్పనిసరి అయిన ఆడియో-వీడియో రికార్డింగ్ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలక్ట్రానిక్ రికార్డుల ప్రామాణికత మరియు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.డిజిటల్ సాక్ష్యాధారాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, ఎలక్ట్రానిక్ పరికరాల గుర్తింపు, స్వాధీనం, సాక్ష్యాల భద్రత మరియు డాక్యుమెంటేషన్‌పై ప్రత్యక్ష శిక్షణ అందించారు. క్లూస్ టీమ్ వాహనం మరియు నేర సంఘటన స్థల పరిశీలనలో ఉపయోగించే వివిధ ఫోరెన్సిక్ కిట్లు, పరికరాలు మరియు ఉపకరణాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించి, వాటి వినియోగాన్ని ప్రదర్శనల ద్వారా వివరించారు.వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ఆరు మాక్ క్రైమ్ సీన్ సిమ్యులేషన్ వ్యాయామాలు నిర్వహించబడ్డాయి. అదేవిధంగా బిఎన్ఎస్ఎస్ మరియు బిఎస్ఎచట్టాలకు సంబంధించిన నిబంధనలపై నిర్వహించిన తరగతులు నేర సంఘటన స్థల దర్యాప్తు మరియు సాక్ష్యాధారాల నిర్వహణలో అవసరమైన న్యాయపరమైన అవగాహనను మరింత బలోపేతం చేశాయి. ప్రతిరోజూ నిర్వహించిన మూల్యాంకనాల ద్వారా శిక్షణార్థుల అవగాహనను పరీక్షించి, నేర్చుకున్న అంశాలను మరింత పటిష్టం చేశారు. ఈ కోర్సు ను డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ స్పెషల్ కోర్సు గా తెలంగాణ పోలీస్ అకాడమీ లో నిర్వహిస్తున్నారు.ఈ కోర్సు డైరెక్టర్ గా ధనజ వ్యవహరించారు.క్లోజింగ్ కు ఎడీ నరహరి క్లూస్ టీం ప్రాముఖ్యతను వివరించారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల బంగారు భవిష్యత్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**

**మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో**

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 20 ( ప్రజా ప్రతిభ)





మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దండు లలిత--యాదగిరి దంపతులకు మంజూరైన రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికాగా,శనివారం గృహప్రవేశ వేడుకను ఘనంగా నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ,వార్డు కౌన్సిలర్ కటికల శ్రీవాణి వైద్యనాథ్ హాజరై నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు దండు లలిత యాదగిరి తమ సొంత ఇంటి కల నెరవేరినందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి,డీసీసీఅధ్యక్షుడు,నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కి,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులుగా ఉన్న వారందరికీ కూడా భవిష్యత్తులో ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యం,గృహ నిర్మాణం,సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ పేదల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం ,గుర్రం బస్వా రెడ్డి ,కటికల గోపి ,బండి రవి ,మురళి గౌడ్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రాహుల్ గాంధీతో ప్రత్యేక భేటీ.. జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య**

**.ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ కృషి ఆదర్శనీయం : కడమంచి ముత్తయ్య**

**.ఏఐసీసీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా.. కాంగ్రెస్ అగ్రనేతను కలిసి అభినందించిన ముత్తయ్య**

శంకర్ పల్లి జూన్ 20 (ప్రజా ప్రతిభ/సురేష్ ):

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం చేస్తున్న పోరాటం దేశ యువతకు, కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని ముత్తయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడని అన్నారు.సాధారణ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం నిరంతరం గళమెత్తడం ఆయన నాయకత్వంలోని ప్రత్యేకత అని కొనియాడారు.దేశ వ్యాప్తంగా ప్రజలతో మమేకమవుతూ చేపట్టిన పాదయాత్రలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల్లో కొత్త ఆశలను నింపాయని తెలిపారు.ప్రజల మధ్యకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకునే నాయకత్వ లక్షణం రాహుల్ గాంధీని ఇతర నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ముత్తయ్య పేర్కొన్నారు.దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు భరోసా ఇవ్వడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తీసుకువస్తున్న ఆలోచనలు భవిష్యత్ భారత నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా రాహుల్ గాంధీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు.ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన పాత్ర మరింత విస్తరించాలని, దేశ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా విజయవంతంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



# ఢిల్లీలో రాహుల్ గాంధీతో కప్పెర దుర్గేష్ ప్రత్యేక భేటీ

**.ఏఐసీసీ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు**

**.రాహుల్ గాంధీ సాదాసీదా వ్యక్తిత్వం యువతకు ఆదర్శం : కప్పెర దుర్గేష్**

**.ప్రజల పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నాయకుడు రాహుల్ గాంధీ : దుర్గేష్**



శంకర్ పల్లి జూన్ 20 (ప్రజా ప్రతిభ/సురేష్ ):

భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కప్పెర దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ స్థాయి నాయకుడిని ప్రత్యక్షంగా కలిసి అభినందించడం తనకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించిందని దుర్గేష్ పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ సాదాసీదా జీవనశైలి, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, అణగారిన వర్గాల పట్ల చూపుతున్న చిత్తశుద్ధి తనను ఎంతో ప్రభావితం చేశాయని తెలిపారు.యువత, రైతులు, కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారి హక్కుల కోసం గళమెత్తే నాయకుడిగా రాహుల్ గాంధీ నిలిచారని కొనియాడారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటంలో ఆయన చేస్తున్న కృషి దేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల్లో కొత్త నమ్మకాన్ని కలిగించాయని దుర్గేష్ అభిప్రాయపడ్డారు.సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం వంటి అంశాలపై ఆయన అవలంబిస్తున్న విధానాలు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న నాయకత్వం రాహుల్ గాంధీదేనని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కప్పెర దుర్గేష్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ మండల
# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జీపీఓపై దాడి

## దాడులను ఖండించిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరియు గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ)పై ఈనెల 18న జరిగిన దాడిని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా), రంగారెడ్డి జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది.ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్న అధికారులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని, ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు ముప్పుగా మారడంతో పాటు చట్టబద్ధమైన పరిపాలనకు ఆటంకం కలిగిస్తాయని ట్రెసా పేర్కొంది. ప్రజలకు సేవలందించే క్రమంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై దాడులు జరగడం సహించరానిదని సంఘం అభిప్రాయపడింది.ఈ నేపథ్యంలో సంఘం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌ను తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)రాష్ట్ర జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షుడు ఎస్. జనార్ధన్ రావులు కలిసి కింది అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.1. దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని ట్రెసా డిమాండ్ చేస్తోంది.2. ఫీల్డ్ విధులు నిర్వహించే రెవెన్యూ సిబ్బందికి తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని ట్రెసా ప్రతి నిధులు కోరారు.3. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం



కాకుండా సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు.4. ప్రభుత్వ ఉద్యోగుల గౌరవం, భద్రత మరియు విధి నిర్వహణకు అవసరమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలి.ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రెవెన్యూ సిబ్బందిలో భద్రతా భావనను పెంపొందించాలని ట్రెసా జిల్లా శాఖ కోరింది.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
## శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ

**రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 20,(ప్రజా ప్రతిభ)**

జోనల్ కమిషనర్ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ అధికారులను ఆదేశించారు.శంషాబాద్ సర్కిల్--18 జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కె. చంద్రకళ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలో వివిధ శాఖల పనితీరు, ప్రజా సేవల మెరుగుదల మరియు వర్షాకాల సన్నద్ధతపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించారు:మాన్సూన్ ప్రిపేర్డ్నెస్ & శానిటేషన్‌టౌన్ ప్లానింగ్,ప్రాపర్టీ ట్యాక్స్, రెవెన్యూ,వెటర్నరీ విభాగం,ఇంజినీరింగ్ విభాగం,ఎంటమాలజీ విభాగం,స్ట్రీట్ లైట్స్,అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌అర్బన్ బయోడైవర్సిటీ విభాగాల సమస్యలపై జోనల్ కమిషనర్, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ....ముఖ్యంగా వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఫీల్డ్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె ఆధేశించారు.ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కిష్టప్ప, జాయింట్ కమిషనర్ రాజు, డిప్యూటీ కమిషనర్ శంషాబాద్ సర్కిల్--18 బి. సుమన్ రావు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నిబంధనల అమలుపై చేయకుంటే కఠిన చర్యలు

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీహెచ్. రాజు






**రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 20,(ప్రజా ప్రతిభ)**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పాటించాలని, నియమ నిబంధనలు అమలు చేయకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీహెచ్. రాజు వాహనదారులను హెచ్చరించారు.రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎగ్జిట్-17 వద్ద ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీహెచ్. రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు.రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.అనుమతి లేకుండా అమర్చిన సైరన్లు మరియు హూటర్లు వినియోగిస్తున్న వాహనాల తనిఖీ ఐదు వాహనాలపై పోలీసులు కేసు నమోదు చేశారు.ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం మరియు ఉల్లంఘనలపై హెచ్చరికలు జారీ చేయడం.డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర వాహన పత్రాల ట్రాఫిక్ పోలీసులు పరిశీంచారు.నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ ఫిల్మ్ అమర్చిన 15 వాహనాలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు.ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగించే హై బీమ్ లైట్ల వినియోగిస్తున్న 17 వాహనాలపై ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశాను.గూడ్స్ వాహనాలలో అనుమతించిన పరిమితికి మించి సరుకు (ఓవర్‌లోడింగ్) రవాణా చేస్తున్న 20 వాహనాలపై ఈప్రత్యేక తనిఖీల్లో బాగంగా ట్రాఫిక్ పోలీసులు చట్టపరమైన కేసులు నమోదు చేశారు. అదేవిధంగా సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీహెచ్. రాజు మాట్లాడుతూ.....పాఠశాల బస్సుల డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం కోసమే ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయబడగా, పలువురికి రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనలు చేశారు.ప్రజల ప్రాణ భద్రతే ట్రాఫిక్ పోలీసుల ప్రధాన లక్ష్యం. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, అవసరమైన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని ఆయన తెలిపారు.అనుమతి లేని సైరన్లు, బ్లాక్ ఫిల్మ్, హై బీమ్ లైట్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలన్నారు. అలాగే గూడ్స్ వాహనాలలో ఓవర్‌లోడింగ్ చేయకూడదు. ముఖ్యంగా పాఠశాల బస్సుల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇటువంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## ప్రగతిలో ముందస్తు
# అంతర్జాతీయ యోగా వేడుకలు





**రాయికల్,జూన్ 20 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో శనివారం ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, వ్యాయామాలు చేశారు. కార్యక్రమంలో తాడాసనం, వజ్రాసనం, వృక్షాసనం, త్రికోణాసనం తదితర యోగా ఆసనాలతో పాటు పలు రకాల శారీరక వ్యాయామాలను నిర్వహించారు. యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆసనాలను క్రమబద్ధంగా అభ్యసించి యోగా పట్ల తమ ఆసక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని అన్నారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని పిలుపునిచ్చారు. చేద్దాం యోగా.. పొందుదాం ఆరోగ్యం అనే నినాదాన్ని పిల్లలచే అనిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ బీఎస్పీ నియోజకవర్గ
# అధ్యక్షులుగా జూపాక ఉపసర్పంచ్

**కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ఆదేశాను సారం.**

**బహుజన్ సమాజ్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా వివిధ బాధ్యతలతో పార్టీ బలో పేతానికి కృషి.**

**ఆయన సేవలను గుర్తించి అధిష్ఠానం ఈ పదవి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర.**

**నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులుగా జూపాక గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ జి. నియామకం.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 20, ప్రజా ప్రతిభ.**




కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ఆదేశాను సారం హుజురాబాద్ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులుగా జూపాక గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ జి.నియమితుల య్యారు. బహుజన్ సమాజ్ పార్టీలో కరీంన గర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్య క్షులు గా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీ బలో పేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి అధిష్ఠానం ఈ కీలక పదవిని అప్పగించింది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ప్రస్తుతం మహేందర్ జి జూపాక గ్రామ ఉపసర్పంచ్‌గా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్ప గించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి బహుజన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.

## అనుమతులు లేకుండా తరలిస్తున్న
# ట్రాక్టర్ స్వాధీనం -కేసు నమోదు..

**గన్నేరువరం, జూన్ 20 (ప్రజాప్రతిభ):**

ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై గన్నేరువరం పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులోని మోయతుమ్మద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం జంగపల్లి గ్రామ సమీపంలో పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకుని పరిశీలించగా, అవసరమైన అనుమతి పత్రాలు లేకపోవడం గుర్తించారు. దీంతో వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా గన్నేరువరం ఎస్ఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి వనరులను అక్రమంగా దోచుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమ రవాణా సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.



# సింగరేణిలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

## పాల్గొన్న ఆర్జీ-2 ఎస్ ఓ టు జీఎం రాముడు



రామగుండం జూన్ 20 (ప్రజా ప్రతిభ)

ఆర్జి-2 ఏరియా లో సింగరేణిలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా అనే థీమ్‌తో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆర్జి-2 ఏరియా లో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏరియా అఫిషియేట్ జిఎం మాలోత్ రాముడు మాట్లాడుతూ బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులకు, అధికారులకు శారీరక, మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని అన్నారు. మారుతున్న ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి మనశ్శాంతిని ఇస్తుందని, రోగనిరోధక శక్తిని పెంపొందించి, శారీరక దృఢత్వాన్ని ఇస్తుందని, ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం రోజూ కనీసం 30 నిమిషాలు యోగాకు కేటాయించాలన్నారు. యోగా శిక్షకులు వెంకటేష్ ఆధ్వర్యంలో పలు యోగ ఆసనాలు, ప్రాణాయామం సామూహికంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి ఎన్. వేణుగోపాల్, ఐ.ఇ.డి. చంద్రశేఖర్, ఎఫ్ ఏ వెంకట రామచంద్ర, డిజిఎం సర్వే ఉజ్వల్ బందోపాధ్యాయ, డివై పిఎం శ్రావణ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, ఐటీ మేనేజర్ కుమారి అశ్విని, ఆర్జీ-2 ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాంబశివరావు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నర్సరీ నుండి యూకేజీలలో ఒక సంవత్సరం ఉచిత విద్య

## చైర్మన్ ఈ. నరహరి శర్మ.

## జవహర్ నెహ్రూ విద్య సంస్థల చైర్మన్ ఈశ్వర గారి నరహరి శర్మ



వేములవాడ, ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని జవహర్ నెహ్రూ విద్య సంస్థల చైర్మన్ ఈశ్వర గారి నరహరి శర్మ మాట్లాడుతూ..ఎంతోమంది డాక్టర్లకు, ఇంజనీర్లకు, ఆఫీసర్లకు విద్య నందించిన జవహర్ నెహ్రూ విద్య సంస్థలు ప్రారంభించి నేటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 31 తేదీలోగా అడ్మిషన్ పొందగోరే చిన్నారులకు నర్సరీ, ఎల్ కే జి ,యూకేజీ లలో ఒక సంవత్సరం పాటు పూర్తి ఉచిత విద్యను అందించనున్నట్లు జవహర్ నెహ్రూ విద్యాసంస్థల చైర్మన్ ఈశ్వర గారి నరహరి శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారని, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న జవహర్ నెహూరు విద్యాసంస్థలలో నాణ్యమైన విద్య మరియు క్రమశిక్షణ గల విద్యను అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ నేత.. ప్రొఫెసర్ జయశంకర్ 15వ వర్ధంతి



వేములవాడ ,ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి 15వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారు అని ఆయన భావ జాల వ్యాప్తి, పట్టుదల, త్యాగాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించాయని జయశంకర్ గారు 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లా (నాటి వరంగల్) ఆత్మకూర్ మండలం అక్కంపేటలో జన్మించారని 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి దశలోను తన గలాన్ని వినిపించారని తెలంగాణ ప్రాంతానికి నీటిపారుదల నిధులు ,నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించారని, చిన్న రాష్ట్రాల వల్లనే అభివృద్ధి సాధ్యమని, జయశంకర్ సార్ నమ్మారని కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్గా పనిచేశారని విద్యావేత్తగా ఎంతోమంది విద్యార్థులను భావజాల స్ఫూర్తితో తీర్చిదిద్దారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి రాజకీయ సమానత్వం కోసం పోరాడారని, 2011 జూన్ 21న, తుది శ్వాస విడిచారని తెలంగాణ ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపిత గా ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్ సేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ఆరోగ్యానికి, ఏకాగ్రతకు, ఆనందానికి మార్గం







రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 20,(ప్రజా ప్రతిభ)

తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం జరిగింది. ఆరోగ్యానికి, ఏకాగ్రతకు, ఆనందానికి మార్గం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం తెలంగాణ పోలీస్ అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో భారీ స్థాయిలో యోగ మరియు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ చూచనల మేరకు ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీలు, ట్రైనీ ఎక్సైజ్ ఎస్ఐలు, వివిధ ఇన్-సర్వీస్ కోర్సుల శిక్షణార్థులు, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇండోర్ మరియు ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. యోగ శిక్షకుల ఆధ్వర్యంలో సాధనఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు శ్రీనివాసన్, శ్రావణ్ కుమార్, ప్రియాంక యోగా మరియు ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, వివిధ యోగాసనాలు, శ్వాసాభ్యాసాలు, ధ్యాన విధానాలను అందరితో కలిసి సాధన చేయించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గత 30 సంవత్సరాలుగా యోగా సాధన చేస్తున్న ఆయన యోగా అంశంపై ఒక పుస్తకాన్ని కూడా రచించారు. 30 సంవత్సరాలుగా యోగా సాధనను ఒక్కరోజు కూడా మానలేదు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...తాను గత 30 సంవత్సరాలుగా నిరంతరంగా యోగా సాధన చేస్తున్నానని, తన కుటుంబ సభ్యులను కూడా యోగా సాధకులుగా తీర్చిదిద్దానని తెలిపారు. యోగ మరియు ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. మనస్సు, శరీరం, ఆత్మ మధ్య సమన్వయం ఏర్పడి ఆనందకరమైన జీవనం సాధ్యమవుతుందని వివరించారు. పోలీస్ సిబ్బందికి యోగా ఎంతో అవసరంపోలీస్ శాఖలో 24 గంటలూ ప్రజాసేవలో నిమగ్నమై ఉండే అధికారులు, సిబ్బందికి యోగా ఎంతో ఉపయోగకరమని వెంకటేశ్వర్లు తెలిపారు. ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. శీర్షాసనంతో ఆకట్టుకున్న డిప్యూటీ డైరెక్టర్ ఈ కార్యక్రమంలో భాగంగా 61 సంవత్సరాల వయస్సులో కూడా డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు శీర్షాసనం సహా పలు కఠినమైన యోగాసనాలను ప్రదర్శించి ట్రైనీలకు స్ఫూర్తినిచ్చారు. క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చని తన ప్రదర్శన ద్వారా చాటి చెప్పారు. ఈ కార్యక్రమం లో యోగ శిక్షకులకు డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తను రాసిన యోగ బుక్, తో పాటు అకాడమీ మెమెంటో బహుకరించి శాలువాతో సత్కరించారు. పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు రాంబాబు, శ్రీనివాస రెడ్డి, భరత్, వేముల శ్రీనివాసరావు నరహరి, డీఎస్పీలు జ్ఞానేందర్ రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, భాస్కర్, రామారావు, రవీందర్ రాజు, కృష్ణతోట శ్రీనివాసులు తిరుపతి, జగదీష్ తదితరులు, ఇండోర్ మరియు ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, శిక్షణార్థులు, సిబ్బంది పాల్గొన్నారు."యోగను జీవితంలో భాగం చేసుకుందాం -- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుదాం" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై ఉక్కుపాదం మోపాలి.?

పుస్తకాలు, యూనిఫారాల పేరుతో తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్న పాఠశాలల యజమాన్యం.

పుస్తకాలు యూనిఫామ్స్ పాఠశాల పరిధిలో అమ్మితే భౌతిక దాడులకి దిగుతాం.?

తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా అధిక లాభాల కోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం.

కొన్ని పాఠశాలలు మార్కెట్‌లో రూ.2,000 నుండి రూ.3,000 వరకు లభించే వస్తువులను రూ.5,000నుండి రూ.10,000 వరకు.

పిల్లల భవిష్యత్తు కోసం తల్లి దండ్రులు మౌనంగా భరిస్తున్న కొందరు యాజమాన్యాలు దుర్వినియోగం.

బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ హెచ్చరిక.






హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 20, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యా సంస్థలుగా కాకుండా వ్యాపార సంస్థలుగా మారి తల్లిదండ్రుల పై అనవసర ఆర్థిక భారం మోపుతున్నాయని బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ అన్నారు. విద్యను హక్కుగా అందించాల్సిన పాఠశాలలు విద్యార్థులు అలాగే తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అధిక లాభాల కోసం నిబంధనలకు విరుద్ధంగావ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, షూస్, బెల్టులు, టైలు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. కొన్ని పాఠశాలలు మార్కెట్‌లో రూ.2,000 నుండి రూ.3,000 వరకు లభించే వస్తువులను రూ.5,000నుండి రూ.10,000 వరకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఇప్పటికే పెరిగిన విద్యా ఫీజులు, రవాణా ఛార్జీలు, హాస్టల్ ఖర్చులు, ఇతర జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రైవేట్ పాఠశాలల ఈ విధానాలు వారిని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నాయని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లి దండ్రులు మౌనంగా భరిస్తున్న పరిస్థితిని కొందరు యాజమాన్యాలు దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం పాఠశాలలు పుస్తకాలు, యూనిఫారాలు విక్రయించడం లేదా?నిర్దిష్ట దుకాణాల నుండి కొనుగోలు చేయాలని బల వంతం చేయడం సరికాదని గుర్తు చేశారు. అయినప్పటికీ అనేక పాఠశాలలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కొంతమంది తల్లిదండ్రులు బయట కొనుగోలు చేసిన యూనిఫారాలు లేదా?పుస్తకాలను అంగీకరించక పోవడం కూడా జరుగుతోందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఈ వ్యవహారాలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని, మండలంలో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారాలు విక్రయిస్తున్న యాజమాన్యాల పై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై హుజురాబాద్ మండల విద్యాధికారి విడాపు శ్రీనివాస్ (ఎంఈఓ)కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని తనిఖీలునిర్వహించాలని కోరడం జరిగింది. విద్య అనేది వ్యాపారం కాదని, సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్న పంజాల రేవంత్, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ లాభాపేక్షతో వ్యవహరించే సంస్థలను ప్రభుత్వంఉపేక్షించకూడదన్నారు. తల్లిదండ్రుల హక్కులను పరిరక్షించడం, విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అక్రమ వసూళ్లు, బలవంతపు కొనుగోళ్లు, విద్యాశాఖ నిబంధనల ఉల్లంఘనలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రఘువర్ధన్, శ్రీ కృష్ణ, రమేష్, అక్షయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్

రామగుండం జూన్ 20 (ప్రజా ప్రతిభ)



ఆర్జి-1 ఏరియా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్‌లో సామూహిక యోగా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరగనున్న నేపథ్యంలో ఒక రోజు ముందుగానే ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , సుజయ్ ముజేందర్, క్వాలిటీ జనరల్ మేనేజర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను, అధికారుల సంఘం ప్రతినిధీ పి శ్రీనివాస్, హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు మొదట అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ, యోగా కేవలం ఒక వ్యాయామ విధానం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రోజూ కనీసం ఒక గంట సమయాన్ని యోగాభ్యాసానికి కేటాయించి దానిని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గి శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు అనంతరం సింగరేణి పాఠశాల, సరస్వతి శిశు మందిర్, జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఆకట్టుకునే యోగా ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను అలరించారు. అలాగే సేవా సభ్యులు ప్రత్యేక యోగా విన్యాసాలు ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఆలాగే ఆర్జి-1 ఏరియాలోని జిడికే-1,3,2,2 ఏ,11 ఇంక్లైన్ ఓసి- 5 వివిధ డిపార్ట్మెంట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సాముహిక యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్జి-1 పరిధిలోని అన్ని గనుల అధికారులు, ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థులు, యోగా శిక్షకులు, సేవా సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక యోగా సాధన చేశారు. యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు యోగా ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులు, యోగా శిక్షకులు అతిథులు అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర రమేష్ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి డివై పియం వేణు, అధికారులు మోహన్ రావు , శ్రావణ్ కుమార్, హనుమంతరావు వీరారెడ్డి, వివిధ గనులు శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సేవా సభ్యులు తదితరులు భారి ఎత్తున అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల అవినీతి

**అవినీతి పై సాక్ష్యాలతో సీబిఐ, ఈడికి పిర్యాదు చేస్తా.?తిప్పారపు సంపత్.**

**మాజీ మంత్రి హరీష్ రావు కోట్ల రూపాయల అవినీతి చేసిందని కాగ్ నివేదికలో వెల్లడి.**

**మాజీ మంత్రి హరీష్ రావు నా పై పెడుతున్న కేసులకు భయపడే ప్రసక్తే లేదు.?**

**ఆర్థిక శాఖ మంత్రిగా కాలేశ్వరం ప్రాజెక్ట్ లో వేలకోట్ల రూపాయలు అవినీతిలో మాజీ మంత్రి హరీష్ రావు వాటా కూడా ఉంది.**

**నీతి మాటల హరీష్ రావు వేల కోట్ల అవినీతి ఎలా చేసిందో అవినీతి సాక్ష్యాదారలతో సహా అతి త్వరలో సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేస్తా.?**

**హుజురాబాద్ పట్టణంలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ కాంగ్రెస్ నేత.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 20, ప్రజా ప్రతిభ:**

శనివారం రోజు హుజురాబాద్ పట్టణంలో తిప్పారపు సంపత్ తన నివాసంలో విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ కాంగ్రెస్ నేత మాట్లాడుతూ, బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బయటకు తీస్తానని తన అవినీతి గురించి మాట్లాడితే కేసులు పెడుతున్నారని ఆ కేసులకు భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని ఆర్థిక శాఖ మంత్రిగా కాలేశ్వరం ప్రాజెక్ట్ లో వేలకోట్ల రూపాయలుఅవినీతి జరిగిందని దానిలో మాజీ మంత్రి హరీష్ రావు వాటా కూడా ఉందని కాగ్ నివేదికతో పాటు జడ్జిస్ పిసి గోష్ కమిషన్ ఒక నివేదిక ఇచ్చింది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని దేశంలో అత్యున్నతమైన సంస్థ అయిన కాగ్ నివేదికలో మాజీ మంత్రి హరీష్ రావు అవినీతికి పాల్పడ్డాడని కాగ్ నివేదిక స్పష్టంగా చేసింది. నీతి మాటల మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయల అవినీతి ఎలా చేసిండో తన అవినీతి సాక్ష్యాదారలతో సహా అతి త్వరలో సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేస్తా?హరీష్ రావు ఆరోగ్య మంత్రిగా రూ.407 కోట్ల రూపాయలు ఎటు వాళ్ళయో వాటికీ ఎలాంటి ఆధారాలు గాని, రికార్డులు గాని, బిల్లులు గాని, ఏవికూడా లేకపోవడం కాగ్ అధికారులకు చాలా ఆశ్చర్యని నింపింది. హరీష్ రావు అవినీతిచేశాడని కాగ్ తన నివేదికలో తెలిపింది. ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన అసమర్ధత వాళ్ళ వైద్య శాఖలో 56 శాతం వైద్య ఉద్యోగ పోస్టులు భర్తీ చేయలేదు?అని తెలిపింది. వైద్యమంత్రిగా ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన హయాంలో వైద్యం పై దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం పోలిస్తే వైద్యరంగం పై చేసిన వ్యయం 11:75 శాతం తక్కువగా ఉందని కాగ్ నివేదికలో పేర్కొంది. ఇలాంటి అసమర్ధుడు త్రిబుల్ షూటర్ ఎలా అవుతాడని సూటిగా మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు పని చేస్తున్నప్పుడు కోట్ల రూపాయలకు హరీష్ రావు కక్కుర్తి పడి వేలకోట్ల రూపాయల భూమి 17 ఎకరాలు ఫార్మాసిటీ పేరుతో ఉచితంగా ఫార్మా కంపెనీలకు ఇవ్వడం వెనుక ఫార్మా కంపెనీ యజమానిలు కోట్ల రూపాయలు హరీష్ రావుకు ఇవ్వడం జరిగింది. ఆ ఫార్మా కంపెనీల నుండి ఆ






భూమి ఇప్పుడే ప్రభుత్వం స్మార్ట్ సిటీ కోసం వెనుకకుతీసుకోవడంతో మళ్లీ ఆ ఫార్మా కంపెనీ యజమానులు తన డబ్బులుతనకు ఇవ్వాలని మాజీ వైద్యమంత్రి హరీష్ రావు పై ఒత్తిడి పెంచడంతో మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ సిటీని కూలుస్తాం?అని మాజీ మంత్రి హరీష్ రావు మాయ మాటలతో ఫార్మా కంపెనీ యజమానులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. మాజీ మంత్రి హరీష్ రావుకు తనకు ధైర్యం ఉంటే తాను ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే ప్రజల మధ్య బహిరంగచర్చకు రావాలని సాక్ష్యాలతో నిరూపిస్తానని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు.

# దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే పనులు పూర్తి

**ఆ వెంటనే కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం.**

**మోదీ పాలనలో రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత.**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు.**

**అధికారులతో కలిసి కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి.**

**90శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించిన అధికారులు.**







**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 20, ప్రజా ప్రతిభ:**

ఈ ఏడాది విజయ దశమి నాటికి కరీంనగర్ -వరంగల్ జాతీయ రహదారి పనుల నిర్మాణాన్ని పూర్తి చేసిప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తా మని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే 90శాతం పనులు పూర్త య్యాయని వెల్లడించారు. కరీంనగర్ -వరంగల్ హైవే విస్తరణ పనులు పూర్తయ్యిన వెంటనే కరీంనగర్--జగిత్యాల హైవే విస్తరణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే ఈ హైవే విస్తరణకు సంబంధించి టెండర్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ˇందుగుల చౌరస్తా వద్ద కరీంనగర్--వరంగల్ హైవే జాతీయ రహదారి పనులను పరిశీలన.శనివారం రోజు సాయంత్రం జమ్మికుంట నుండి తిరిగివస్తూ కందుగుల చౌరస్తా వద్ద కరీంనగర్--వరంగల్ హైవే జాతీయ రహదారి పనులను పరిశీలించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, బీజేపీ స్థానిక నేతలు సైతం కేంద్ర మంత్రి వెంట ఉన్నారు. కేంద్ర మంత్రి రోడ్డు విస్తరణ పనుల పరిశీలనకు వస్తున్నారని సమాచారం అందుకున్న ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఉన్నతాధికారులు కందుగల వచ్చారు. కేంద్ర మంత్రిని కలిసి జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని వివరించారు. కొత్తగట్టు, బొమ్మకల్, గట్టు దుద్దెనపల్లి వంటి చోట్ల కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, అవి మినహా 90 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. మరో మూడు నెలల్లో విస్తరణ పనులను పూర్తి చేస్తా మన్నారు. రోడ్లు బాగుంటేనే రవాణా సౌకర్యాలు మెరుగుపడి గ్రామాలు, పట్టణాలు, మండలాలు అభివృద్ధి.

అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణంతోపాటు గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలోనూ రోడ్ల నిర్మాణానికి అత్యధికప్రాధాన్యతనిస్తోందన్నారు. రోడ్లు బాగుంటేనే రవాణా సౌకర్యాలు మెరుగు పడి గ్రామాలు, పట్టణాలు, మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందులో భాగంగా ఏటా రహదారుల నిర్మాణానికి రూ.3 లక్షల కోట్లను మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అక్కడక్కడ కొన్ని న్యాయ పరమైన సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని అధిగ మించి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ హైవే పనులు పూర్తయ్యిన వెంటనే కరీంనగర్ -జగిత్యాల రోడ్డ విస్తరణ పనులను ప్రారంభిస్తామన్నారు.

# పట్టణ అభివృద్ధే లక్ష్యంగా సెంటర్ లైటింగ్ ఏర్పాటు: మున్సిపల్ చైర్మన్

**త్వరలోనే వేములవాడ బైపాస్ రోడ్డుకు సరికొత్త వెలుగులు.**

**ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడ అభివృద్ధి.**

**పనుల పురోగతిని కమిషనర్ లోకేష్ తో, పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు.**

**ప్రమాదాల నివారణకే బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాలు.**

**పట్టణ అభివృద్ధి లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన.**

**నాణ్యత ప్రమాణాలు పాటించాలన్న మున్సిపల్ చైర్మన్.**

**వేములవాడ, ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో పట్టణ బైపాస్ రోడ్డు లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్తు స్తంభాల ఏర్పాటు వైరింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత ఇప్పటివరకు పూర్తయిన వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారుల ను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ నాణ్యత లో రాజీ పడకుండా అత్యాధునిక సాంకేతికతతో నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి సెంటర్ లైటింగ్ ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..బైపాస్ రోడ్డులో లైటింగ్ అందుబాటులోకి వస్తే, చీకటి కారణంగా జరిగే ప్రమాదాలు పూర్తిగా తగ్గుతాయని, వాహనదారులకు మెరుగైన లైటింగ్ ఉంటుందని ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని, ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.





# యువత మత్తు పదార్థాలను వాడకుండా..

**జాగ్రత్తలు పాటించాలి: పిడిశెట్టి రాజు.**

**యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి.**

**డ్రగ్స్ మూలాలు పెకిలించి వేయాలి.**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం విస్తృత తనిఖీలు..**

**సామాజిక కార్యకర్త కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు వెల్లడి..**

**వేములవాడ, ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):**



సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం..యువత విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించి వేయాలని డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చే దిద్దే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక కార్యకర్త కంటెస్టెంట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు అన్నారు. శనివారం కోహెడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం తో కలిగే దుష్పరి నామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని రాజు తెలిపారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజెక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాజు పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసుల భాగస్వామ్యం ఉంటుందని రాజు అన్నారు .మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహించడం ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్లో, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతో పాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేయడం జరుగుతుందని. డ్రగ్ డిడక్షన్ కిట్లు పోలీస్ డాగ్ సేవలు నాఖా బంది చేపట్టి విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని రాజు వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజు హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం అనేక అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపడుతున్న సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజును, సిద్దిపేట జిల్లా అదనపు డీసీపీ కుషాల్కర్ ప్రత్యేకంగా అభినందించారు.

# గో టు విలేజ్‌లో భాగంగా 40 డేస్ కార్యక్రమం: జిల్లా అధ్యక్షులు

**మందకృష్ణ మాదిగ నాయకత్వంలో, సాధించినటువంటి ఏ బి సి డి వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకోవాలి**

**జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ.**

**వేములవాడ, ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామంలో గో టు విలేజ్ కార్యక్రమం లో భాగంగా, 40 డేస్ కార్యక్రమం సందర్భంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ నాయకత్వంలో గంభీరావుపేట మండలం కోల మద్ది గ్రామంలో మాదిగ విద్యార్థులను, కుల బాంధవులను కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తుల బాబు అధ్యక్షతన అవగాహన కల్పించడం జరిగింది. ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న నేపథ్యంలో మాదిగ ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం వచ్చిన రిజర్వేషన్ ఫలాలను జాతికి అందించడంలో జాతి నాయకులు గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి విలేజ్ కి వెళ్లి మాదిగ విద్యార్థిని, విద్యార్థులకు బడిబాట మరియు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి మరల తిరిగి బడిబాట పట్టే విధంగా ప్రోత్సహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మళ్లీ వారి పిల్లలను చదువుకునే విధంగా ప్రోత్సహించాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా మధ్యలో చదువులు ఆపేసిన మాదిగ పిల్లలు విద్యార్థులు తక్షణమే బడిబాట పట్టాలని కోరడం జరిగింది 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేసి తొమ్మిది శాతం వర్గీకరణ ఫలాలను మన జాతికి అందించడం జరిగిందని అన్నారు. ఇష్టంతో చదివి ఉద్యోగాలు పొందాలని ఆర్థికంగా ముందుకు సాగాలని విద్యార్థులకు తెలియజేశారు .అలాగే జూలై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం 32 సంవత్సరాల పూర్తి అవుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా పండుగ ఘనంగా జరుపుకోవాలని కుల బాంధవులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. గంభీరావుపేట మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో మాదిగ కుల బాంధవులు ఈ కార్యక్రమాలకు సహకరించాలని జెండా పండుగను ఘనంగా జరుపుకోవాలని మన బిడ్డల భవిష్యత్తు కొరకు బడికి పంపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మాన మాదిగ, పెద్దబాబు మాదిగ, సురేష్ మాదిగ ,నరసింహులు మాదిగ ,చంద్రయ్య మాదిగ, బాలరాజు మాదిగ, నరసింహులు మాదిగ, సురేష్ మాదిగ, పందు మాదిగ, దినేష్ మాదిగ, నరేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# కోమరారం మండల కేంద్రంగా ప్రకటించాలి

## మంత్రి దామోదర రాజనరసింహకు

## వినతి పత్రం అందజేసిన మండల సాధన కమిటీ



**ఇల్లందు, జూన్ 20 (ప్రజా ప్రతిభ ):**

కొమరారం గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కొమరారం మండల సాధన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్ వాంకుడోత్ మోతిలాల్ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇల్లందు మండలం విస్తీర్ణం పరంగా చాలా పెద్దది. తహసీల్దార్‌పై పని భారం పెరిగి రైతులు, విద్యార్థులు సకాలంలో సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. కొమరారం మండలం ఏర్పాటైతే పరిపాలన సౌలభ్యంగా ఉండి ప్రజా పాలన ప్రజలకు దగ్గరగా ఉంటుంది. ప్రజలపై దూరాభారం తగ్గుతుంది" అని మోతిలాల్ పేర్కొన్నారు."ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చి సర్వే కూడా చేయించారన్నారు .ప్రభుత్వం వెంటనే కొమరారాన్ని నూతన మండలంగా ప్రకటించాలి అన్నారు.లేకుంటే ప్రజలతో కలిసి దశలవారీ ఉద్యమం చేస్తాం" అని ఆయన హెచ్చరించారు.వినతిపత్రం స్వీకరించిన మంత్రి దామోదర రాజనరసింహ కొమరారం మండల ఏర్పాటు అంశంపై సానుకూలంగా స్పందించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ నేత..

# ప్రొఫెసర్ జయశంకర్ 15వ వర్ధంతి



**వేములవాడ ,ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి 15వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారు అని ఆయన భావ జాల వ్యాప్తి, పట్టుదల, త్యాగాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించాయని జయశంకర్ గారు 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లా (నాటి వరంగల్) ఆత్మకూర్ మండలం అక్కంపేటలో జన్మించారని 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి దశలోను తన గలాన్ని వినిపించారని తెలంగాణ ప్రాంతానికి నీటిపారుదల నిధులు ,నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించారని,
చిన్న రాష్ట్రాల వల్లనే అభివృద్ధి సాధ్యమని, జయశంకర్ సార్ నమ్మారని కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్గా పనిచేశారని విద్యావేత్తగా ఎంతోమంది విద్యార్థులను భావజాల స్ఫూర్తితో తీర్చిదిద్దారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి రాజకీయ సమానత్వం కోసం పోరాడారని, 2011 జూన్ 21న, తుది శ్వాస విడిచారని తెలంగాణ ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపిత గా ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్ సేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్

# మండల కమిటీ సమావేశం: వేములవాడ

**వేములవాడ, ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండల కేంద్రంలో ఈరోజు ఎం.ఆర్ .పి.ఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశం వేములవాడ ఎం ఆర్ పి ఎస్ మండల కన్వీనర్ సామర్ల ప్రతాప్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి ఆవునూరి ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు ,నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. జూలై 7న జరిగే ఎం.ఆర్.పి.ఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. అలాగే ఈనెల 25న ఎం.ఆర్.పి.ఎస్ వేములవాడ అర్బన్, రూరల్ మండలం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కో-కన్వీనర్ దొబ్బల ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నేదునూరి నారాయణ మాదిగ, ఎమ్మార్పీఎస్ వేములవాడ మండల కో- కన్వీనర్ గుడిసె అరుణ్ కుమార్ మాదిగ, లింగంపల్లి కిరణ్ మాదిగ, గుడిసె శివ మాదిగ, ఎడపెల్లి మల్లయ్య మాదిగ, కోలాపురి నరసయ్య మాదిగ, బడుగు శ్రీనివాస్ మాదిగ, రోమాల పర్శయ మాదిగ, రోమాల నరేష్ కుమార్ మాదిగ, కొమ్ము రవి మాదిగ, లక్కె మధు మాదిగ, నేదురి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నాన్నా...నీ మనసే వెన్న




## పిల్లల నడకకు తొలిగురువు

## నేడు ప్రపంచ తండ్రుల దినోత్సవం

**పెన్ పహాడ్, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

మాతృదేవో భవ.. పితృదేవో భవ...ఆచార్య దేవోభవ.. అతిథిదేవో భవ అని వేదాలు ఘోషిస్తున్నాయి. లోకంలో అమ్మ పరిచయం చేసిన మొదటి వ్యక్తి నాన్న. నాన్న, తండ్రి, పితా, బాపు, అయ్యా అనేవి రెండక్షరాల పదాలే అయినా ఆయన కుటుంబం కోసం నిరంతరం పడే తపన వర్ణణాతీతం. సమాజంలో ఓ భర్తగా, తండ్రిగా, కుమారునిగా కుటుంబ ధర్మాన్ని పాటిస్తూ మరోవైపు వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తూ కుటుంబ అభ్యున్నతికి ఎన్ని కష్టాలైనా భరిస్తాడు. ఆపదలో దుఃఖాన్ని దిగ మింగుతూ పైకి సంతోషంగా కనిపిస్తూ ముందుకు సాగుతాడు. కన్నది తల్లే అయినా నడక, నడత రెండూ నేర్పేది తండ్రే. అలాంటి నాన్న ఋణం ఎన్ని జన్మలైనా తీర్చుకోలేం. వందమంది ఉపాధ్యాయులకంటే ఒక ఆచార్యుడు, నూర్గురు ఆచార్యులకంటే ఒక తండ్రి గౌరవింపదగినవాడని శాస్త్రం చెబుతోంది. అంతటి ప్రాముఖ్యత గల తండ్రిని ఎన్నడూ మరువకుండా ఖచ్చితంగా గౌరవించుకోవాలి. ప్రతి యేటా జూన్ 3వ ఆదివారం ఫాదర్స్ డే జరుపుకుంటూ తండ్రుల పట్ల భక్తిప్రపత్తులు, ప్రేమ, శ్రద్ధ, కృతజ్ఞత చాటుకుంటున్నారు అంతర్జాతీయ సమాజం.

### ఫాదర్స్ డే నేపథ్యం

తండ్రుల రోజు ప్రారంభం 20వ శతాబ్దం ప్రారంభంలో యునైటెడ్ స్టేట్స్ జరిగింది. వాషింగ్టన్ సమీపంలో ఓ గ్రామంలో హెన్నీజాక్సన్ స్మార్ట్, విలయమ్ స్మార్ట్ అనే దంపతులకు ఆరుగురు సంతానం కాగా చివరి అమ్మాయిసోనారా స్మార్ట్ డాడ్ ఆరు నెలల వయస్సున్నప్పుడు తల్లి హెన్నీ జాక్సన్స్మార్ట్ చనిపోయింది. పిల్లలందరికీ తండ్రి విలియమ్స్ స్మార్ట్ తల్లిలేని లోటు తెలియకుండా పెంచి పెద్ద చేశాడు. సోనారా స్మార్ట్ డాడ్ తన తండ్రి కష్టాన్ని గుర్తించి ఆయన గౌరవార్థం 1909లో ఫాదర్స్ డేను జరిపింది. విలియమ్ స్మార్ట్ జూన్ నెలలోనే జన్మించింది. ప్రపంచ దేశాలు 1972 నుంచి ప్రతి సంవత్సరం జూన్ మాసంలో వచ్చే మూడవ ఆదివారాన్ని ఫాదర్స్ డేగా జరుపుకోవాలని అప్పటి యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అధికారిక ప్రకటన చేశాడు.

**నాన్న జీవితమే నా కలం కదలికలకు మూలం: డా. బెల్లంకొండ శ్రీరామ్, ప్రముఖ కవి, రచయిత, గాజులమల్కాపురం గ్రామం, పెన్ పహాడ్ మండలం.**



మా నాన్న బెల్లంకొండ గోపయ్య స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. గీత వృత్తిని దైవంగా భావిస్తూ మా ఉన్నతికి అహర్నిశలు కృషి చేశారు. పైకి చూడటానికి నాన్న కఠినంగా ఉన్నా లోపల మాత్రం వెన్న లాంటి మనసు. నాన్నల హితోక్తులు చిన్న ప్పుడు విన్నప్పుడు కర్ణ కఠోరం గానే ఉంటాయి. మనం వృద్ధిలోకి వచ్చాక ఆలోచిస్తే అవి మనల్ని తీర్చిదిద్దిన మహితోక్తులని అర్థమవుతాయి. నాన్నకు ఏమిచ్చినా ఆయన రుణం తీరదు.



**ఎన్ని జన్మలైనా ఆయనకే కొడుకుగా పుట్టాలి**

**డాక్టర్ ధరావత్ రాజేష్, మండల మెడికల్ ఆఫీసర్, పెన్ పహాడ్**

మా నాన్న ధరావత్ రాములు ఒక వ్యవసాయ రైతు కూలీ, మట్టి మనిషి. మా కోసం ఆయన పడిన కష్టం పై ఎన్ని పుస్తకాలు రాసినా ఒడవని ముచ్చట. తల్లి వేలు బట్టి బయటకు నడిపించినా అవతలి ప్రపంచాన్ని చూపించేది బాపునే. తల్లి తర్వాత ప్రపంచ జ్ఞాన కవాటాలు తెరిపించే తొలి గురువు బాపు. అక్షరాలు నేర్పించి, అరక పట్టించి పాఠాలను, జీవిత పాఠాలను నేర్పించేది బాపు. ప్రతిక్షణం అండగా వెంట ఉంటూ ధైర్యాన్ని ఇచ్చేది ఆయనే. తన జీవితాన్నంతా సంతానానికి ధారపోసేది బాపు. తాను చదువుకోకపోయినా సంపదలో, కీర్తిలో ఒక మెట్టు పైన ఉండాలని తపించేది బాపు. ఆయనకు ఇవ్వటమే గానీ అడగటం తెలియదు. నేను మా నాన్నకే మళ్ళీ మళ్ళీ పుట్టాలి. ఆయన కష్టాన్ని తీర్చే శక్తి నాకు భగవంతుడు ఇవ్వాలి.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు వెన్నుపోటు

## -చివరి గింజ వరకు కొనకపోతే జంగ్ సైరన్

## -బూర్గంపహాడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ హెచ్చరిక

**బూర్గంపహాడ్, జూన్ 20, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో జరిగిన కార్యక్రమం లో దేశానికే వెన్నుముకగా ఎదిగిన తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వెన్నుపోటు పొడిచిందని, అన్నపూర్ణగా ఎదిగిన రాష్ట్రంలో అన్నదాతలను అనాథగా మార్చే దుర్మార్గానికి తెగబడిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సారపాక లో మీడియా సమావేశం కొనకంచి శ్రీనివాసరావు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రజలకు రైతులకు ఎన్నో హామీలను చేసి అధికారంలోకి రాగానే అధికార అహంతో తెలంగాణ ప్రజలను రైతులను అన్ని విధాలుగా చేసిందంటూ మండిపడ్డారు.

**కాంగ్రెస్ మోసాలు – రైతు ఆగం:**

పదేళ్లపాటు పండుగలా మారిన వ్యవసాయాన్ని మళ్లీ దండుగలా మార్చే కుట్ర చేస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి" అని వారు ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో రైతుబంధును 15 వేలకు పెంచుతామని, అన్ని పంటలు చివరి గింజ వరకూ కొని 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని అబద్ధపు హామీలిచ్చారని విమర్శించారు. కానీ ఇప్పటివరకు రైతులను ఏమాత్రం ఆదుకోకుండా కళ్ళకు బుల్లి కబుర్లు చెబుతూ కాలయాపన చేస్తూ రైతుల కంట కన్నీరు మిగిల్చారని అన్నారు.

**ఉచిత విద్యుత్ ఏది**

24 గంటల ఉచిత విద్యుత్ కు ఉరి వేయడానికి రైతుడిస్కంలను తెరపైకి తెచ్చారు. రైతు బీమాకు కనీసం ప్రీమియం కూడా చెల్లించకుండా 7600 మంది కుటుంబాలకు మొండిచెయ్యి చూపారు. పదేళ్లపాటు లేని యూరియా కొరతను సృష్టించి రైతులను వేధించారు. ఇన్ని కష్టాలు పడి పండించిన పంటను 60 రోజులపాటు కొనకుండా వేధించడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు.
ప్రభుత్వ అసమర్థత వల్ల ఇప్పటికే వెయ్యి మంది రైతుల వరకూ ఆత్మహత్య చేసుకున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**40రకాల వడ్లకే బోనస్ ఇవ్వాలి**

"2021లో పీసీసీ అధ్యక్షుడిగా రైతు దీక్షలో పది వేల కోట్లు ఇస్తే అన్ని పంటలు కొని చూపిస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా రైతులకోసం ఖర్చుచేసేందుకు పదివేల కోట్లు లేవా?" అని నిలదీశారు. కేవలం కేంద్రం పెట్టిన టార్గెట్ ప్రకారం మాత్రమే పంటలు కొనుగోలు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఉండి ఎందుకని ప్రశ్నించారు. 40 రకాలకున్నా బోనస్ ను కేవలం 7 రకాలకే కుదించి, తక్కువ దిగుబడి వచ్చే రకాలకే పరిమితం చేసి రైతులను దగా చేశారని ఆరోపించారు. 40 రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ హయాం – రైతు స్వర్ణయుగం:**

కేసీఆర్ సారథ్యంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో రైతే కేంద్రంగా పాలన సాగిందని గుర్తుచేశారు. మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువులు, కాళేశ్వరం ప్రాజెక్టుతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారన్నారు. దేశంలోనే తొలిసారిగా రైతుబంధు పేరిట 11 విడతల్లో 72 వేల కోట్లు, రుణమాఫీకి 29 వేల కోట్లు, రైతు బీమాకు 6800 కోట్లు కలిపి లక్ష కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నేరుగా జమచేశారని తెలిపారు. స్వతంత్ర భారతావనిలో తొలిసారి 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని కొనియాడారు.

**బీఆర్ఎస్ హెచ్చరిక – జంగ్ సైరన్:**

పదేళ్లపాటు వ్యవసాయ విప్లవానికి కేరాఫ్ గా నిలిచిన తెలంగాణను, వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై బీఆర్ఎస్ ఊరుకోదు" అని హెచ్చరించారు. "తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకూ కొనకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుంది. 70 లక్షల మంది రైతులు, 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి, సారపాక పాలకవర్గ సభ్యులు తిరుపతి ఏసోబు, పినపాక నియోజవర్గ యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బానోత్ శ్రీను, (ఎర్ర శ్రీను) బిఆర్ఎస్ నాయకులు కరి నాగేశ్వరరావు, పంగి సురేష్, సూది పాక ఈశ్వర్, చట్టా ఆంజనేయులు, దాసరి మోహన్ రావు,గుగులోత్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్తంగా 23వ విడత పి.ఎం కిసాన్ నిధులు విడుదల చేసిన

## -కెవికె రామగిరి హెడ్ వెంకట రమేష్

**రామగుండం జూన్ 0 (ప్రజా ప్రతిభ)**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పాలకుర్తి రైతు వేదికలో పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని పాలకుర్తి రైతుల తో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కెవికె రామగిరి ఖిల్లాశాస్త్రవేత్తలు బృందం,వ్యవసాయ శాఖ పాలకుర్త ద్వారా రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతుల్లో పై అవగాహన ఇందులో కల్పించారు. పాలకుర్తి రైతు వేదికలో సాయంత్రం 4 గంటల నుండి పీఎం కిసాన్ నిధుల ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో పిఎం కిసాన్ 23 వ విడత నిధుల విడుదలను ప్రధాని చేతులు మీదుగా అట్టహాసంగా జరిగింది. పాలకుర్తి మండలంలో 3724 రైతు ఒక్కో కుటుంబాలకు ఈ విడత రూ: 2000 చొప్పున నేరుగా ఖాతా లో జమా.రైతు సోదరులు అర్హత ఉండి ఇప్పటికీ పిఎం కిసాన్ రానివారు , పీఎం కిసాన్ పై సందేహాల ఉన్నవారు.పీఎం కిసాన్ లబ్ధిదారులు, అభ్యుదయ రైతులు సందేహాలు నివృత్తి చేశాము మరియు కేవైసీ, ఈ కేవైసీ లేదా భూమి వివరాలపై ఏవైనా సందేహాలు ఉన్న రైతులు ఈ సమావేశానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకు న్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు పాలకుర్తి



ఎం సువర్ణరేఖ , జయ్యారం ఏఈఓ కే .శ్రీకాంత్ , గూడూరు ఏఈఓ జే.సుష్మ , మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ , డి ఎఓ జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ కెవికె హెడ్, డాక్టర్ వెంకట రమేష్, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు కిరణ్ , డాక్టర్ వై వెంకన్న , డాక్టర్ టి.వినోద్, రైతులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

- డ్రగ్స్ మూలాలు పెకిలించి.
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం విస్తృత తనిఖీలు.
- సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు వెల్లడి.




హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 20, ప్రజా ప్రతిభ:

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలనుపెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చేవిదంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు అన్నారు. శనివారం రోజు కోహెడ మండల కేంద్రంలో వారుమాట్లాతుతూ,
మత్తు పదార్థాల వినియోగం తో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని, పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేయడం జరుగు తుందని రాజు తెలిపారు.



**వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తుమందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు.**

వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అయిన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారాపాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాజు పేర్కొన్నారు.

**అవగాహన కార్యక్రమాల్లో పోలీసుల భాగస్వామ్యం.**

అవగాహన కార్యక్రమాల్లో పోలీసుల భాగస్వామ్యం ఉంటుందని రాజు అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిచడం, ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేయడం జరుగుతుందని, డ్రగ్ డిడక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలు, నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేయడం జరుగు తుందని రాజు వెల్లడించారు.

**మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు.**

మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజు హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం అనేక అవగాహనా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్న సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ని సిద్దిపేట జిల్లా అదనపు డీసీపీ కుషాల్కర్ సిద్దిపేట జిల్లా ప్రత్యేకంగా అభినందించారు.

# నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

## జిల్లా ఎస్పీ స్నేహమేహరా..
## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ):-

వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ) పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) స్నేహమేహరా సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను తనిఖీ చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో 5 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పూర్తి స్థాయి లో చెక్ చేయాలనీ ఎస్పీ ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని పేర్కొన్నారు.పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్



గుట్టుర్, డి ఎస్ పి అంజయ్య, సిటీ కో ఆర్డినేటర్ సాయి లత, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, నెమతి హాలీ సంబంధిత శాఖల అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్యపుస్తకాలముతున్న
# అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి...

వికారాబాద్ జూన్ 20( ప్రజా ప్రతిభ ):-

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్స్ ,షూ ,కనీస మౌలిక వసతులు కల్పించాలనీవిద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తు అక్రమంగా పుస్తకాలను అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లావిద్యాధికారి(ఐజుూ ) గారికి వినతిపత్రం - అందజేసిన ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లిచాకలి అనిల్ మాట్లాడుతూ, జిల్లాలోని అనేక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు అక్రమంగా ఇలాంటి అనుమతులు లేకుండా పుస్తకాలు స్టేషనరీ సామాగ్రులను విక్రయిస్తున్నారు విద్యార్థులను తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్లో అమ్ముతున్న అనేక స్కూల్ పుస్తకాలపై గరిష్ట చిల్లర ధర (వీ్రా), . ధరలు లేకుండా పుస్తకాలను అమ్ముతున్న వినియోగదారుల హక్కులకు విరుద్ధమని, సంబంధిత చట్టాల ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. పుస్తకాల అసలు ధర ఎంతో తెలియని పరిస్థితిలో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే ఈ ధోరణిని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.అలాగే జిల్లాలో అక్రమాలకు శ్రీ చైతన్య నారాయణ మాస్టర్ మైండ్స్ సంకల్ప్ కృష్ణవేణి వంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వాటి గుర్తింపును రద్దు చెయ్యాలని విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దీపక్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి భరోసా
## ఆర్థిక సహాయం



రాయికల్, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం గుమ్ముల రాజన్న మరణించగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను మూటపెల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది.అనంతరం ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మరణించిన రాజన్న భార్యకు 5000/- రూపాయలు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఏదైనా ఆర్థిక, ఆరోగ్యపరంగా అవసరాలుంటే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూటపెల్లి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశం



రాయికల్, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మండలం మైతాపూర్‌లో బొమ్మెన నాగరాణి నూతన ఇందిరమ్మ గృహప్రవేశం శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో నిరాశ్రయులందరికీ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రూ.2,52,500 విలువైన చెక్కుల పంపిణీ



రాయికల్, జూన్ 20 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ.2,52,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైతాపూర్ సర్పంచ్ తలారి నాగమణి, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేడు వికారాబాద్‌లో (నీట్) పరీక్ష విద్యార్థులు, ప్రజలకు సూచనలు..

## నీట్ హాజరయ్యే విద్యార్థులకు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్...
## వికారాబాద్ టౌన్ సీఐ రఘు కుమార్...

వికారాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ):-

వికారాబాద్ పట్టణంలోని 5 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష జరగనుంది. పరీక్ష సజావుగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి వికారాబాద్ టౌన్ సీఐ రఘు కుమార్.పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అందువల్ల పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడవద్దు.పట్టణంలోని అన్ని జిరాక్స్/జెరాక్స్ సెంటర్లు మూసివేయాల్సిందిగా కోరడమైనది.విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు - మొబైల్, క్యాలిక్యులేటర్, వాచ్, ఇయర్‌ఫోన్స్ మొదలైనవి తీసుకురావద్దు.పరీక్షా హాల్లోకి ఉదయం 11:00 గంటల నుండి అనుమతి ఉంటుంది. 11:00 తర్వాత ఒక్క నిమిషం లేట్ అయినా అనుమతించబడరు. ఐదు కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం.11 కి హాల్ లోకి ఎంట్రీ స్టార్ట్ అవుతుంది ఎగ్జామ్స్ 2 కి 130 వరకు లోపలికి పోవాలి విద్యార్థులు, తల్లిదండ్రులు పై సూచనలు తప్పనిసరిగా పాటించాలని వికారాబాద్ టౌన్ సీఐ రఘు కుమార్ తెలిపారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన

### ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్..



**వికారాబాద్ జూన్ 200 (ప్రజా ప్రతిభ):-**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం ఎంపీపీ ఎస్ ఎల్లకొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలను గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు కే . బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ చంద్రయ్య చైర్మన్ శ్రీమతి ఈశ్వరమ్మ గారు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలకు మంచి చదువును అందించడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలతో పాటు రెండు జతల బట్టలను కూడా ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య తోపాటు క్రమశిక్షణ వంటివి పొందే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి నిదానం నినాదాన్ని నిజం చేసే విధంగా ప్రతి తల్లిదండ్రి కృషి చేయాలని గుర్తు చేశారు. పాఠశాలలో ఓ మంచి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయ బృందం ఉండడం కూడా అదృష్టం అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం తన వంతు సహాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ అద్భుతమైన సాధన

### ప్రధానోపాధ్యాయులు కోడి లింగయ్య




యోగ సాధన చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**పెన్ పహాడ్, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ అద్భుతమైన సాధనమని టీజీఎంఎస్ అనాజిపురం ప్రధానోపాధ్యాయులు కోడి లింగయ్య అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవమును పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ముందస్తు యోగ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడి లింగయ్య మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. శారీరక విద్యా ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులకు వివిధ యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా యోగా సాధన చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడులో ఘనంగా మాజీ మంత్రి జానారెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడు, జూన్ 20 : ప్రజా ప్రతిభ**



గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ సెల్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు జానారెడ్డిఅభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం మంత్రిగా, తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంతో పాటు గుర్రంపోడు మండల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# సకల సౌకర్యాలతో సంస్కృతి ....

### విద్యా రంగంలో సంస్కృతి స్కూల్ సేవలు ప్రశంసనీయం...

### నాణ్యమైన విద్య అందిస్తున్న సంస్కృతి స్కూల్...

### ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు మెరుగైన వాతావరణం...

### అన్ని నిబంధనలను పాటిస్తున్నామని యాజమాన్యం స్పష్టం..

### విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత

### తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన...

### నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు ఇస్తామంటున్న యజమాన్యం..






**వికారాబాద్ జూన్ 20 (ప్రజా ప్రతిభ ):-**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంస్కృతి స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి గుర్తింపు పొందుతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. పాఠశాల నిర్వహణకు సంబంధించి అన్ని నిబంధనలను పాటిస్తున్నామని, సంబంధిత శాఖల మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రక్రియలు కొనసాగుతున్నాయని స్కూల్ ప్రతినిధులు వెల్లడించారు. పాఠశాలపై వస్తున్న కొన్ని ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, అవసరమైతే సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని యాజమాన్యం తెలిపింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

# గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### .పుట్టిన ఊరికి సేవ చేయడం కన్న తల్లికి సేవ చేసినట్లే : సుఖేందర్ రెడ్డి గుత్తా

### .ఉరుమడ్ల లో, వైద్య శిబిరం పలు ప్రభుత్వ భవనాల ప్రారంభం

### ..గుత్తా సుఖేందర్ రెడ్డి నేటి యువతరానికి ఆదర్శం: ఎంపీ చామల

### . గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ సేవలు అభినందనీయం: విప్ ఎమ్మెల్యే వీరేశం

### ౹.రోజుకు 200 వందల మందికి ఉచిత భోజనం వైద్య పరీక్షలు

**నల్గొండ ప్రతినిధి జూన్ 20 (ప్రజా ప్రతిభ)**







నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శనివారం చిట్యాల మండలంలోని ఉరుమట్ల గ్రామంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారి నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరికల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఉరుమడ్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడి టు కేంద్రం గ్రంధాలయ భవనాలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల విరేశం , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ , నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సొంత ఊరికి సేవ చేస్తే కన్న తల్లికి సేవ చేసిన తృప్తి కలుగుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను బాధ్యతగా పంపించాలని , వారికి మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత వారిదని ఆయన హామీనిచ్చారు. నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం తాను నిరంతరం శ్రమిస్తునే ఉంటానని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. కంటి , పళ్ళ సమస్యలను అశ్రద్ధ చేయవద్దని ఆయన సూచించారు. ఈ నెల 20 తేదీ నుండి 26 వ తేదీ వరకు ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసంలో ఉచిత కంటి పౌర వైద్య పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని , రోజుకు 200 వందల మందికి ఉచిత భోజన వసతి , వైద్య పరీక్షల వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేరువ కావాలనే ఉద్దేశంతో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షల కోసం మెగా శిబిరాన్ని ఏర్పాటు చేసిన తన తనయుడు గుత్తా అమిత్ రెడ్డిని ఆయన అభినందించారు. వేముల వీరేశం మాట్లాడుతూ గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో పేదవాళ్లకు అండగా ఉంటూ సొంత ఊరిని ప్రజలను ఎల్లప్పుడూ కడుపులో పెట్టుకున్న చూసే సుఖేందర్ రెడ్డి లాంటి నాయకుడు మరొకరు ఉండరని కొనియాడారు. గ్రామ అభివృద్ధికి వారి నాయకత్వంలో కృషి చేస్తానని అన్నారు. ఎంపీ చామల మాట్లాడుతూ నేటితరం యువ రాజకీయ నాయకులకు గుత్తా సుఖేందర్ రెడ్డి ఒక ఆదర్శ ప్రాయుడని వారు చేస్తున్న ప్రజాసేవ ఎంతో ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ , చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి , ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం యాదవ్, మండల ప్రత్యేక అధికారి వినోద్ , ఇంచార్జ్ ఎంపీడిఓ మనోహర్ , స్థానిక సీనియర్ నేతలు , అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గాంధీజీ విద్యాసంస్థలు

### దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి..

### చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

### యోగా మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుంది..

**చండూరు, జూన్ 20( ప్రజా ప్రతిభ):**






అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం, అనులోమ-విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గారు, ప్రిన్సిపల్ జానీ సార్, ప్రైమరీ ప్రిన్సిపల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణా యామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## పల్లగొర్ల మోదీరాందేవ్

## పర్మిషన్ లేని చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థ పుస్తకాలు సీజ్ చేసిన విద్యాధికారులు





**వలిగొండ జూన్ 20 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న ట్రినిటీ విద్యాసంస్థలు 1స్కూలుకు పరిమిషన్ ఉంటే 3 స్కూలు నడుపుతున్నారు పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు ఏదే ఇచ్చాక పుస్తకాలు అమ్ముతున్నారు ట్రినిటీ విద్యాసంస్థ యజమాన్యం,, విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తే నా ఎనక అధికారులు ఉన్నారు పర్మిషన్ లేకుండా స్కూల్ నడుపుతా అంటున్నారు ట్రినిటీ స్కూల్ యజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతున్నారు ఇదే విషయంపై డి ఈ ఓ కి బీసీ సంఘం నాయకులు విషయం తెలియజేస్తే ఎం ఈ ఓ గురువయ్య వారి బృందాన్ని పంపి పర్మిషన్ లేని ట్రినిటీ స్కూల్ ను అందులో దొరికిన బుక్స్ ను సిజ్ చేశారు సీల్ విధించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు పర్మిషన్ లేకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయి ప్రవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నామ్స్ ప్రకారం పర్మిషన్ లేకుండా, బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా శానిటైజర్ మరియు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా ఇదేచ్ఛగా పుస్తకాలను ఫిట్నెస్ లేని బతుకు నడుతూ విద్యార్థుల జీవితాలతో ప్రవేట్ స్కూల్లు ఆటలాడుతున్నాయి బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవినపెట్టి కాయ కష్టం చేసి సంపాదించుకున్న పేదల సొమ్మును దోచుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మనీల్, ఎడ్ల మహాలింగం, నిరంజన్ గౌడ్ , మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడమే

# ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం: ఆర్డీవో వేణు మాధవరావు

**పెన్ పహాడ్, జూన్ 20(ప్రజా ప్రతిభ):**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం అదేవిధంగా అనర్హులైన ఓటర్లను తొలగించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం అని ఆర్డీవో వేణు మాధవరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పై బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 ఓటర్ల జాబితాను అనుసరించి ఈనెల 25వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలనీ, ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు నిర్వహించాలని, ఎస్ ఐ ఆర్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు తొలగింపు వంటి అంశాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బిఎల్వోలు, బిఎల్ఏ లు పరస్పర సమన్వయంతో పని చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 26 నుంచి వచ్చే నెల 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలని, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రదర్శించాలని, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ నవీన్, ఏ ఆర్ ఐ అజీజ్ ఉన్నిసా, సీనియర్ అసిస్టెంట్ రాధ, వివిధ గ్రామాల సర్పంచులు, పలు పార్టీల అధ్యక్షులు, బాధ్యులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నడిగూడెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నడిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా తీర్చిదిద్దేందుకు వారు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, చిల్లంచర్ల సత్యనారాయణ, బాణాల నాగరాజ్, రేపాల పురుషోత్తం, పాలడుగు సుబ్బారావు, పాతకోట్ల నాగేశ్వరరావు, ఎలుగూరి నాగరాజు, దున్న లింగయ్య, బాణాల సతీష్ కుమార్, గుండు విజయ రామారావు, కత్తి విజయ్, దున్నా రాజు, షేక్ మౌలానా, కంభంపాటి శ్రీనివాస్, కలకొండ ఉపేందర్, యలకా సంజీవరెడ్డి, బోళ్ల సీతారామరెడ్డి, జలాలుద్దీన్, పందిటి శ్యామ్, రేపాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్యాపేట/హుజూర్‌నగర్, జూన్ 20(ప్రజా ప్రతిభ):**

హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్, ప్రిన్సిపల్ కె.ఏ. ఆజోమి, వైస్ ప్రిన్సిపల్ అజయ్ మాట్లాడుతూ యోగా భారతదేశానికి చెందిన ప్రాచీన సంప్రదాయమని తెలిపారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా చదువులో ఏకాగ్రత పెరిగి, ఒత్తిడి తగ్గి మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొంటూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి పలు యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు బాలకృష్ణ, విద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**వలిగొండ జూన్ 20 ప్రతినిధి ( ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం మరియు జిల్లా స్వర్ణకార సంఘం పిలుపుమేరకు వలిగొండ మండలం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మండల ఎమ్మార్వో గారికి మెమొరండం సమర్పించడం జరిగింది ప్రభుత్వం స్వర్ణకారులని ఆదుకోవాలని స్వర్ణకారులకు కార్పొరేషన్ లేదా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కులవృత్తి కనుమరుగైతుందని స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేశారు కులవృత్తులను గుర్తించి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు మండల అధ్యక్షులు దాసోజు విఠలాచారి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రీనివాస్ చారి కోశాధికారి చిట్టోజు సత్యనారాయణ చారి సహాయ కార్యదర్శి కన్నకంటి పరిపూర్ణాచారి జిల్లా నాయకులు కన్నె కంటి రామాచారి కన్నె కంటి శ్రీనివాస్ చారి మరియు చిత్తోజు నరసింహాచారి దాసోజు జనార్ధన చారి వెల్దుర్తి సత్యనారాయణ చారి ఉప్పల నరసింహ చారి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీరవెల్లి భద్రారెడ్డి మృతి బాధాకరం

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రానికి చెందిన బీరవెల్లి భద్రారెడ్డి మృతి తీవ్ర విషాదకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రారెడ్డి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా స్థానిక సమాజానికి కూడా తీరని లోటని అన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త అనంత ఆంజనేయులు, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే జలీల్, బీఆర్ఎస్ నాయకులు కాసాని సతీష్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, పుట్టా సీతయ్య తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

## ఉపాధి కూలీలకు

# 100 రోజుల పని కల్పించాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కూలీలకు పూర్తి స్థాయిలో 100 రోజుల ఉపాధి లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను ఉపాధి హామీ సోషల్ ఆడిట్ డీఆర్పీ డి. నరేష్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలోని ఉపాధి కూలీలందరికీ నిరంతరాయంగా పనులు కల్పించి, వారు 100 రోజుల పని పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డీఆర్పీ డి. నరేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు కూలీలు పనులు నిర్వహించాలని తెలిపారు. అలాగే పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టీఏ అంజిరెడ్డి, వార్డు సభ్యుడు దున్నా లింగయ్య, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ లావూరి మంగకు

# బీఆర్ఎస్ నాయకుల సన్మానం



**నడిగూడెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):**

నడిగూడెం మండలానికి నూతనంగా నియమితులైన తాసిల్దార్ లావూరి మంగను మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పళ్ళ నర్సిరెడ్డి మాట్లాడుతూ, లావూరి మంగ ఉత్తమ అధికారిగా విశిష్ట సేవలు అందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఈకే పేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు, మండల సమన్వయకర్త అనంతల ఆంజనేయులు, మాజీ సర్పంచులు దున్న సుధాకర్, చంద్రయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే జలీల్, బీఆర్ఎస్ నాయకులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, రాజుల కృష్ణమూర్తి, వార్డు సభ్యుడు నీలకంఠ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని ఉపేందర్, నూకపొంగు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు. వారు నూతన తాసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని కోరారు.

## సార్ యాప్‌పై బూత్ స్థాయి అధికారులకు అవగాహన..

**ముఖ్యఅతిథిగా హాజరైన మండల రెవెన్యూ అధికారి ఎన్. కరుణశ్రీ**



గుర్రంపోడు, జూన్ 20 : ప్రజా ప్రతిభ

గుర్రంపోడు మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ప్రాంగణంలో శనివారం బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) 'సార్' యాప్ వినియోగంపై ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) ఎన్. కరుణశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా నమోదు, మార్పులు, చేర్పులు,సవరణల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు ఈ 'సార్' యాప్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క బూత్ స్థాయి అధికారి ఈ సాంకేతికతపై పూర్తి అవగాహన పెంచుకుని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. సాంకేతిక లోపాలు రాకుండా యాప్‌ను ఎలా ఉపయోగించాలో అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణా శిబిరంలో డిప్యూటీ తాసిల్దార్ ఫరీదుద్దీన్, శిక్షకుడు ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు నజీర్, చెన్నకేశవులు పాల్గొని యాప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గోవర్ధన్, యాదగిరి, రామకృష్ణ, సందీప్, శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ ఈర్ల శివ, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీరవల్లి భద్రారెడ్డి మృతి బాధాకరం

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



నడిగూడెం,జూన్ 20 (ప్రజా ప్రతిభ):

బీరవల్లి భద్రారెడ్డి అకాల మృతి బాధాకరమని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన బీరవలి భద్రారెడ్డి శనివారం అకాల మృతి చెందడంతో ఆయన నివాసంలో మృతుడి పార్థివ దేహం పై పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలగొలుపుగా ఉండే వ్యక్తి మరణించడం ఎంతో బాధించిందని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో వార్డు సభ్యులు దున్న లింగయ్య,నాయకులు యలక వెంకటరెడ్డి, కొప్పుల శేఖర్ రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, బీరవల్లి సురేందర్ రెడ్డి , షేక్ మౌలానా,బీరవల్లి తరుణ్ రెడ్డి, పాలకి రవి, వి ఎల్ ఎల్ గౌడ్,కుటుంబ సభ్యులు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

నడిగూడెం, జూన్ 20 (ప్రజా ప్రతిభ):



మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ వారి పేరుతో ఆలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.

## భీంగల్ మండలంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మెరుపు దాడులు

**గుడుంబా స్వాధీనం,బెల్లం పానకం ధ్వంసం.. నలుగురి అరెస్ట్.**

**వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేష్.**



నిజామాబాద్ బ్యూరో జూన్ 20( ప్రజా ప్రతిభ) నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలం పరిధిలో గల పలు తాండాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో శని వారం మెరుపు దాడులు నిర్వహిం చారు. భీంగల్ మండలం కారేపల్లి తండా, దేవున్ పల్లి తండా లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ సంయుక్త దాడులు నిర్వహించి 11 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 150 లీటర్లు నాటు సార తయారీ కోసం సిద్ధం చేస్తున్న బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేష్ తెలిపారు. ఈ దాడులలో భాగంగా 4 కేసులు నమోదు చేసి , 4 గురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తండాలలో నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు బృందాలుగా ఏర్పడి దాడులు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేష్ వెల్లడించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తో పాటు డీటీఎఫ్ సీఐ విలాస్, ఎస్ఐ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జంపన్న వాగు బ్రిడ్జి కింద గుర్తుతెలియని యువకుడి మృతదేహం







ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 20 ( ప్రజా ప్రతిభ)

ములుగు జిల్లా మేడారం పరిధిలోని జంపన్న వాగు బ్రిడ్జి కింద గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ నెల 19వ తేదీన సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నార్లపూర్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద లభించిన గుర్తింపు ఆనవాళ్లలో కుడి చేతి దండ భాగంలో నలుపు రంగు దారంతో కట్టిన రాగి తాయెత్తు, కుడి చేతికి రాతెండి బ్రేస్‌లెట్, మెడలో రుద్రాక్షలతో కూడిన రాతెండి



కడియం, అలాగే కుడి కాలికి రాతెండి కడియం, రాగి కడియం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియరాలేదని, ఈ యువకుడికి సంబంధించిన వివరాలు తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ప్రజలు వెంటనే నార్లపూర్ పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మృతుడిని ఎవరైనా గుర్తించినా లేదా ఏవైనా వివరాలు తెలిసినా ఎస్ఐ నార్లపూర్ 8712670131, నార్లపూర్ పోలీస్ స్టేషన్ 8712670132 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గుర్తుతెలియని మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రజల సహకారం అవసరమని నార్లపూర్ పోలీసులు తెలిపారు.

# ములుగు డివిజనల్ ఇంజనీర్‌గా సేవలందించిన నాగేశ్వరరావు బదిలీ

## అదనపు బాధ్యతలు స్వీకరించిన కె. రాజు

ములుగు జిల్లా బ్యూరో, జూన్ 20, ప్రజా ప్రతిభ

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలందించడంలో విశేష కృషి చేసిన నాగేశ్వరరావుములుగు డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన పి. నాగేశ్వరరావు కార్పొరేట్ కార్యాలయం, హనుమకొండకు బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ములుగు సర్కిల్ డీఈ (టెక్నికల్)గా ఉన్న శ్రీ కె. రాజు అదనపు బాధ్యతలను స్వీకరించారు. పి. నాగేశ్వరరావు ములుగు డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసిన కాలంలో వినియోగదారులకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు విశేషంగా కృషి చేశారు. విద్యుత్ సరఫరా వ్యవస్థ బలోపేతం చేయడం, వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడం, ఫిర్యాదులపై తక్షణ స్పందన చూపించడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. తన విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుతమైన సేవలతో ప్రజల మన్ననలు పొందిన పి. నాగేశ్వరరావు భవిష్యత్ సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు. అదనపు బాధ్యతలు స్వీకరించిన కె.రాజు నాయకత్వంలో ములుగు డివిజన్ పరిధిలో విద్యుత్ సేవలు మరింత మెరుగుపడి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై కలెక్టర్ ఆరా..

**(ఎన్ హెచ్ ఆర్ సి) ప్రతినిధులు కలెక్టర్కు వినతి పత్రం అందజేత**

**విద్యాహక్కు చట్టం అమలుకు చర్యలు చేపట్టాలని డీఈఓ కు కలెక్టర్ ఆదేశాలు**



ములుగు జిల్లా బ్యూరో, జూన్ 20 ( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలు ఫీజుల వసూళ్లు, విద్యాహక్కు చట్టం (ఆర్టిఐ-2009) నిబంధనల అమలులో లోపాలపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ--ఎన్‌జీఓ) జిల్లా కలెక్టర్ హేమంత్ భోర్ఖడేకు శనివారం వినతిపత్రం సమర్పించింది. విద్యను వ్యాపారంగా మార్చకుండా చట్టబద్ధమైన నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ మార్గదర్శకాలను విస్మరించి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత ప్రవేశాలను అమలు చేయడం లేదని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించడం లేదని, తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయకుండానే ఫీజులు నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ హేమంత్ భోర్ఖడే వెంటనే స్పందిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)కి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, పేరెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించి నిబంధనల ప్రకారం మాత్రమే ఫీజులు నిర్ణయించేలా చూడాలని సూచించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లను అర్హులైన పేద విద్యార్థులకు తప్పనిసరిగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణలో అమలులో ఉన్న విద్యాహక్కు చట్టం--2009 (రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ప్రవేశ స్థాయిలో 25 శాతం సీట్లను ఆర్థికంగా బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించడం తప్పనిసరి. అలాగే ఫీజుల నిర్ణయం, పారదర్శకత, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వీటి అమలును పర్యవేక్షించే బాధ్యత విద్యాశాఖపై ఉంటుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం, నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు చేసే దిశగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరింది. విద్య ప్రతి చిన్నారి హక్కు అనే రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రభుత్వం, విద్యాశాఖ, ప్రైవేట్ విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తేనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ ములుగు జిల్లా అధ్యక్షుడు నద్దునూరి రమేష్, భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం బిక్షపతి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొచ్చు అశోక్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు కళ్లెం రవీందర్ రెడ్డి, వెంకటాపూర్ మండల ప్రతినిధి మామిడి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ వినియోగదారులు జూన్ 30లోగా తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేయాలి

## సబ్సిడీ ప్రయోజనాలు కోల్పోకుండా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని



ములుగు జిల్లా బ్యూరో, జూన్ 20, ప్రజా ప్రతిభ

ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎల్పీజీ వినియోగదారులందరూ తమకు సంబంధించిన ఇ-కేవైసీ ప్రక్రియను ఈ నెల జూన్ 30, 2026 లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్పీజీ వినియోగదారులు ఎవరైతే ఇప్పటివరకు తమ ఈ కేవైసీ పూర్తి చేయలేదో, వారు నేరుగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి వెంటనే ఈ కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్యాస్ ఏజెన్సీలు, రేషన్ షాప్ డీలర్లు వినియోగదారులకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.
నిర్దేశిత గడువులోగా ఈ కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు ఎల్పీజీ సబ్సిడీకి సంబంధించిన బకాయిలు, ఇతర ప్రయోజనాలు కోల్పోయే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి వినియోగదారుడు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రణామ్ డే కేర్ సెంటర్లోని వయోవృద్ధులకు హెల్త్ క్యాంప్

## ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సి ఎస్ ఆర్ఎంవో డాక్టర్ ఏ. అప్పయ్య.





ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 19:( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవరావు ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత సూచనలతో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్ నందు వయోవృద్ధులకు డెంటల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ప్రత్యేక వైద్య బృందం జిల్లా హాస్పిటల్ డాక్టర్ వీరమల్లు హరీష్, నర్సింగ్ ఆఫీసర్ జి. తిరుపతి --- డే కేర్ సెంటర్ లోని వయోవృద్ధులకు డెంటల్ చెకప్ నిర్వహించారు. ఈ క్యాంపులో వయోవృద్ధులకు బిపి, షుగర్ టెస్టులు చేసి, సెంటర్లోని సభ్యులందరికీ డెంటల్ టెస్టులు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సి ఎస్ ఆర్ఎంవో డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ వయోవృద్ధులందరూ ప్రతిరోజూ ఉదయం, రాత్రి బ్రష్ చేయడం అలవాటు చేసుకోవాలని, చక్కెర పదార్థాలు, గుట్కా, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. క్రమం తప్పకుండా బీపీ, షుగర్ చెక్ చేసుకోవాలని, చిన్న సమస్య ఉన్నా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. డే కేర్ సెంటర్ సభ్యులందరూ పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ క్యాంపులో సుమారు 30 మంది వయోవృద్ధులు డెంటల్ చెకప్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సహాయకులు నాగేంద్ర, ప్రాణమ్ డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ చుంచు రమేష్, డే కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం కింద విద్యార్థులను సమీకరించడం ముఖ్యం...

## గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రులను బలోపేతం చేయాలి

## పీఓ ఐటీడీఏ ఏటూరునగరం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 20 ( ప్రజా ప్రతిభ )



మశీగపేట మండలం, బ్రహ్మణపల్లి మరియు చుంచుపల్లిలోని ఆశ్రమ్ హైస్కూల్ బాలుర ఒ బాలికల పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూరునగరం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాలలు, టాయిలెట్ బ్లాక్‌లను తనిఖీ చేసి, అవసరమైన వస్తువులను ఏర్పాటు చేయాలని, ప్రాంగణం లోపల మరియు బయట శుభ్రపరిచే పనులు చేపట్టాలని ఇద్దరు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరు, టాయిలెట్లకు నీటి సరఫరా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. గ్రామాలు/నివాస ప్రాంతాలలో పర్యటించేటప్పుడు బడిబాట కార్యక్రమం కింద విద్యార్థులను సమీకరించి, విద్యార్థుల సంఖ్యను పెంచాలని అందరినీ ఆదేశించారు. వంటగది షెడ్లలో ఆహార వంటను తనిఖీ చేసి, మెనూ ప్రకారం వంట చేస్తున్నారో లేదో ధృవీకరించాము మరియు వంటగది పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని వార్డెన్లను ఆదేశించారు. తదనంతరం, బ్రహ్మణపల్లి మరియు చుంచుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ధృవీకరించారు మరియు సిబ్బంది అందరూ విధులకు హాజరవుతున్నారా లేదా అని విచారించారు మరియు గైర్హాజరైన సిబ్బంది నుండి వివరణలు కోరాలని ఐటీడీఏ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ వార్డులు, డిస్పెన్సరీలు, మందుల నిల్వ మరియు ల్యాబ్‌లను తనిఖీ చేసి, పడకల లభ్యత, ల్యాబ్‌లో పరీక్షల కోసం మందులు, రియేజెంట్లు, పరీక్షల రకాలు, మందుల గడువు తేదీని సరిగ్గా తనిఖీ చేయడం మొదలైన వాటిపై విచారించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, నిర్ణీత సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని మరియు వారానికి ఒకసారి గ్రామాలు మరియు గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో శిబిరాలను నిర్వహించాలని వైద్య అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు.

# 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

## ములుగు ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ సంధ్య

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 20 ( ప్రజా ప్రతిభ )




తెలంగాణ ప్రభుత్వం, ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు ములుగు ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ సంధ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు 21 జూన్ 2026 ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు ములుగు కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల వేదికగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొననున్నారు. ఈ సంవత్సరం "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే అంశంతో నిర్వహిస్తున్న యోగా దినోత్సవ కార్యక్రమం ద్వారా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడంతో పాటు శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో యోగా అభ్యాసం మరింత విస్తరించేలా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, జిల్లా అధికారులు, మండల అ ది . క ా ర ు ల ు , విద్యార్థులు, యువత, మహిళా, సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, యోగ అభ్యసకులు, సాధారణ ప్రజలందరూ పెద్ద సంఖ్య పాల్గొని యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో ఆమె కోరారు

## ములుగు కలెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్

# నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 20( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భోర్ఖడే హేమంత్ సహదేవరావును బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక పాలనకు సంబంధించిన పలు అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ జిల్లాలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు, ముఖ్యంగా ఎన్నికైన సర్పంచులకు ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇది స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. అన్ని ప్రజాప్రతినిధులను సమానంగా గౌరవిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి కీలక అంశాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన పరిపాలన అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరిన బడే నాగజ్యోతి, జిల్లా అభివృద్ధి కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల కళ్లలో వెలుగు..

# గుండెల్లో భూక్య జంపన్న

### 29వ విడత ఉచిత కంటి శిబిరం విజయవంతం

### - ఆపరేషన్ అనంతరం ప్రజలతో కలిసి ములుగు చేరుకున్న జంపన్న

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 20:( ప్రజా ప్రతిభ )



ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న మరోసారి తన సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రశంసలు అందుకున్నారు. రెండున్నరేళ్లుగా ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని లబ్ధిదారులు అభిప్రాయపడుతు న్నారు. ఇప్పటివరకు మొత్తం 29 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, 4,032 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, 17,352 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఈ సేవా కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 29వ విడతలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు శనివారం ప్రత్యేక బస్సులో ములుగు చేరుకున్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న స్వయంగా ప్రజలతో కలిసి ప్రయాణిస్తూ, కంటి శస్త్రచికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల వినియోగం, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ వారికి ధైర్యం చెప్పడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు స్పందిస్తూ, ఖరీదైన కంటి చికిత్సను ఉచితంగా అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు దూరమైన పేద కుటుంబాలకు ఈ శిబిరాలు ఎంతో ఉపయుక్తంగా మారాయని పేర్కొన్నారు. సేవాభావంతో ప్రజల మధ్య ఉండి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం అభినందనీయమని వారు అన్నారు. నిరంతరంగా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాల ద్వారా వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న భూక్య జంపన్న సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్న ఈ సేవా యజ్ఞం మరింత విస్తరించాలని పలువురు ప్రజలు వృద్ధులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## ఏటూరునాగారంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



ములుగు జిల్లా ప్రతినిధి , జూన్ 20:( ప్రజా ప్రతిభ )

ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా 5వ, 8వ వార్డుల ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా ఏర్పాటు చేసిన చేతిపంపులను ప్రారంభించారు. అనంతరం 4వ వార్డులో ప్రజల రాకపోకలు, పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగపడే విధంగా నిర్మించిన డ్రైనేజీ కల్వర్టును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చోట్ల కొత్త చేతిపంపులను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ဝ

## ఉప్పరోని గడ్డకు బస్సు సౌకర్యం కల్పించాలి

### రేబర్తి గ్రామ సర్పంచ్ నిరాటి శ్రీనివాస్



మద్దూరు జూన్20, ప్రజా ప్రతిభ/జాకబ్,

జనగాం డిపోకు వెళ్లి సంబంధిత అధికారులను కలిసి మండలంలోని వంగపల్లి వెళ్లే బస్సును ఉప్పరంగడ్డ వరకు పొడిగించాలని వినతిపత్రం అందజేసినట్లు రేబర్తి సర్పంచ్ నిరాటి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో అసిస్టెంట్ మేనేజర్ గారిని కలిసి మా గ్రామ ప్రజల అవసరాన్ని వివరించినట్లు తెలిపారు.మా వినతిని సానుకూలంగా పరిశీలించిన అసిస్టెంట్ మేనేజర్ వచ్చే సోమవారం నుంచి వంగపల్లి బస్సు ఉప్పరంగడ్డ వరకు నడుస్తుందని హామీ ఇచ్చారు.ఈ సౌకర్యం కల్పించేందుకు సహకరించిన ఆర్టీసీ అధికారులకు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ బస్సు సేవ వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మరియు ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ဝ

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందే అశోక్‌కు ఘన సన్మానం



చేర్యాల : జూన్ 20 ప్రజా ప్రతిభ

ఇటీవల సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ అందే అశోక్ ను చేర్యాల మండల సిపిఐ నాయకులు, కార్మికులు కలిసి కార్యాలయంలో శనివారం శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై గత 20 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన,కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అన్నారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారు భవిష్యత్తులో కార్మికుల పక్షాన పోరాడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్, మనేపల్లి కిష్టయ్య, గూడె పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, రాజు, పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాలతో సమస్యాత్మక ప్రదేశాల పరిశీలన

మద్దూరు జూన్20, ప్రజా ప్రతిభ/జాకబ్,



దూలిమిట్ట, బైరాన్ పల్లి గ్రామాల్లో శనివారం పోలీస్ జాగిలాలతో యువత ఎక్కువగా గడిపే స్థలాలను పరిశీలించినట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో యువత గంజాయి, మత్తు పదార్థాలు రవాణ చేసిన తాగిన విక్రయించినట్లు సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### మధ్యాహ్నం 1.30 గంటల తరువాత లోనికి అనుమతి ఉండదు

### ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వెంట తెచ్చుకోవద్దు

### పునః నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్, బ్యూరో జూన్ 20 ( ప్రజా ప్రతిభ)

ఈ నెల 21న (ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. నీట్ పరీక్ష పునః నిర్వహణ ఏర్పాట్లపై శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా నీట్ పరీషను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 3456 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల, బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్, మాక్లూర్ లోని శ్రీ బిగాల కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ సమయంలో ఏదైనా సమస్య తలెత్తి ధృవీకరణ పూర్తి కాకపోయినా, అభ్యర్థులను పరీక్షా గదిలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారని, అయితే అభ్యర్థులు లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించాలని, హామీ పత్రం నమూనా పరీక్షా కేంద్రంలో అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని అన్నారు. అన్ని కేంద్రాలలో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్ష రోజున రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఉండే అవకాశం ఉన్నందున విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలేకు సూచించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశ్నాపత్రం, సమాధాన పత్రాల తరలింపునకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 164 (బీఎన్ఎస్) నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు నడపాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరీక్షా కేంద్రాల నోడల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, బ్యూరో జూన్ 20 ( ప్రజా ప్రతిభ)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలను పొందుపరుస్తూ ఆయా శాఖల వారీగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం అన్ని శాఖల అధికారులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ తీరును పర్యవేక్షించి, తగిన దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, సీనియర్ ఐ.ఏ.ఎస్ డాక్టర్ యోగితారాణా త్వరలోనే జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును సమీక్షించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో, వార్డులు, మున్సిపల్ పట్టణాల వారీగా నిర్వహించిన గ్రామ సభలు, ఇతర కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ సోమవారం సాయంత్రం లోపు సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన అంశాలతో పాటు కొత్తగా వినూత్న రీతిలో ట్రాన్స్ జెండర్ల నిషేధంపై సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించడం, మారుమూల పల్లెలకూ ఆర్టీసీ బస్సు సర్వీసుల విస్తరణ, శ్రమదానం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు విస్తృత స్థాయిలో చేరవేసేందుకు సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల సేవలను వినియోగించుకోవడం వంటి వినూత్న కార్యక్రమాలను కూడా జిల్లాలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. వాటి వివరాలను కూడా నివేదికలో పొందుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రగతి ప్రణాళిక సభల నిర్వహణ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా వర్గాల వారికి చేకూర్చిన లబ్ది గురించి నివేదికల్లో వివరాలు పొందుపరచాలని అన్నారు. సమావేశంలో



అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఈ.ఓ అశోక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నీట్ ఎగ్జామ్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్, బ్యూరో జూన్ 20 (ప్రజా ప్రతిభ)

ఈ నెల 21వ జరగనున్న నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని నాగారంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ప్రశ్న పత్రాలను తరలించే రూట్ మ్యాప్ ను సైతం స్వయంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అభ్యర్థులను లోనికి అనుమతించాలని, అభ్యర్థులతో పాటు సిబ్బంది కూడా ఏ ఒక్కరూ సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకూడదని అన్నారు. కాగా, విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రాల్లోని ఆయా గదుల వివరాలను తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి వసతితో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం లను నియమించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం అవకాశం లేకుండా నీట్ ప్రవేశ పరీక్షను పక్కాగా నిర్వహించాలని, సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.15 గంటల వరకు ఎంట్రన్స్ ఎగ్జామ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.





# నేరేడు చెట్లు విరగబడి కాయడం కరువుకు సంకేతమా...?

## ప్రకృతి ఇస్తున్న హెచ్చరిక ఇదేనా..!

తెలంగాణ స్టేట్ బ్యూరో,సర్వేష్ గౌడ్ జూన్ 20( ప్రజా ప్రతిభ ):

ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా నేరేడు చెట్లు అసాధారణంగా పండ్లతో నిండిపోయాయి. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా మార్కెట్లలో నేరేడు పండ్లు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. గతేడాది కొద్దిపాటి కాపు కాసిన చెట్లు సైతం ఈసారి విపరీతంగా పండ్లను రాలుస్తుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

**అమ్మమ్మల మాట నిజమేనా?**

"వేసవిలో నేరేడు చెట్లు ఇంతగా పండ్లు రాలిస్తే, ఆ సంవత్సరం కరువు వచ్చే అవకాశాలు ఎక్కువ" అని మన పెద్దలు తరతరాలుగా చెబుతున్న మాట. ఆశ్చర్యకరంగా ఆధునిక వృక్ష శాస్త్రం కూడా ఈ సంప్రదాయ జ్ఞానాన్ని బలపరుస్తోంది.

**సైన్స్ ఏం చెబుతోంది?**

వృక్ష శాస్త్రవేత్తల ప్రకారం ఈ పరిస్థితిని "మాస్టింగ్" లేదా "స్ట్రెస్ ఫ్రూటింగ్" అంటారు. చెట్టు తన మనుగడ ప్రమాదంలో పడిందని గుర్తించినప్పుడు, తన శక్తినంతా విత్తనాలు ఉత్పత్తి చేయడంపై కేంద్రీకరిస్తుంది. దీన్ని "సూసైడ్ ఫ్రూటింగ్" లేదా "బంపర్ క్రాప్" అని కూడా పిలుస్తారు.

**1. జాతి మనుగడ కోసం పోరాటం:**

నేరేడు చెట్టుకు 30-40 అడుగుల లోతు వరకు వెళ్లే వేర్లు ఉంటాయి. భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, వాతావరణంలో పెద్ద మార్పులు రాబోతున్నాయని గుర్తించినప్పుడు చెట్టు రక్షణ చర్యలోకి వెళుతుంది. "నేను భవిష్యత్తులో బతకలేకపోవచ్చు" అన్నట్లుగా, తన జాతి కొనసాగేందుకు ఎక్కువ విత్తనాలు ఉత్పత్తి చేస్తుంది.

**2. కొత్త పెరుగుదలకు బ్రేక్:**

ఇలాంటి సంవత్సరాల్లో చెట్లు కొత్త కొమ్మలు, చిగుర్లు వేయడం తగ్గిస్తాయి లేదా పూర్తిగా ఆపేస్తాయి. ఎందుకంటే కొత్త ఆకులు, కొమ్మల పెరుగుదలకు ఎక్కువ నీరు, పోషకాలు అవసరం. అందుకే శక్తిని ఆదా చేసి పండ్ల ఉత్పత్తిపైనే దృష్టి పెడుతుంది.

**నీటి కొరతకు సూచన:**

నేరేడు చెట్టు లోతైన వేర్లకు నీటి కొరత ఏర్పడినప్పుడే ఈ ఒత్తిడికి గురవుతుంది. ఈ "వాటర్ స్ట్రెస్" రాబోయే ఎండలు లేదా నీటి కొరతకు ప్రకృతి ఇచ్చే ముందస్తు హెచ్చరిక కావచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ప్రకృతి సందేశం:**

నేరేడు చెట్టు ఆత్మహత్య చేసుకోవడం లేదు. తన తరువాతి తరాలు బతికేలా విత్తనాల రూపంలో సంతానాన్ని సృష్టించేందుకు చివరి వరకు ప్రయత్నిస్తోంది. కాబట్టి ఈ ఏడాది నేరేడు పండ్ల సమృద్ధిని ఆస్వాదించడంతో పాటు, ప్రకృతి ఇస్తున్న హెచ్చరికను గమనించి నీటిని పొదుపుగా వాడాలని, వనరులను బాధ్యతగా వినియోగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.



# లింగారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 20 (ప్రజా ప్రతిభ) :-

వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రామ సర్పంచ్ మహ్మద్ అన్వర్ ఫాషా ఆధ్వర్యంలో సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతిలో అక్షరాభ్యాసం చేయించారు. ప్రారంభంలో సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు విద్యారంభ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ఆకాంక్షలు. చిన్నారులం ఉత్సాహంగా పాల్గొనగా తల్లిదండ్రులకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, ఉప సర్పంచ్ జోగు రాములమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జోగు రేవతమ్మ, లింగమయ్య గారు వార్డు సభ్యులు వట్టెపు అల్లాజి, మహ్మద్ జావీద్ నేతలు పుబ్బ శ్రీకాంత్ , పబ్బు కాశన్న, మల్లేపాకుల లాజర్, మల్లేపాకుల భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంగుల రాంగోపాల్ జన్మదిన వేడుకలు

## మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

కోరుట్ల, జూన్ 20

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హెచ్-143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ జన్మదిన వేడుకలను మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాంగోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదినాన్నిఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం గంగుల రాంగోపాల్ జర్నలిజం రంగానికి అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. పాత్రికేయుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వార్ సిద్ధికి మాట్లాడుతూ, గంగుల రాంగోపాల్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి, పాత్రికేయ సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కాటుకం గణేష్, సతీష్, శీను, ఎన్‌హెచ్ఎఫ్ షాహిద్, మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మిర్జా ముక్రం బైగ్, ఉపాధ్యక్షులు ఫిరోజ్ ఉజ్ జామా, ఎండీ ఖలీల్ పాషా, కోశాధికారి ఎండీ సలాద్దీన్, అలాగే ఎండీ మసి ఉద్దీన్, ఎండీ జాకిర్ హుస్సేన్, ఎండీ షకీల్, ఎం.ఏ. వాజీద్, ఎండీ జమీల్, ఎండీ బషీర్, ఎండీ సులేమాన్, ఎండీ అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ చామలను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు.కాంగ్రెస్ నాయకులు



చేర్యాల జూన్ 20 ప్రజా ప్రతిభ

చేర్యాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు.భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ వారి నివాసంలో కలిసి కొమరవెల్లి కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం గురించి వారికి తెలపడం జరిగింది. గతంలో ఎంపీగా ఉన్న ప్రస్తుత మంత్రివర్యులు . కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకుడారం రైల్వే స్టేషన్ నుండి కొమరవెల్లికి దూరం ఉండడంతో వారు రైల్వే జిఎం గారితో మాట్లాడి కొత్తగా కొమురవెల్లి రైల్వే స్టేషన్ ను వారి చొరవతో మంజూరు చేయించడం జరిగింది తెలిపారు.కొమురవెల్లి దేవస్థానానికి ప్రతి సంవత్సరం సుమారు 30 లక్షల మంది భక్తులు హైదరాబాదు నుండే రావడం జరుగుతుంది భక్తుల మెరుగైన రవాణా సౌకర్యం కొరకు వారి కృషితో రైల్వే స్టేషన్ మంజూరు చేయించడం జరిగింది. స్టేషన్ పనులు పూర్తయినా కానీ ఇప్పటివరకు ప్రారంభోత్సవం కాకపోవడం భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి రైల్వే జీఎం గారితో ఫోన్లో మాట్లాడి త్వరలోనే రైల్వే స్టేషన్ ప్రారంభించాలని కోరగా వారు స్పందించి త్వరలోనే ప్రారంభిస్తామని ఎంపీ గారికి వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు మరియు వార్డు కౌన్సిలర్లు వెలగల దుర్గయ్య పొతిగంటి ప్రసాద్ .
మాజీ కోఆప్షన్ నెంబర్ వీణ.ఖాజా తాటిపాముల పర్ష రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 20 (ప్రజా ప్రతిభ) :-

మాజీ యూనియన్ నేత కామ్రేడ్ తారకానాథ్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం తారకానాథ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎస్‌బీఐ ఉద్యోగులు ఆశ్రమ విద్యార్థులకు బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర వస్తువుల అందజేత విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ఎస్‌బీఐ సిబ్బంది ముందడుగునాగర్‌కర్నూల్, వట్టెం, ఐతోల్, తెలకపల్లి, బిజినపల్లి, ఉయ్యాలవాడ, మంగనూర్ శాఖల ప్రతినిధుల పాల్గొనడంలోకల్ సెక్రెటరీలు పృథ్వి, అభిమిత్ర, శ్రీకాంత్ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారుజ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ విద్యార్థులు, సిబ్బంది హాజరుసామాజిక సేవా కార్యక్రమాలతో తారకానాథ్ సేవలను స్మరించిన ఎస్‌బీఐ యూనియన్‌సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ సభ్యులు

## ఇందిరమ్మ ఇళ్ల అమలులో కామారెడ్డి జిల్లా విశిష్ట ప్రగతి

**గ్రౌండింగ్‌లో రాష్ట్రంలో 2వ స్థానం**

**మంజూరులో 4వ స్థానం**

**పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల చెల్లింపుల్లో 8వ స్థానం**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, జూన్ 20:-

)ఇందిరమ్మ ఇళ్ల అమలులో కామారెడ్డి జిల్లా విశిష్ట ప్రగతిగ్రౌండింగ్‌లో రాష్ట్రంలో 2వ స్థానం, మంజూరులో 4వ స్థానంపూర్తయిన ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల చెల్లింపుల్లో 8వ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నాయకత్వంలో, నిరంతర పర్యవేక్షణ తో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రగతిని నమోదు చేసుకుంది. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లా పలు విభాగాల్లో అగ్రస్థానాల్లో నిలిచిందన్నారు. జిల్లాలో మొత్తం 12,090 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, మంజూరులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం సాధించింది. అలాగే 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేసి 90.52 శాతం ప్రగతితో రాష్ట్రంలో 2వ స్థానం పొందింది. గ్రౌండింగ్ పూర్తయిన ఇళ్లలో 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, పూర్తయిన ఇళ్ల నిర్మాణాల విభాగంలో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం దక్కించుకుంది. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తోంది. ఇప్పటికే లబ్ధిదారులకు రూ.238.77 కోట్లు విడుదల చేయగా, లబ్ధిదారులకు చెల్లింపుల పురోగతిలో కూడా కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించింది. అదేవిధంగా, గృహ నిర్మాణాలకు ఆర్థిక సహకారం అందించేందుకు 2,365 మంది లబ్ధిదారులకు రూ.31.97 కోట్లు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలుగా అందజేశారు. బ్యాంకుల సహకారంతో మరింత మంది లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్--2 అమలుకు సంబంధించి కూడా జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నాహాలు చేపట్టింది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

## ఇదిగో మా క్లీంకార..

### తొలిసారి కుమార్తెను చూపించిన రామ్ చరణ్, ఉపాసన

- చిన్నారి బర్త్‌డే సందర్భంగా ఫొటో షేర్
- ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన ఉపాసన
- వైరల్‌గా మారిన కుటుంబ చిత్రం
- అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ
- క్లీంకార చిరునవ్వు ఆకర్షణ



హైదరాబాద్: మెగా అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న క్షణం ఎట్టకేలకు వచ్చింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులు తమ కుమార్తె క్లీంకార ముఖాన్ని తొలిసారి ప్రపంచానికి చూపించారు. ఆమె పుట్టిన రోజు సందర్భంగా ఉపాసన తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇప్పటివరకు కూతురు ముఖం కనిపించకుండా జాగ్రత్తపడిన ఈ జంట మూడో బర్త్‌డే రోజున అభిమానులకు ప్రత్యేక కానుక ఇచ్చింది.

"మా అమూల్యమైన చిన్నారి క్లీంకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ ఉపాసన తన ఫేస్‌బుక్ ఖాతాలో అందమైన తమ ఫ్యామిలీ ఫొటోను పంచుకున్నారు. పచ్చని ప్రకృతి మధ్యలో రామ్ చరణ్, ఉపాసన తమ గారాల పట్టిని ప్రేమగా ఎత్తుకుని ఉన్న ఈ చిత్రం అభిమానులను ఆకట్టుకుంటోంది. నీలి రంగు దుస్తుల్లో చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారి అందరి చూపును కట్టిపడేస్తోంది. బుగ్గల నిండా నవ్వు, కళ్లలో అమాయకత్వం, ముఖంలో మెరిసే ఆనందం ఫొటోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రుల ఒడిలో హాయిగా కూర్చుని నవ్వుతున్న మెగా వారసురాలు ఆ కుటుంబ చిత్రానికి మరింత అందాన్ని తీసుకొచ్చింది. కొందరు ఆమె కళ్లు తాత మెగాస్టార్ చిరంజీవి కళ్లలా ఉన్నాయని కామెంట్ చేస్తున్నారు.

ఈ పోస్ట్ బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ మొదలైంది. మెగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు క్లీంకారకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మూడేళ్లుగా అభిమానులు ఎదురుచూస్తున్న ఆమె ఫేస్ రివీల్ కావడంతో ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## కెఫే లుక్‌లో కైపెక్కిస్తున్న 'హైదరాబాద్ బ్యూటీ'

### - 'శ్రియా కొంతం' లేటెస్ట్ పిక్స్ వైరల్



టాకీస్: పచ్చని ప్రకృతి మధ్య, ఒక స్టైలిష్ అవుట్‌డోర్ కెఫేలో కూర్చుని.. తనదైన సహజసిద్ధమైన అందంతో మెరిసిపోతోంది యువ నటి శ్రియా కొంతం. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆమె ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో ఫ్లాటరింగ్‌గా ఉన్న లైట్ పింక్ స్పగెట్టి స్ట్రాప్ డ్రెస్, సాఫ్ట్ వేవీ హెయిర్, గ్లోయింగ్ నేచురల్ మేకప్‌తో ఆమె పంచుకున్న చిత్రాలు.. ఫ్రెష్, యూత్‌ఫుల్ బ్యూటీకి కేరాఫ్ అడ్రస్‌లా నిలుస్తున్నాయి. ఆమె కళ్లలో కనిపిస్తున్న ప్రశాంతత, ఆత్మవిశ్వాసం ఈ ఫొటోలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### నాని 'గ్యాంగ్ లీడర్' టు సమంత ప్రొడక్షన్ 'శుభం'..

బోస్టన్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అయిన ఈ హైదరాబాద్ అమ్మాయి, నాని కథానాయకుడిగా వచ్చిన 'గ్యాంగ్ లీడర్' (2019) చిత్రంలో కీలక సహాయ పాత్రతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం కొన్నాళ్లు బ్రేక్ తీసుకున్న శ్రియా..

తిరిగి సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇచ్చింది.

ఇటీవలే స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు నిర్మాణంలో వచ్చిన హారర్-కామెడీ చిత్రం 'శుభం' (2025)లో శ్రీవల్లిగా లీడ్ రోల్‌లో మెప్పించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ వెంటనే '14 డేస్.. గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో' సినిమాలో అహనగా మరో డిఫరెంట్ రోల్‌లో అలరించింది.

తనదైన స్క్రీన్ ప్రెజెన్స్, నటనలోని వైవిధ్యంతో టాలీవుడ్‌లో ప్రామిసింగ్ టాలెంట్‌గా దూసుకుపోతున్న శ్రియా కొంతం.. ప్రస్తుతం కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విలక్షణమైన ప్రాజెక్ట్‌లను ఎంచుకుంటూ కెరీర్‌ను పక్కాగా ప్లాన్ చేసుకుంటోంది.

## సినిమాలే కాదు.. సోషల్ మీడియాలోనూ 'శ్రీలీల' సంచలనం

### ఒక్కో పోస్టుకు లక్షల్లో వసూలు.. డిజిటల్ ప్రమోషన్లతో కోట్లల్లో ఆదాయం



టాకీస్: టాలీవుడ్ యువ సంచలనం, స్టార్ హీరోయిన్ శ్రీలీల కేవలం వెండితెరపైనే కాకుండా, సోషల్ మీడియా వేదికగానూ బ్రాండ్ ఎండార్స్‌మెంట్లతో దూసుకుపోతోంది. ఇన్స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికలలో నిరంతరం రకరకాల వాణిజ్య ప్రకటనలను పోస్ట్ చేస్తూ ఈ తెలుగు బ్యూటీ అత్యంత బిజీగా గడుపుతోంది. సినిమాలతో సమానంగా డిజిటల్ ప్రమోషన్ల రూపంలో ఈ యువనటి ఏడాదికి కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తూ ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోంది.

**సోషల్ మీడియా 'కాసుల' వర్షం:**
మిలియన్ల కొద్దీ ఫాలోవర్లతో దూసుకుపోతున్న శ్రీలీల సోషల్ మీడియా సంపాదన వివరాలు ఇండస్ట్రీ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

**ఇన్స్టాగ్రామ్ హవా:** శ్రీలీల తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో చేసే ఒక్కో బ్రాండ్ ప్రమోషన్ లేదా యాడ్ పోస్టింగ్‌కు సుమారు రూ. 8 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు అంచనా. నెలకు సగటున 4 నుండి 5 బ్రాండ్ యాడ్స్ పోస్ట్ చేయడం ద్వారా నెలకు రూ. 35 లక్షల నుండి రూ. 40 లక్షల వరకు లభిస్తోంది. ఈ లెక్కన ఏడాదికి కేవలం ఇన్స్టాగ్రామ్ ద్వారానే దాదాపు రూ. 4 కోట్ల నుండి రూ. 5 కోట్ల వరకు ఆర్జిస్తోంది.

**- 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా..:**
ఇన్స్టాగ్రామ్‌తో పోలిస్తే ఎక్స్ ఖాతాలో ధరలు కొంత భిన్నంగా ఉన్నాయి. ఇక్కడ చేసే ఒక్కో ప్రమోషనల్ పోస్ట్‌కు దాదాపు రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు సమాచారం. ఇన్స్టాగ్రామ్ ప్రకటనలను ఎక్స్‌లోనూ షేర్ చేస్తూ ఈమె అదనపు ఆదాయాన్ని సొంతం చేసుకుంటోంది.

**బ్రాండ్ అంబాసిడర్‌గా అదనపు జోరు:**
కేవలం సోషల్ మీడియా పోస్టింగులకే పరిమితం కాకుండా... ప్రముఖ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా సంతకం చేయడం, టీవీ కమర్షియల్స్ లో నటించడం ద్వారా ఈ యంగ్ బ్యూటీ ఏటా భారీ మొత్తంలో రెమ్యునరేషన్ అందుకుంటోంది.



## రికార్డ్ స్థాయిల నుంచి ఏకంగా 28 శాతం పతనమైన బంగారం ధరలు

- ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలతో పసిడిపై తీవ్ర ఒత్తిడి
- జనవరి గరిష్ఠం నుంచి 28 శాతం మేర తగ్గిన పసిడి
- బలపడుతున్న డాలర్.. బంగారానికి ప్రతికూలంగా మారిన పరిస్థితులు
- ప్రస్తుతం ఔన్సుకు 4,150 డాలర్ల వద్ద ట్రేడవుతున్న బంగారం

హైదరాబాద్: అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పతనమయ్యాయి. ఈ ఏడాది జనవరిలో నమోదైన రికార్డు స్థాయుల నుంచి పసిడి ధరలు గణనీయంగా క్షీణించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన వైఖరి సంకేతాలు, డాలర్ విలువ బలపడటంతో పసిడిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది.

2025లో 65 శాతం మేర భారీ లాభాలను ఆర్జించిన బంగారం, ఈ ఏడాది జనవరిలో ఔన్సుకు సుమారు 5,602 డాలర్ల వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, అప్పటి నుంచి ఇప్పటివరకు పసిడి ధర సుమారు 28 శాతం మేర పతనమైంది. జూన్ 20 నాటికి స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,150 నుంచి 4,170 డాలర్ల శ్రేణిలో ట్రేడ్ అవుతోంది. కేవలం నెల రోజుల్లోనే పసిడి ధర 8 శాతానికి పైగా తగ్గడం గమనార్హం.

ఈ ధరల పతనానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం నిర్ణయాలు ప్రధాన కారణంగా నిలిచాయి. జూన్ 17 నుంచి 18 తేదీల్లో జరిగిన సమావేశంలో ఫెడ్ అధికారులు వడ్డీ రేట్లను 3.50 శాతం నుంచి 3.75 శాతం మధ్య స్థిరంగా ఉంచినప్పటికీ, భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు తీసుకుంటామనే సంకేతాలను ఇచ్చారు. అమెరికాలో ద్రవ్యోల్బణం 4.2 శాతం వద్ద కొనసాగుతున్నందున, ఈ ఏడాది మరోసారి వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉందని 19 మంది అధికారులలో 9 మంది అభిప్రాయపడ్డారు.

ఫెడ్ నిర్ణయంతో అమెరికా డాలర్ ఇండెక్స్ 100 మార్కును దాటి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 2.6 శాతం మేర బలపడింది. సాధారణంగా డాలర్ విలువ పెరిగితే, ఇతర కరెన్సీలలో బంగారం కొనుగోలు ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. దీనివల్ల డిమాండ్ తగ్గి, ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం మార్కెట్ వర్గాలు డిసెంబర్ నాటికి వడ్డీ రేట్ల పెంపునకు 70-78 శాతం అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి.అయితే, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తూనే ఉండటం పసిడికి కొంత మేర మద్దతునిచ్చే పరిణామం. స్వల్పకాలిక హెచ్చుతగ్గుల కంటే దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం బంగారంపై పెట్టుబడి పెట్టాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,080 వద్ద, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,900 వద్ద కొనసాగుతోంది.

# సెంచరీతో జైస్వాల్ అర్ధసెంచరీతో హిట్ మ్యాన్

### ● ఇద్దరూ టచ్‌లోకి వచ్చారు.. ఆఫ్ఘన్‌పై టీమిండియా క్లీన్ స్వీప్



- మూడో వన్డేలోనూ టీమిండియా జయభేరి
- ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డే సిరీస్ 3-0తో క్లీన్‌స్వీప్
- చెన్నై వన్డేలో సంచలన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ కృష్ణ
- భారత్ ఛేదనలో 110 పరుగులతో అజేయ శతకం సాధించిన యశస్వి జైస్వాల్
- ధాటిగా ఆడి 79 పరుగులు చేసిన రోహిత్ శర్మ, తొలి వికెట్‌కు 170 పరుగుల భాగస్వామ్యం
- వృథా అయిన ఆఫ్ఘన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది సెంచరీ

చెన్నై - ప్రజా ప్రతిభ: చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన మూడో వన్డేలో భారత జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఆఫ్ఘనిస్థాన్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. బౌలింగ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ... బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ చెలరేగడంతో భారత్ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే తొలి సిరీస్ విజయం కావడం గమనార్హం.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్థాన్ నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడ్డాడు. తన కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన (8.2 ఓవర్లలో 23 పరుగులిచ్చి 5 వికెట్లు) చేసి ఆఫ్ఘన్ పతనాన్ని శాసించాడు. గుర్బాజ్ (5), ఇబ్రహీం జద్రాన్ (11), రహ్మత్ షా (5) వంటి కీలక బ్యాటర్లను స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు పంపి కోలుకోలేని దెబ్బ తీశాడు.

ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో ఆఫ్ఘన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి 131 బంతుల్లో 102 పరుగులు చేశాడు. అతనికి అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (50) నుంచి కొంత సహకారం లభించడంతో ఆఫ్ఘనిస్థాన్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. చివరకు 44.2 ఓవర్లలో 218 పరుగులకు ఆ జట్టు ఆలౌట్ అయింది.

అనంతరం 219 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ ఆఫ్ఘన్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ముఖ్యంగా జైస్వాల్ దూకుడుగా ఆడగా, రోహిత్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో అలరించాడు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 170 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి భారత్ విజయాన్ని ఖాయం చేశారు. రోహిత్ శర్మ 69 బంతుల్లో 79 పరుగులు చేసి ఔటయ్యాడు.





రోహిత్ ఔటైన తర్వాత తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించిన జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ (20లి) తో కలిసి మిగతా పని పూర్తిచేశాడు. ఈ క్రమంలో 86 బంతుల్లో 110 పరుగులతో అజేయ శతకం సాధించాడు. చివరిలో సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించడం విశేషం. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో భారత్ కేవలం 28.4 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ సిరీస్‌లో ఆద్యంతం భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి అభిమానులను అలరించింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341